RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 360 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఏప్రిల్, 8, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



### రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు

# చేయాలన్నదే లక్ష్యం

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

- తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే
- న్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వం
- 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు
- ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతాం

హైదరాబాద్,ఏప్రిల్7,(తెలంగాణ పత్రిక) తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. "ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయి. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్కు పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం" అని శ్రీధర్ బాబు. వివరించారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్మెంటి/ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.


## యువతకు ఉద్యోగాలు ఇవ్వండి..

- ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీహార్‌లో ర్యాలీ
- బీహార్ యువతకు ఉద్యోగాలు ఎందుకివ్వలేదని రాహుల్ గాంధీ నిలదీత
- తమ భవితవ్యాన్ని తాము రాసుకోవడానికి బీహార్ యువత సిద్ధంగా ఉందన్న రాహుల్ గాంధీ



న్యూఢీల్లీ,ఏప్రిల్7,(తెలంగాణ పత్రి) బీహార్ ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు పారిపోవద్దని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్ఎస్‌యూఐ నేషనల్ ఇన్‌ఛార్జ్ కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీహార్ యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు ఎందుకు కల్పించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. తమ భవితవ్యాన్ని తాము తీర్చిదిద్దుకోవడానికి బీహార్ యువత సంసిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సంవత్సరం చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రంలోని 40 సంస్థాగత జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందిస్తోంది.

## తెలంగాణలో మూడు రోజులపాటు వర్షాలు



హైదరాబాద్,ఏప్రిల్7,(తెలంగాణ పత్రిక) తెలంగాణ ప్రజలకు బిగ్ అలెర్ట్. రాష్ట్రంలో రానున్న మూడు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మహారాష్ట్ర నుంచి తమిళనాడు వరకు ఉపరితర ఆవర్తణ ద్రోణి కారణంగా 3 రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మాత్రం ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. యా జిల్లాల్లో సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల సెల్సియస్ వరకు ఎండలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పటికే నిజామాబాద్ లో సాధారణం కన్నా 2.2 డిగ్రీలు, ఆదిలాబాద్లో 11 డిగ్రీలు పెరిగి 41.3 డిగ్రీలు కాగా ఖమ్మంలో 27 డిగ్రీలు పెరిగి 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వివరించింది.

## జీఆర్ఎంబీ సమావేశం..
## గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ

- ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది
- ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయి
- కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదు




హైదరాబాద్,ఏప్రిల్7,(తెలంగాణ పత్రిక): గోదావరి నది యాజమాన్య బోర్డు (జిఆర్ఎంబీ) చైర్మన్ ఏకే ప్రధాన అధ్యక్షతన హైదరాబాద్ లోని జలసౌధలో జీఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది.ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచి పెడుతోందని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు ఏపీ ప్రభుత్వం అందించాలని తెలంగాణ అధికారులు బోర్డును కోరారు.అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు పెదవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులపై సమావేశంలో చర్చించారు. రూ. 15 కోట్లతో తక్షణ మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జిఆర్ఎంబీ కార్యదర్శి అజగేషన్ వ్యవహార శైలిని తెలంగాణ అధికారులు ప్రస్తావించారు.

## భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి...

- సుకేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్టానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా
- దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది
- మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు

**- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**



హైదరాబాద్,ఏప్రిల్7,(తెలంగాణ పత్రిక) భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్టానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా. అని విమర్శించారు. గాంధీ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మహేశు క్మార్డ్ మాట్లాడారు. "దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు.మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు.

## కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం..



హైదరాబాద్,ఏప్రిల్7,(తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేస్తున్నారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పలువురు సభ్యులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైన విషయం తెలిసిందే. కొత్తగా ఎనిమిది మంది ఎమ్మెల్సీలు ఎన్నికయ్యారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్ రెడ్డి ), శంకర్ నాయక్ ( నెల్లికంటి సత్యం మల్కా కొమురయ్య , అంజి రెడ్డి) తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## వక్ఫ్ వివాదం...
## బీజేపీ నేత ఇంటికి నిప్పు

- రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారిన వక్ఫ్ సవరణ బిల్లు
- వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు
- మణిపూర్ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడి నివాసంపై ముస్లింల దాడి



న్యూఢీల్లీ,ఏప్రిల్7,(తెలంగాణ పత్రి) వక్ఫ్ సవరణ బిల్లు చట్టరూపం దాల్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించిన బిల్లుపై రాష్ట్రపతి సంతకం చేయడంతో బిల్లు చట్టంగా మారింది. మరోవైపు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో మణిపూర్ బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మొహమ్మద్ అస్కర్ అలీ ఇంటిపై దాడి జరిగింది. దాదాపు 8 వేల మందితో కూడిన గుంపు ఆయన ఇంటికి నిప్పు పెట్టింది. దీంతో, ఆయనకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మాల మహానాడు పేరం మల్లయ్య ఆధ్వర్యంలో వారోత్సవాలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 7): ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు 52వ డివిజన్లో అంగన్వాడి సెంటర్లో పిల్లలకు ప్లేటు పంచడం జరిగింది అదేవిధంగా రేపటినుండి వృద్ధులకు అనాధలకు బియ్యం పంపిణీ కార్యక్రమం ఉంటుంది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బలుసు మురళీకృష్ణ పాల్గొన్నారు మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముడుసు జాకబ్ ప్రతాప్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య నగర ప్రధాన కార్యదర్శి దోతుల వెంకన్న జిల్లా యువజన అధ్యక్షుడు పోతురాజు కమలాకర్ గౌస్ అంగన్వాడి టీచర్ నాగమణి ఆయాలు తదితరులు పాల్గొన్నారు

## శభాష్ బాగా కంట్రోల్ చేశారు. కలెక్టర్, ఎస్పీలకు మంత్రి తుమ్మల అభినందన



కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఆదివారం జరిగిన శ్రీసీతారాముల కళ్యాణం విజయవంతం కావడంలో ప్రముఖ పాత్ర వహించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ లను మంత్రి తుమ్మల అభినందించారు.సోమవారం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాక కోసం హెలిపాడ్ వద్ద మంత్రి తుమ్మల కలెక్టర్, ఎస్పీలకు ఒకేసారి షేక్ హ్యాండ్ ఇచ్చి దగ్గరకు తీసుకున్నారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా, ముఖ్యమంత్రి కళ్యాణంలో పాల్గొన్నా... ఎటువంటి అసౌకర్యం కలుగకుండా, నెల రోజులు ముందునుండే అధికారులను సమన్వయం చేయడం కారణంగానే కళ్యాణం విజయవంతం అయిందని,మంత్రి మెచ్చుకున్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం ...



నంగునూరు ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): నంగునూరు మండలం జెపి తాండాలో చౌక ధరల దుకాణంలో సోమవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తాజా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్, పంచాయతి కార్యదర్శి సతీశ్ లు, చౌక ధరల దుకాణం డీలర్ లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం ప్రతి నెల సరఫరా అవుతాయని ఈ సందర్భంగా డీలర్ లక్ష్మారెడ్డి తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ వార్డు సభ్యులు రామ భాస్కర్, నీల ఆంజనేయులు, శంకర్, అశోక్, యాదయ్య, నర్సింలు, నరేష్ అరవింద్, మమత, పద్మ ,స్వప్న, రేషన్ కార్డు దారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పేదలకు కడుపునిండా భోజనం...

నంగునూరు, ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):సన్న బియ్యం పంపిణీ పథకంతో పేదలకు కడుపునిండా భోజనం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తిప్పని రాజేశ్వర్, సీనియర్ నాయకుడు గడ్డం కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నంగునూరు మండలంలోని అక్కనపల్లి గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కడుపు నిండా భోజనం పెట్టాలన్న ఉద్దేశంతో చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీంట్లో భాగంగానే సన్న బియ్యం పంపిణీని ఈ నెల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిడిశెట్టి అనిల్, ధోనె సంపతి , సందబోయిన సంపతి, అప్పిస వెంకటయ్య సుఖినె రాజు, ఉరమడ్ల శ్రీనివాస్, ఉరమడ్ల మహేందర్, పసులాది పవన్, సుద్దాల నాగార్జున, సుద్దాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు

## ప్రపంచానికి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆశ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

సత్తుపల్లి ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) :ప్రజలకు ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదని ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని కొనే శక్తి డబ్బుకు లేదని ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆశ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్పష్టం చేశారు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన తెలంగాణ పత్రిక సత్తుపల్లి నియోజకవర్గ ప్రతినిధి చెవుల నరేష్ తో ప్రత్యేకంగా మాట్లాడారు ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం థీమ్ ఆరోగ్యకర ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతగా పనిచేస్తూ మానవ ఆరోగ్య హక్కులను కాపాడుకోవడానికి 1948, ఏప్రిల్ 7వ తేదీన, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందని. అందుకే ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గా జరుపుకుంటామని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఫెర్టిలిటీ రేటు ఆందోళన కలిగించే స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో మాత శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కనుక ఈ సంవత్సరము ఆరోగ్యకర ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు అనే నినాదంతో ముందుకు వచ్చిందని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. ప్రజా ఆరోగ్యానికి మూల స్తంభము తల్లి బిడ్డ ఆరోగ్యం నిజానికి వీరిద్దరిని వేరు వేరుగా కాకుండా ఒక యూనిట్ గా భావించవలసి ఉంటుందని తల్లి బిడ్డల ఆరోగ్యం పై అందరూ శ్రద్ధ వహించాలని ప్రపంచంలో తల్లి బిడ్డల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యం ఉంటే అన్నీ ఉన్నట్లే ఎన్ని కోట్ల రూపాయలు ఉన్న



ఆరోగ్యాన్ని కొనలేమని అందుకే ప్రజలందరూ మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండి ప్రశాంతమైన వాతావరణం సంతోషకరమైన జీవితాలను అందరూ గడపాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కోసం మంచి ఆహార నియమాలు పాటిస్తూ పోషకాహారాన్ని భుజిస్తూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు వ్యాయామం చేస్తే వారు ఆరోగ్యంగా జీవించగలుగుతారని ఉరుకులు పరుగులు పెడుతున్న కాలంలో టెక్నాలజీ తో ముడిపడి ఉన్నామని.ప్రత్యేకంగా సమయం కేటాయించుకోవాలని. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని రాష్ట్ర ప్రజలకు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సూచించారు,

## వ్యసనాలకు అలవాటు పడి..

# దొంగతనంతో హత్యకు పాల్పడి..

## - వృద్ధ దంపతుల హత్య కేసులో ముగ్గురి అరెస్టు -

## 48 గంటల్లో నిందితులను పట్టుకున్న పోలీసులు

నంగునూరు, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): వ్యసనాలకు బానిసలయిన యువకులు దొంగతనాలకు అలవాటు పడ్డారు. ఈ దొంగతనాలలో భాగంగా హంతకులుగా మారారు. నలుగు రోజుల కిందట నంగునూరులో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన వృద్ధ దంపతులు కేసులో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వృద్ధ దంపతులది ఆత్మహత్య కాదు హత్య అని పోలీసులు తేల్చారు. ఘటన జరిగిన 48 గంటల్లో నిదితులను గుర్తించారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్టు చేసినట్లు సిద్దిపేట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) మధు తెలిపారు. పరిశోధనలో భాగంగా నంగునూరు మండలం బద్దిపడగ గ్రామానికి చెందిన పసుపుల సంపత్(32), మాలోతు రాజు(30), మాలోతు శ్రీకాంత్ (26) లను నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుల ముగ్గురూ కొద్ది రోజులుగా మద్యం సేవించడంతో పాటు చెడు అలవాట్లకు బానిసలయ్యారు. వీరిపై గతములో పలు దొంగతనం కేసులు నమోదయ్యాయి. వారి జల్సాలకు, తాగుడుకు డబ్బులు సరిపోవడం లేదని దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా నంగునూరు గ్రామ శివారులో వారు కూలీ పనికి వెళ్ళినపుడు ముసలి వాళ్లు అయిన ఆవుల పర్శరాములు తల్లిదండ్రులు ఇద్దరే వ్యవసాయ క్షేత్రంలో నివాసం ఉంటున్నట్టు గుర్తించారు. వారి శరీరం మీద బంగారు వెండి ఆభరణాలు కూడా ఉన్నాయని గమనించారు. ఎలాగైనా ఈ దంపతుల ఒంటిపై ఉన్న బంగారాన్ని, వారి దగ్గర వున్న డబ్బులను దొంగతనం చేయాలని ప్రణాళిక వేసుకున్నారు. పథకం ప్రకారం ఈనెల రెండవ తేదీన రాత్రి ముగ్గురు నిందితులు కలిసి రెండు పల్సర్ బైక్ ల మీద నంగునూరు గ్రామానికి వెళ్లి ఆవుల పరశురాములు బావి వద్ద వెళ్లారు. మలోతు శ్రీకాంత్ ను రోడ్ పై కాపలా పెట్టేరు. పసుపుల సంపత్, మలోత్ రాజు వ్యవసాయ క్షేత్రం లోపలికి వెళ్లారు. కంప్రెసర్ పనికి ఉపయోగించే కట్టర్ తో కిటికీకి ఉన్న ఇనుప జాలీని కింది వైపుకు కత్తిరించారు. రాజు లోపలికి దిగి గది తలుపును తెరిచాడు. దీంతో సంపత్ లోపలికి వెళ్లాడు. ఇద్దరి చప్పుడు విని వృద్ధ దంపతులు ఆవుల కొమరయ్య, బూదవ్వ నిద్ర లేచారు. బూదవ్వ వద్ద ఉన్న చెవి కమ్మలను, చెవి మాటీలను, కొమురయ్య దగ్గర ఉన్న వెండి మొలతాడును ఇవ్వాలని బెదిరించారు. దీంతో వృద్ధ దంపతులు ప్రతిఘటించారు. దొంగ తనానికి లోపలికి వచ్చిన ఇద్దరిని



గుర్తు పట్టారు. దీంతో ఆ వృద్ధ దంపతులు తమ గురించి వారి కుమారునికి, పోలీసులకు చెబుతారని అనుమానించారు. బూదవ్వ తల పట్టుకొని సంపత్ మంచానికి కొట్టి, గొంతు పిసికి, అక్కడే ఉన్న సిమెంట్ ఇటుకతో చాతి మీద కొట్టడంతో బూదవ్వ చనిపోయింది. మలోతు రాజు కొమురయ్యను అతని రుమాలుతో మెడకు వేసి ఊపిరి ఆడకుండా చేసి చంపినాడు. అనంతరం వారి దగ్గర ఉన్న బంగారం, వెండి ఆభరణాలను తీసుకుని అక్కడి నుండి నిందితులు పారిపోయారు. దొంగిలించిన సొమ్మును అమ్మి ముగ్గురు పంచుకొన్నారు. కేసు పరిశోధనలో భాగంగా ఆదివారం సిద్దిపేట రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీను, సిబ్బందితో కలిసి బద్దిపడగ వెళ్లారు. ముగ్గురు నిందితులు బద్దిపడగ బస్టాండ్ వద్ద పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంబడించి పట్టుకొని విచారించగా వృద్ధ దంపతులను చంపి బంగారు వెండి ఆభరణాలు దొంగలించినట్లు నేరం ఒప్పుకున్నారు. నిందితుల వద్ద మూడు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్ళు, వెండి మొలతాడు, రూ.30,800ల నగదు స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపామని ఏసిపి మధు వివరించారు. ఈ కేసును ఛేదించడంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట, చిన్నకోడూరు ఎస్సైలు ఎం.డి.ఆసిఫ్, బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది కీలకపాత్ర వహించారని తెలిపారు. గ్రామాలలోనూ, గ్రామ శివారు ప్రాంతంల్లోనూ నివాసం ఉండే ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే రక్షణగా నిలుస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలు పెట్టుకోవాలని ప్రజలకు సూచించారు.

## క్రిష్ణకాలనీలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,7తెలంగాణ పత్రిక): భూపాలపల్లి పట్టణంలోని 5, 6 వార్డులు క్రిష్ణకాలనీ లో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. పాల్గొన్నారు. ముందుగా బాపూజీ, అంబేద్కర్, భారత రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు ఎమ్మెల్యే పూల మాల వేసి యాత్రను ప్రారంభించారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర



గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే వెంట పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

## ప్రశ్నించే హక్కును మోడీ ప్రభుత్వం కాలరాస్తుంది సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను శిక్షించాలి

వరంగల్ జిల్లా ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ. సిపిఐ ఎంఎల్ పార్టీ అనుబంధ సంస్థల. అఖిల భారత రైతు - కూలీ సంఘం ఏఐకే ఎం ఎస్ఆలిండియా కేత్ మజ్దూర్, కిసాన్ సభ ఏఐకేఎంకేఎస్ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ కూడలిలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది దీని సందర్భంగా ఆరెల్లి కృష్ణ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై మోడీ ప్రభుత్వం చేస్తున్న దాడులు అత్యాకాండను తక్షణమే ఆపాలని అడవులను అడవి సంపదలను బడ కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పడాన్ని ఉపసంహరించుకోవాలని అలానే ఆదివాసులపై జరుగుతున్న అత్యాకాండలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దోషులను శిక్షించాలని 1/70 పేసా. అడవి హక్కుల చట్టం. (2026) ను అమలు చేయాలని ఆదివాసుల భూమి హక్కులను. జీవించే హక్కును ప్రశ్నించే హక్కును పోరాడే హక్కును మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని దానికి వ్యతిరేకంగా ప్రతిఘటించాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశాడుఅలానే ఏప్రిల్ 20న మహబూబాద్.

ఏప్రిల్ 25న భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 27న ములుగు జిల్లా కేంద్రాలలో జరుగు సదస్సులను విజయవంతం చేయాలని ఆరెల్లి కృష్ణ ఈ సందర్భంగా కోరారు ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు బైర బోయిన ఐలయ్య ఏఐఎఫ్టీయూ న్యూ అనుబంధం మిల్ అండ్ అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పట్టణ నాయకులు రఘుసాల సుమన్. జెన్నారం రాజేందర్. చిక్కుల మొగిలి. ఎడబోయిన శీను. దోనెటి కనకయ్య . డి ఎల్ ఎస్ శీను. వడ్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు. బైరబోయిన ఐలయ్య ఐ ఎఫ్ టి యు న్యూ అనుబంధ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు.

## చెరువు పూడిక తీత పనులు ప్రారంభం....



నంగునూరు, ఏప్రిల్07(తెలంగాణ పత్రిక):నంగునూరు మండలం జెపి తాండాలోని లచ్చలయ్య చెరువులో పూడికతీత పనులను సోమవారం ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువు పూడిక తీత పనులను తాజా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్, పంచాయతి కార్యదర్శి సతీశ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చెరువు కూడిక తీత పనులు ప్రారంభించినట్లు తెలిపారు. పూడికతీత వల్ల చెరువు లోతు అయి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టం పెరుగుతుందని చెప్పారు. చెరువు మట్టిని పొలాల్లో వేయడం ద్వారా పంటలకు సేంద్రియ పద్ధతిలో ఎరువు లభిస్తుందని తెలిపారు. చెరువు పూడికతీత వల్ల వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణం డీలర్ లక్ష్మారెడ్డి, మాజీ వార్డు సభ్యులు రామ భాస్కర్, నీల ఆంజనేయులు, శంకర్, అశోక్, యాదయ్య, నర్సింలు, నరేష్ అరవింద్, మమత ,పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వర పాలకమండలి చైర్మన్‌కు శుభాకాంక్షలు

### మాజీ జెడ్పీటిసి మల్లికార్జున్ పటేల్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు ఏప్రిల్ 07 శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన వీరశైవ లింగాయత్ ముద్దుబిడ్డ శివ శ్రీ అప్పా చంద్రశేఖర్ (ఈదులపల్లి) గారికి సంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ ఫోరం అధ్యక్షులు మల్లికార్జున్ పటేల్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ కుమార్ పటేల్ మధుకర్ పటేల్ మాజీ సర్పంచ్ సంతోష్ కుమార్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన రాయికోడ్ బీఆర్ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07 రాయికోడ్ మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆశన్న గారి ప్రకాష్ సలాద్దీన్ మోసిన్ ఫాసి. ఆరిఫ్. నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హెూంగార్డుల ఆర్డర్ టు సర్వ్ ఆపాలి... తెలంగాణ శ్రీనివాస్ నాయక్

నర్సంపేట ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రత విషయంలో రాయనక పగలనక కష్టానికి మారుపేరుగా పనిచేస్తున్న హెూంగార్డు "ఆర్డర్ టూ సర్వ్" రద్దు చేయాలని నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి , సామాజిక జాతీయ భావం గల ఉద్యమనేత తెలంగాణ శ్రీనివాస్ అన్నారు వెట్టి చాకిరి చేయించుకునే పాత రొటేషన్ పద్ధతిని కొనసాగిస్తూ సుమారు 500 పైగా హెూంగార్డులను కరీంనగర్ , నిజామాబాద్, ఆదిలాబాద్ ,నల్గొండ, మహబూబ్ నగర్ లలో సరిపడ కానిస్టేబుల్ లేరని ఈ జనరేషన్లో చాలీచాలని జీతాలతో బ్రతుకు జీవుడా అంటూ విన్నవిస్తున్న హెూంగార్డుల జీవితాలతో ఆడుకుంటున్నారని కనీసం హెల్త్ కార్డు , టి ఏ లకు నోచుకొని...,కుటుంబానికి దూరమై దారిద్ర జీవనానికి దగ్గరగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఉన్నత అధికారులు వారి స్థితిగతులను చూసి పారదర్శకంగా వ్యవహరించకపోవడం బాధాకరమని అన్నారు హెూంగార్డులపై ఆంక్షలు విధించకుండా వారికి న్యాయం జరిగే విధంగా గౌరవ డిజిపి , ప్రభుత్వం వ్యవహరించాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ విన్నవిస్తూ సూచించారు



# సంపాదకీయం

## ఐఐటిల్లో ఉపాధి అవకాశాలు ఎందుకు తగ్గుతున్నాయి?

దేశంలోని 23 ఐఐటిల్లో క్యాంపస్ సెలక్షన్లు తగ్గడంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటిల్లోనూ ప్లేస్‌మెంట్లు గణనీయంగా తగ్గాయని ఈ నివేదిక తెలిపింది. 2021-22లో 98.54 శాతం ఉన్న ప్లేస్‌మెంట్లు 2023-24 నాటికి 79.88 శాతానికి తగ్గాయి. ఇందులో దేశ రాజధాని ఢిల్లీ ఐఐటి లో 15 శాతం, ఆర్థిక రాజధాని ముంబయిలో 12.72, మద్రాసులో 12.42, కాన్పూర్‌లో 11.15 శాతం మేర తగ్గిపోవడం తీవ్ర ఆందోళనకరమని నివేదిక అభిప్రాయపడింది. ఈ పరిస్థితి కొత్తగా స్థాపించిన ఐఐటిలకే పరిమితం కాలేదని, 2015కు ముందు నుండి వున్న వాటిల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. పరిస్థితిని వివరించిన స్టాండింగ్ కమిటీ ఇది సాధారణమేనంటూ, ఈ క్షీణతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టాలంటూ సూచనలతో సరిపుచ్చింది. దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యాలయాలుగా వున్న ఐఐటి, ఎన్ఐటి లలో చదువుకున్న వారికే ఉద్యోగాలు రాకపోతే ఇతర ఇంజనీరింగ్ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఈ పరిస్థితులకు కారణాలు ఏమిటి? యువతకు ఉపాధి చూపే పరిష్కారాలు ఏమిటని కేంద్ర పాలకులు ఆలోచించడంలేదు. మరోవైపు ఐటి రంగంలో కొత్త కంపెనీలు రావడంలేదని, వున్నవే మూత పడుతున్నాయని సేవా రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజా నివేదిక ప్రకటించింది. ప్లేస్‌మెంట్లు ఎందుకు లేవు? అంటే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గడం. అవి ఎందుకు తగ్గాయంటే యూరప్, అమెరికాతోపాటు మన దేశ ఆర్థిక వ్యవస్థల సంక్షోభం కారణం. సంక్షోభం ఎందుకు వచ్చిందంటే ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, దీనికి మూలం అత్యధికమంది ఆధారపడిన వ్యవసాయం దివాళా తీయడం. లక్షల మందికి ఉపాధినిచ్చిన ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించడం, కొత్త పరిశ్రమలను స్థాపించకపోవడం, దేశీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించకుండా అదానీ, అంబానీలను పెంచి పోషించడం. వీటి ఫలితంగా కోట్లాది యువత నిరుద్యోగంలో కూరుకుపోతుంటే, అతి కొద్దిమంది అత్యంత సంపన్న బిలియనీర్లుగా ఎదుగుతున్నారు. ఈ వాస్తవాలను ప్రజలు గుర్తించకుండా వుండేందుకు మొన్నటి వరకు మహా కుంభమేళా, తాజాగా అమెరికా అధ్యక్షుడు మోడీని పొగిడిన వార్తలతో మీడియా హోరెత్తిస్తున్నది. 1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యకు కొత్త క్రేజ్ వచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయితే చాలు, ఐటి రంగంలో ఉద్యోగం, లక్షల వేతనం గ్యారంటీ అనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. దీంతో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల్లో అత్యధికమంది కొన్నేళ్ళుగా కంప్యూటర్స్, డేటా సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో చదవడం పెరిగింది. రెండేళ్ళుగా కంప్యూటర్ సైన్స్‌లో 85 శాతం పైగా సీట్లు భర్తీ అవుతుంటే, మెకానికల్‌లో 40-45 శాతం, సివిల్‌లో 25-30 శాతం సీట్లు కూడా భర్తీ కావడంలేదు. సాంకేతిక రంగంలో పరిశోధనలు గణనీయంగా తగ్గాయి. మన రాష్ట్రంలో 2021-22 విద్యా సంవత్సరంలో 87 వేల మంది ఇంజనీరింగ్‌లో చేరితే అందులో 58 శాతం మంది కంప్యూటర్ కోర్సులు చదివారు. దానికి కారణం ఐటి రంగంలో ఉపాధి అవకాశాలతో పాటు, అధిక వేతనాలకు అవకాశాలు వుండడమే. గత రెండు దశాబ్దాలుగా మన దక్షిణాది రాష్ట్రాల్లో ఇంజనీరింగ్ విద్య అనేది ఒక దర్జాగా మారింది. 2022 నాటికి దేశవ్యాప్తంగా 12,47,667 బీటెక్ సీట్లు వుంటే దక్షిణాది రాష్ట్రాల్లోనే 6,74,697 సీట్లు ఉన్నాయి. ఎంసీఏలో 70,065 సీట్లు వుంటే 30,812, ఎంబిఏ, పిజిడిఎం లాంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు సంబంధించిన కోర్సుల్లో కూడా ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల్లోనే వున్నాయి. అందులో కూడా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక భాగం వున్నాయి. గత ఐదేళ్ళుగా సంవత్సరానికి సగటున 4 లక్షల మంది విదేశీ విద్యకు వెలుతుంటే అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 2.8 లక్షల మంది ఉన్నారని ఎఐసిటిఇ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) అధ్యయనంలో తేలింది. ఐటి లో తమ పిల్లల భవిష్యత్ బాగుటుందనే ఆశతో లక్షల రూపాయలు ఖర్చు చేసి తల్లిదండ్రులు, తీవ్ర ఒత్తిళ్ళతో పిల్లలు కష్టపడుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆభరణంగా పిలవబడిన ఐటి రంగం మన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారింది. 2004లో ఆరు లక్షల మంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందుతుంటే నేడు సుమారు పది లక్షలకు పైగా పెరిగింది. ఈ రంగం నుండి దేశ ఆర్థిక వ్యవస్థకు 1990లో 197 మిలియన్ల ఆదాయం రాగా, 2020 నాటికి 8,000 మిలియన్లకు పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపిలో సేవా రంగం వాటా 55 శాతం వుంటుందని పాలకులు అంచనా వేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఈ రంగం తీవ్ర సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఐటి అవుట్ సోర్సింగ్‌లో మన దేశం కీలక స్థానంలో వుందని ఇన్నాళ్ళూ గొప్పగా చెప్పుకున్నాం. మొదట్లో ఐటి రంగం కాల్ సెంటర్లకే పరిమితం అయ్యింది. క్రమంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసులు, ఫైనాన్స్, వినోదం ఇలా అనేక రంగాలకు ఈ సేవలు విస్తరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 6-8 శాతం మాత్రమే ఐటి రంగం వృద్ధి అయ్యే అవకాశం వుందని సేవ రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజాగా అంచనా వేసింది. గత ఐదు సంవత్సరాల్లో కొత్తగా స్థాపించబడిన ఐటి కంపెనీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా పార్లమెంట్‌లో ప్రకటించింది. 2020లో 16,338 ఐటి కంపెనీలు వుంటే 2025 నాటికి 2,419 కి అంటే 90 శాతానికి తగ్గడం దేశీయ ఐటి రంగం పట్ల ఆశలతో వున్న కోట్లాది యువతను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. తాజాగా లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ఆధారంగా కార్పొరేట్ దగ్గజాలుగా పిలవబడుతున్న ఇన్ఫోసిస్, విప్రో వంటి కంపెనీలకు కేంద్రంగా వున్న బెంగళూరులో కొత్త ఐటి కంపెనీలు రావడంలేదు. కర్ణాటకలో 2020లో కొత్త ఐటి కంపెనీలు 2,544 స్థాపించగా, 2025 మార్చి నాటికి 212కు, మహారాష్ట్రలో 2,483 నుండి 375కు, తెలంగాణలో 2,077 నుండి 233 తగ్గాయని మంత్రితత్వశాఖ నివేదిక తెలిపింది. ఇది కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాలేదని, దేశమంతటా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. కొత్త సంస్థలు రాకపోగా వున్నవి మూత పడడం ఈ రంగాన్ని మరింత కలవరపరస్తున్నది. ఈ ఆర్థిక సంవత్సరంలో 2,300 కంపెనీలు మూతపడ్డాయి. వీటిలో మహారాష్ట్రలో 459, కర్ణాటకలో 440 మూతపడడం ఈ రంగంలో వున్న సంక్షోభానికి పరాకాష్ట. 2023 ఆర్థిక సంవత్సరంలో 2.40 లక్షల మందికి ఐటి రంగం ఉపాధి కల్పించగా, 2024 నాటికి ఇందులో 40 శాతం అంటే లక్ష మందికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది. దేశంలోని ఐదు పెద్ద ఐటి కంపెనీల్లో 21,838 మంది ఉద్యోగాలను కోల్పోయినట్లు మంత్రతత్వ శాఖ నివేదిక తెలిపింది. ఐటి ఉద్యోగాలు తగ్గడమంటే దానితో ముడిపడిన ఈ అన్ని రంగాలు కష్టాల్లో వున్నట్లే. అందుకే క్యాంపస్ నియామకాలు తగ్గిపోతున్నాయి. ఎంపికైన వారికి సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వడంలేదు. పనిలో వున్నవారికి వేతనాల పెంపుదల నామమాత్రంగా జరుగుతున్నది. ఇదిలా వుండగా 18 గంటల పనిదినం కావాలని, ఆదివారం శెలవు ఎందుకని ఐటి యాజమాన్యాలు బహిరంగంగానే ప్రకటిస్తున్నాయి. దీంతో ఐటి ఉద్యోగుల్లో ఆందోళన పెరిగింది.

## రాయికోడ్ ఎక్స్ లో సావిత్రబాయి పూలే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

### మండల ముదిరాజ్ సంగం అధ్యక్షులు రాజు ముదిరాజ్





తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07 రాయికోడ్ మండలం చీమ్నపూర్ రాయికోడ్ యాక్స్ రోడ్ రాయికోడ్ శివారులో సావిత్రబాయి పూలె క్రికెట్ టోర్నమెంట్ కు స్థలాని పరిశీలించి జేసీబీ ట్రాక్టర్లతో అట ఆడే అట వాళ్లకు ఏ ఒక్క చిన్న సమస్య రాకుంట స్థలానికి శుభ్రం చేపించి తేదీ ఖరారు చేసిన రాయికోడ్ మండలం ముదిరాజ్ సంగం అధ్యక్షులు రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో దాతల సహకారం తో తేదీలను ఖరారు చేసిన రాజు ముదిరాజ్ 13 వ తేదీ రోజు డ్రా తీయడం జరుగును తేదీ 14 న ఉదయం 9.30నిమిషాలకు ఆట ప్రారంభం జరుగును ఈయొక్క అట లో పాల్గొనే జట్లు కు టోర్నమెంట్ నిర్ణహించిన సభ్యత్వం రుసుము 5100 రూపాయలు చెల్లించి వారి టీమ్ ను నమోదు చేసుకోగలరు ఈయొక్క అట కు వచ్చిన ప్రేక్షకులకు మరియు క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగును జిల్లా లోని అన్ని మండలాల మరియు గ్రామాల జట్లకు అవకాశం కల్పించారు విన్నరు జట్టుకు మొదటి బహుమతి 100000 ఒక లక్ష రూపాయలు రన్నరు జట్టుకు రెండవ బహుమతి 50000 యాభై వేయిల రూపాయలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మంచి ప్రోత్సహకం ఇవ్వబడును కావున నేటి నుండి తేదీ ఏప్రిల్ 7 వ తేదీ నుండి ఎంట్రీ పీజ్ ను కట్టి రషీద్ తీసుకోని మీకు కేటాయించిన తేదీలలో మీరు ఆటలో పాల్గొనగలరు ఎంపెయిర్ యొక్క నిర్ణయం తుది నిర్ణయం కావున అన్ని మండలాల క్రికెట్ అభిమానులు క్రీడాకారులు ఆహ్లాదకరమైన క్రీడమైదానంలో పాల్గొని మీయొక్క ఆటలో ప్రతిభ కనబరిచి విజయవంతం చేయగలరని రాజు ముదిరాజ్ తెలపడం జరిగింది ఈయొక్క టోర్నమెంట్ మ్యాచ్ లకు సంబంధించిన సమాచారం కోసం జహీర్పటేల్ పోన్ 9640090578 రాజు ముదిరాజ్ 9010065512 హైమద్ 9949027363 దేవిడ్ 9440629383, సంప్రదించగలరు ఈయొక్క క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన దాతలకు తగిన ప్రాధాన్యం ఇవ్వబడును

## షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు... ప్రతిభ పురస్కారాలకు ఆహ్వానం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)షెడ్యూల్డ్ కులాలలోని విద్యార్థిని విద్యార్థులను ఉన్నత చదువులు చదివేల ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా షెడ్యూల్ క్యాస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షుడు మహంకాళి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సొసైటీ సభ్యులు పొన్నమల్ల రాములుతో కలిసి మాట్లాడారు. షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థిని విద్యార్థులైన పదవ తరగతి ఇంటర్ డిగ్రీ పీజీ ఆపై తరగతులు చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సొసైటీ ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ పురస్కారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థికి నగదు, ప్రశంసా పత్రం విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అన్ని వర్గాల షెడ్యూల్ క్యాస్ట్ విద్యార్థులు 10 తేదీలోపు సొసైటీ సభ్యులను సంప్రదించాలని లేదా 9440494886, 9866362177, 9553681116. నంబర్లకు వాట్సాప్ ద్వారా సర్టిఫికెట్లు పంపాలని సూచించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో సొసైటీ ఏర్పాటు చేయడం జరిగిందని అప్పుడు చేకూర్చిన నగదును ఫిక్స్ డిపాజిట్ చేసి దానిపై వచ్చిన వడ్డీతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో సొసైటీ సభ్యుల రామస్వామి, సత్యకృష్ణ చంద్రం, సత్యనారాయణ తదితరులుపాల్గొన్నారు.

## ఆదివాసులపై... 'హత్యాకాండను' నిలిపివేయాలి!

### - ఎన్కౌంటర్ల పేరుతో చంపి.., నక్సలైట్లనే ముద్ర వేస్తున్న కేంద్ర ప్రభుత్వం. - సిద్దిపేటలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లు ఆవిష్కరణ.!!

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): 'ఆపరేషన్ కగార్' పేరుతో ఆదివాసీలపై కేంద్ర ప్రభుత్వం జరుపుతున్న హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ సిద్దిపేట డివిజన్ నాయకుడు కొంపెల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ రేపు హైదారాబాద్ ధర్నా చౌక్ లో నిర్వహించబోయే ప్రజా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం సిద్దిపేటలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మరియు పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలోని మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తూ నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నదని మండిపడ్డారు. అడవుల్లో ఉన్నటువంటి సహజ ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా ,కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం ఆదివాసులను హతమారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అటవీ సహజ సంపదను బంగారం, వజ్రాలు వగైరా సంపదను కొల్లగొట్టుకొని పోతే ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా పెట్టుబడి దారులకు దేశ సంపదను దోచిపెడుతున్నద న్నారు. ఎదురుతిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారిపై నక్సలైట్లనే ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని పోలీసు బేస్ క్యాంపులలో బందీలుగా నిర్బంధిస్తూ, ఆపరేషన్ కగార్




పేరుతో ఆదివాసి జాతిహననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయనీ తెలిపారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో ఆదివాసీలు జల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారనీ వారు చేస్తున్న పోరాటానికి దేశ ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. దీనిలో భాగంగానే రేపు హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ధర్నా నిర్వహిస్తున్నట్టు ప్రజాస్వామిక వాదులంతా ఈ ధర్నా లో పాల్గొని ఆదివాసులకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎం జిల్లా కన్వీనర్ కొమ్ము దుర్గరాములు, న్యాయవాది కల్లెపల్లి ప్రశాంత్ కుమార్ , పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కేఎస్.అనిల్ , డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్, పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ



ఏటూర్ నాగారం(ములుగు) ఏప్రిల్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారిచిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు.

ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (3) దరఖాస్తులను ఎమ్.రాజ్ కుమార్ అడ్మినిస్ట్రేటివ్ ఏవో.ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. 1. చెరుకూరు గ్రామం వాజడు మండల్ ములుగు జిల్లా కి చెందిన యాలం పగిడయ్య తండ్రి పేరు రోషయ్య గిరివికాశం పథకం క్రింద బోర్ వెల్ మంజూరి చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు. 2. రామ చెంద్రపురం గ్రామం వెంకటాపురం మండల్ ములుగు జిల్లా కి చెందిన %జూ%. రజిత మరియు (42) మంది గ్రామస్థులు గ్రామ పంచాయతి కి మంజూరి అయినా గిరిజన పరస్పర సహాకార ఇసుక రీచ్ లను రద్దు చేయుట గూర్చి దరఖాస్తు చేసినారు. 3. తీగల వేణి గ్రామం. గూడూరు మండల్ మహబూబాబాద్ జిల్లా కి చెందిన తాజా మాజీ సర్పంచులు గూడూరు మండలం లోని కొల్లాపూర్ తీగలవేణి. అప్పారాజుపల్లి గ్రామం లో క్రింద చేసిన పనుల బిల్లులు చెల్లింపులు గూర్చి దరఖాస్తు చేసినారు.

ఈ కార్యక్రమం లో .వి. శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐ. టి డి ఏ. ఏటూరునాగారం ఏ. అనిల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్. డి. సి. ఐ. టి. డి. ఏ ఏటూరునాగారం ఎస్.జెగన్ మోహన్ రెడ్డి ఐటీఐ ఏటూరునాగారం. వెంకన్న డిప్యూటీ తహసీల్దార్ ఆర్ ఓ ఎఫ్ ఆర్. శేషి కుమార్ జూనియర్ అసిస్టెంట్ జీ.సీ.సీ ఏటూరునాగారం.మరియు సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.



## రామంచ బడిలో... ఉగాది, శ్రీరామనవమి సంబరాలు

### - విద్యార్థులకు ఉగాది పచ్చడి వితరణ



చిన్నకోడూరు, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉగాది, శ్రీరామనవమి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగాది, శ్రీరామనవమి పర్వదినాల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థుల సమక్షంలోనే తయారుచేసి విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు వై వి సురేష్ కుమార్, వరప్రసాద్, లలిత,సునీత, నాగమణి, వాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## వల్మీడీ క్షతగాత్రులను పరామర్శించిన బీఆర్ఎస్ శ్రేణులు



పాలకుర్తి,ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ దవాఖాన లో నిన్న వల్మిడి గుట్ట మీద ఈదురు గాలులకు గాయపడిన మారబోయన మనస్వినిని సోమవారం రోజు ప్రభుత్వ దవాఖాన లో పరామర్శించి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్ మెడికల్ ఆఫీసర్ పరమేశ్వరిని కోరినారు. ఈ కార్యక్రమం లోపాలకుర్తి మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే....



పాలకుర్తి ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసి పాలకుర్తి మండలంలో అత్యధిక సర్పంచులు ఎంపీటీసీలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



మంగపేట,ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక) ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో సోమవారం రోజునా ఎఫ్ ఎస్ సి ఎస్ వరి ధన్యం కొనుగోలు కేంద్రామును పి ఎ సి ఎస్ చైర్మన్ తోటా రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శానం నిర్మల సత్యం పాల్గొని మాట్లాతూ.. రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందని పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు సేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఐఎన్టిసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుల్లూరు తిరుపతి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి మైపా లాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ రామచంద్రం, మండల యూత్ నాయకులు ఎల్ పి కిరణ్,శానం శంకరయ్య,గ్రామరైతులు పాల్గొన్నారు.

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,7(తెలంగాణ పత్రిక): బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో రజతోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 27న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొనాలని పిలుపునిస్తూ, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రేగొండ మరియు గోరికొత్తపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి.

## మినీ భద్రాద్రి నష్కల్ లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



చిల్పూరు ఏప్రిల్ 7(తెలంగాణ పత్రిక): శ్రీరాముడు భద్రాచలానికి బయలుదేరీ వెళుతూ నష్కల్ గ్రామంలో సేద తీరిన పురాణ గాథలు చెబుతున్నాయి ఈ గాథల ఆధారంగా చిల్పూరు మండలం నష్కల్ గ్రామంలో వెలిసిన శ్రీరాముడి ఆలయానికి మినీ భద్రాద్రి రెండవ భద్రాద్రి అనే పేరు వచ్చింది. అప్పటినుండి శ్రీరాముడికి ప్రతి ఏటా కళ్యాణం జరుగుతుంది. ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా గొప్ప చరిత్ర కలిగిన స్వయంగా శ్రీరాముడే సేదతీరిన ప్రదేశము కనుక సీతారాముల కల్యాణాన్ని తిలకించేటందుకు నష్కల్ రామాలయము భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల సహకారంతో అంగరంగ వైభవంగా శ్రీరాముల కళ్యాణం ఆలయ పూజారులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి బి ఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని స్టేషన్ఘన్పూర్ ప్రజలు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోరుకుప్పల హరి కిషన్ గౌడ్ కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ సురేష్ వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షునిగా గుగ్గిళ్ళ ఆదినారాయణ...



పాలకుర్తి,ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులుగా ఆదినారాయణ ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా గుండె బాబు మునిగే నరేష్ బెజ్జం శ్రీను గుగ్గిళ్ళ కుమారు గుగ్గిళ్ళ అశోకు,ప్రధాన కార్యదర్శిగా దుబ్బా రాజు , గౌరవ అధ్యక్షునిగా చెరిపెల్లి విజయ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు. గుగ్గిళ్ళ కళ్యాణం చెరుపల్లి అశోక్ గోదారి గుగ్గిళ్ళ రాజు బాయికాడి. గుగ్గిళ్ళ కుమారస్వామి జగ్గు చెరుపల్లి కుమార్ కాకి ,కోశాధికారి లు గుగ్గిళ్ళ యాకయ్య దండు ఎల్లయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ అభివృద్ధి కొరకు ఎల్లవేళలా పనిచేస్తానని అన్నారు.

## ఎం పీ డీ ఓ శంకర్ నాయక్



వర్ధన్నపేట, ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండలం జమాల్ పురం లో ఎమ్ పీ డీ ఓ మాలోత్ శంకర్ నాయక్, ఎం పీ ఓ, పీ. శ్రీనివాసులు గ్రామ పంచాయితీ కార్యదర్శి పి. దివ్య మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను సందర్శించారు. బేస్ మెంట్ త్వరగా పూర్తిగా చేసుకున్న వారికి డబ్బులు వెంటనే మంజూరు చెయ్యడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు త్వరగా ఇల్లను నిర్మించుకోవాలని సలహాతో పాటు, నిర్మాణానికి కావలసిన సూచనలు చేశారు. కార్యక్రమములో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పాటు, గ్రామ ప్రజలు పాల్గోనడం జరిగింది

## బస్సు కు త్రుటి లొ తప్పిన పెను ప్రమాదం ప్రయాణికులు క్షేమం

వర్ధన్నపేట, ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) అన్నారం నుండి వరంగల్ ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు రావూరు.. కల్లెడ మధ్యలో వేగంగా మట్టి లోడ్ తో వస్తున్న టిప్పర్ లారీ నీ తప్పించ బోయి డ్రైవర్ యాదగిరి చాకచక్యంగా బస్సు ను పొలాల్లో కీ మరలించగా పొలాల్లో వున్న పెద్ద బండ రాయి నీ తాకి ఆగగా పెద్ద ప్రమాదం తప్పింది. ఎదురు గా వస్తున్న టిప్పర్ ను ఢీకొన్న చొ ప్రయాణికులు ప్రనాప్యాయం ఎక్కువగా జరిగేది . చాకచక్యంగా తమ ప్రాణాలను కాపాడిన డ్రైవర్ యాదగిరి నీ అందరు అభినదించినారు. అతివేగంగా వచ్చి ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుచున్నారు



# రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటాం...

### -సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం-రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు...-రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని...-ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినీ రెడ్డి



పాలకుర్తి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినీ రెడ్డి సూచించారు. పాలకుర్తి మండలంలోని, ముత్తారం గ్రామం ఐకేపీ, ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినీ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వల్లే తెలంగాణకు స్వేచ్ఛ, స్వపరిపాలన సిద్ధించింది

### -ప్రజా సంక్షేమమే పరమావధిగా కేసీఆర్ పాలన సాగింది -విలేకరుల సమావేశంలో చదువు అన్నారెడ్డి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ ,7 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ఆస్తి కేసీఆర్ అని 14ఏండ్ల ఉద్యమ చరిత్ర, 10ఏండ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ నాయకత్వములో తెలంగాణ సుభిక్షంగా ఉందని, కొంతమది చేసిన కుట్రలు, కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజలలో కేసీఆర్ కు అభిమానం తగ్గలేదని సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షులు చదువు అన్నారెడ్డి అన్నారు. సోమవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో గల తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, కేసీఆర్ విలువ బీఆర్ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసివచ్చిందన్నారు. నాయకులు ఎల్లపుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలలో పాలుపంచుకోవాలని అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు రూ. 2500, తులం బంగారం, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు వస్తాయని సకల జనులు బీఆర్ఎస్ వైపు చూస్తారని అన్నారెడ్డి అన్నారు.

# 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ

## 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వర్ధన్నపేట, ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) పర్వతగిరి మండలం కేంద్రంలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో రజతోత్సవ సభకి జన సమీకరణ కోసం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడుతూ. ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. మన పార్టీ బలోపేతం కోసం మనం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు నాడు కెసిఆర్ చేసిన పనులే మనకు శ్రీరామరక్ష. ఈ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి వారందరికీ అండగా నేనున్నాను పార్టీ ఉంది. తండాలను గ్రామపంచాయతీలు చేసిన మహోన్నతమైన వ్యక్తి మన కేసీఆర్ గారు. కెసిఆర్ ముందు చూపుతో తండాలను గ్రామపంచాయతీలు చేస్తే ఈ ప్రభుత్వం కనీసం ఆ గ్రామపంచాయతీ బిల్లులు చెల్లించడానికి కూడా ముందుకు రావడం లేదు. ప్రజలు ఏదో ఈ మోసపూరిత హామీలకు మోసపోయి కాంగ్రెస్కు ఓటేసారని వారికి అర్థమైంది వారిని కూడా చైతన్యవంతం చేసి రైతులకు జరుగుతున్న నష్టానికి మనం అండగా నిలిచి ప్రతి ఒక్కరిని ఈ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నుంచి రక్షించాల్సిన అవసరం మనందరికీ ఉంది. రానున్న స్థానిక ఎలక్షన్లో మన సత్తా చాటల్సిన బాధ్యత ఉంది. రానున్నది మన ప్రభుత్వమే కెసిఆర్ ని ముఖ్యమంత్రి చేసే దిశగా మనందరం. కష్టపడాల్సిన బాధ్యత ఉంది. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుంది. ఈ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్, మండల ఇన్చార్జులు చింతల యాదగిరి, రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి లూనార్ పంతులు,నాయకులు చింతపట్ల సోమేశ్వరరావు, చిన్నపాక శ్రీనివాస్, మాడుగుల రాజు ఏర్పుల శ్రీనివాస్, అమడగాని రాజు, మోహన్ రావు, గంధం బాలరాజు, జనార్దన్ రెడ్డి, మాధవరావు, బండి సంతోష్ మహేష్, దేవేందర్, సురా అశోక్ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షుడు బూర శ్యామ్, బీసీ సెల్ అధ్యక్షులు జడల కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జీడి గట్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు బరిగెల విజయ, సోషల్ మీడియా కన్వీనర్ బోట్ల భాస్కర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# దళిత సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ని అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - పార్టీలకు అతీతంగా దళితులకు కించపరిచిన విషయం తెలియగానే తక్షణమే స్పందించిన..వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట, ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక)వర్ధన్నపేట టౌన్ పరిధిలో ఉన్న రామాలయంలో అధికారులు ఇతర ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ స్థానికుడైన మాజీ ఎమ్మెల్యే బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ని స్టేజి వద్దకు పిలిచి ఆహ్వానించకపోవడం దేవుడు అందరికీ సమానమే మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ గారికైనా, ఎవరైనా అందరినీ గౌరవించడం మానవుని లక్షణం అది ఒక సంస్కరం ఆధునిక యుగంలో ఇంకా కుల వివక్షత చూపుతూ ఒక దళిత ప్రజాప్రతినిధి నీ ఆహ్వానించకపోతే మామూలు సామాన్యులను దళితులను ఇంకా ఎలా గుడి వద్ద ఉంచుతారని ఇప్పటికైనా ప్రజలు దళితులను కించపరచడం అవమానపరచడం అగౌరవ పరచడం మానుకోవాలని ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తి, వ్యక్తులపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తూ నిర్వాహకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని మళ్లీ ఇలాంటివి పునరావృతం అయితే ఊరుకునే ప్రసక్తే లేదని కాంగ్రెస్ పార్టీ తరఫున దళితులకు ఎక్కడైనా అన్యాయం జరిగిన కించపరుస్తూ మాట్లాడిన వారి కోసం పార్టీలకు అతీతంగా ఉద్యమిస్తానన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్7 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 12 గృహ నిర్మాణ శాఖకు 02, పెన్షన్ 03, ఉపాధి కల్పనకు 01, ఇతర శాఖలకు సంబంధించినవి 17 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ సర్వేలో ఉచిత శిక్షణ ఉపాధి కల్పన



ధర్మసాగర్ ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, నాబార్డ్ సహకారంతో,ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ కు చెందిన ఎస్సీ ఎస్ టి బీసీ ఒ సి మైనార్టీ కులాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ల్యాండ్ సర్వేయర్( ఇంటర్ పాస్ లేదా ఐటిఐ సివిల్ డిప్లొమా సివిల్) ,ప్లంబింగ్ శానిటేషన్(8 లేదా ఎస్ ఎస్ సి), ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్( ఎస్ ఎస్ సి) విద్యార్హతలతో కోర్సులలో మూడు నెలల ఉచిత శిక్షణతో పాటు ఉపాధి కల్పించనున్నట్లు నాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం హాస్టల్ సదుపాయం, ఉచిత సేఫ్టీ టీషర్ట్, హెల్మెట్, ఉచిత స్టేషనరీ శిక్షణానంతరము సర్టిఫికెట్, నిర్మాణ రంగంలో లిమిటెడ్ ఎం ఎన్ సి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మీ పూర్తి బయోడేటా తో(జిరాక్స్ కాపీలు: రేషన్ కార్డ్ ఆధార్ కార్డ్ ఇటీవల జారీ చేసిన కులము నివాసము ఆదాయము ధ్రువీకరణ పత్రాలు , స్టడీ సర్టిఫికెట్స్ ,4ఫోటోలు తీసుకొని టీటీడీసీ క్యాంపస్ ఎమ్మార్వో ఆఫీస్ ఎర్రగట్టుగుట్ట హసన్పర్తి జిల్లా హనుమకొండ కార్యాలయంలో సంప్రదించాలని పూర్తి వివరాలకు డి ప్రసాద్ ఇన్చార్జ్ 9441975438 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తక్కలపల్లి రాజు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్, 7 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామంలో జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మరియు డీలర్ బొచ్చు లక్ష్మి ప్రారంభించి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తక్కలపల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆజంనగర్ గ్రామంలో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే గండ్ర..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,7 (తెలంగాణ పత్రిక): పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆజంనగర్ అటవీ గ్రామంలోని నాయకపు పోడు గిరిజన తెగకు చెందిన తోట చంద్రమౌళి–సరిత దంపతుల ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే నేలపై కూర్చుని భోజనం చేశారు. అంతకుముందు చంద్రమౌళి కుటుంబ యోగక్షేమాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం పంపిణీ తో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని ఎమ్మెల్యే అన్నారు. ఆజంనగర్ గ్రామంలో మొదటిసారి స్వయంగా సన్నబియ్యం లబ్దిదారుడి ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. భోజన అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ చంద్రమౌళి – సరిత కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు జిల్లా, మండల అధికారులు, కాంగ్రెస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అలవెన్స్ పంపిణి..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఏప్రిల్ 7: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే బస్సు సౌకర్యం లేని విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం రవాణా అలవెన్స్ ను మంజూరు చేసిందని ఎంఈఓ రాందాస్ తెలిపారు. మండలంలోని ఆలేరు హైస్కూల్లో ఆయన సోమవారం విద్యార్థులకు అలవెన్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయా ప్రభుత్వ పాఠశాలలకు ఆటోలలో,సైకిల్ పై వెళ్లే స్టూడెంట్స్ బ్యాంకు ఖాతాల వివరాలు అందజేసిన వారికి ఒక్కొక్కరికి రూ. 6,000లు చొప్పున ప్రభుత్వం విడుదల చేసిందన్నారు .వచ్చే విద్యా సంవత్సరం కోసం బ్యాంకు ఖాతాలు లేని బాలబాలికలకు అకౌంట్స్ సిద్ధం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య లభ్యమవుతుందన్నారు.



## దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు



పాలకుర్తి,ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం కేంద్రంలోని వావిలాల గ్రామంలో గత నెలలో బెల్లి మల్లేష్ యాదవ్ ఇంటిలో దొంగతనం జరుగ గా రెండున్నర తులాల బంగారం మరియు రెండు జతల కాళ్ల వెండి పట్టీలు గుర్తుతెలియని దొంగలు దోచుకెళ్లినారు ఇట్టి దొంగతనం గురించి ఫిర్యాదు దారుని నుంచి ఫిర్యాదు స్వీకరించి వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య ఆధ్వర్యంలో పాలకుర్తి సిఐ గట్ల మహేందర్ రెడ్డి పాలకుర్తి ఎస్ఐ దూలం పవన్ కుమార్ మరియు కానిస్టేబుల్స్ రమేష్,రాజ్ కుమార్ ల తో ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి క్లూస్ టీం మరియు ఫింగర్ ప్రింట్స్ నిపుణుల సహాయంతో నిందితుడు పాత నేరస్థుడు అయినటువంటి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం తులసియా తండా కు చెందిన బానోతు నవీన్ గా గుర్తించి అతని దగ్గర నుంచి చోరీ చేసిన సొత్తును రికవరీ చేసినారు. నిందితుడు గతంలో గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు నెల్లికుదురు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చినాడు, జైలుకు వెళ్లి వచ్చిన కూడా భానోత్ నవీన్ లో మార్పు రాక,జల్సాలకు అలవాటు పడి దొంగతనం చేసి దొరికిపోయినాడు అని, నిందితుడు పై దొంగతనం కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం తరలించారని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు

# ఈనెల 20న జరిగే ఛలో మహబూబాబాద్ ప్రదర్శనను జయప్రదం చేయాలి

### - ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండను తక్షణమే నిలిపివేయాలి-సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి- అఖిలభారత రైతు కూలీ సంఘం"( ఏఐకేఎంఎస్), ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ ( ఏఐకేఎంఎస్)




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 7. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు పార్టీ కార్యాలయం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, గూడూరు సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కా,, సిద్దబోయిన జీవన్ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ.. దేశంలో ముఖ్యంగా మధ్య భారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు, హత్యాకాండను జరుపుతూ, నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నది. అడవుల్లో ఉన్నటువంటి సహజ అటవీ, ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం, ప్రతిఘటిస్తున్న ఆదివాసులను హతమారుస్తున్నారు. నాడు బ్రిటిష్ సామ్రాజ్య వాదులు అటవీ సహజ సంపదను బంగారం, వజ్రాలు, వగైరా సంపదను కొల్లగొట్టుకొని పోతే, ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం వారి అభిమానులైన అంబానీ, ఆదాని అయిన బడా కార్పొరేట్లకు ఈ సంపదను దోచిపెడుతున్నది. ఎదురు తిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్ కౌంటర్ పేరుతో చంపి వేస్తూ, వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని కూడా జైల్లో బంధిస్తూ, బేస్ క్యాంపులలో కూడా బందీలుగా నిర్బంధిస్తూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతి అంతరించడానికి, బిజెపికి చెందిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయి. క్రూరమైన హత్యాకాండకు తెగబడుతున్నాయి. ఆదివాసీలు జెల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను అటవీ సహజ వనరులను కాపాడుతున్నారు. పరిశ్రమలు పర్యాటక కేంద్రాల పేరుతో అడవులను కొల్లగొడుతున్నారు. ఈ పాలకులు కార్పొరేట్లతో, మల్టీనేషన్ కంపెనీలతో కుమ్మక్కై ఆదానీ, అంబానీలతో చేతులు కలిపి దేశ మూలవాసులైన ఆదివాసీ, గిరిజనులను నిత్యం హతమారుస్తున్నారు. మణిపూర్, అస్సాం, పంజాబ్, కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మత ఘర్షణలు రెచ్చగొట్టి, అంతులేని క్రూర హింసాకాండ కొనసాగిస్తున్నదని అన్నారు. ఆదివాసీల పోరాటాల ఫలితంగా 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం, పెసాచట్టం, 2006 అటవీ హక్కుల చట్టం ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై, రెండు వందల సంవత్సరాలుగా ఆదివాసులు ఉద్యమిస్తున్నారు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల తదిత రైతులపై నిర్బంధాన్ని మోపి, రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చారు. కార్మికుల ఐక్యతను చీల్చి వారి శ్రమను దోచుకునేందుకు, 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశ ప్రజలు, యువకులు, కార్మికులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు పోరాడుతుంటే, ఉక్కు పాదంతో అణచివేసి, ప్రశ్నించే వారిని కూడా జైల్లో పెట్టి నిర్బంధిస్తున్నారని అన్నారు .అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏఐకేఎంఎస్) జిల్లా కార్యవర్గ నాయకులు కామ్రేడ్స్ మాట్లాడుతూ జల్ జంగల్, జమీన్ ఆదివాసులకు అడవులపై పూర్తి హక్కుల ఆదివాసులకు దక్కాలని, అడవుల సహజ సంపదను బడా కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండ, దమన కాండపై సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి. పెసా చట్టం 2006 ను అమలు చేయాలి. ఆదివాసీల భూమి హక్కును, జీవించే హక్కును, కాపాడాలని అన్నారు. ఈనెల 20వ తేదీన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే, సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కె ఎమ్ ఎస్) కోరుతున్నది. ఈ సదస్సు కామ్రేడ్స్ సనప పొమ్మయ్య, బొర్ర ఆనంద్, ఏ ఐ కె ఎమ్ ఎస్, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుల అధ్యక్షతన, వక్తలు జస్టిస్ చంద్రకుమార్ విశ్రాంత, హైకోర్టు న్యాయమూర్తి, కా,, పి. టాన్యా అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు కా,, ఎస్. ఝాన్సీ, ఎఐకెఎంకెఎస్ కో-కన్వీనర్ కా,, ప్రసాదన్న, ఎఐకెఎంకెఎస్ నాయకులు కా,, బి.భాస్కర్, ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కా,, కెమిడి ఉప్పలయ్య, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కా,, ఎం.ప్రతాప్ రెడ్డి, ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కా,,ఈర్ల పైడి, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కా,, అరెళ్ళి క్రిష్ణ, ఐఎప్ టియు రాష్ట్ర అధ్యక్షులు కా,, బానాత్ ఊక్ల, ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకుల ఉపాన్యాసాలు వుంటాయని తెలియజేశారు. ఈ సదస్సులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం గూడూరు మండల నాయకులు కా,, పడిగ శ్రీను, కా,, రణధీర్ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గూడూరు సబ్ డివిజన్ నాయకుడు కామ్రేడ్ రణధీర్, సంఘం జిల్లా నాయకులు సోమ్లా, బిక్కు, మన్నెం నారాయణ, ఎస్ కె బాబు, గుండె శ్రీను, అరుణోయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు యాలం జంపయ్య, భూర్కమునెందర్, సనప రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను కాపాడుకుందాం..రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం

### -పోలినేని లింగారావు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,7 (తెలంగాణ పత్రిక): మహనీయుల ఆశయాలను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశవ్యాప్తంగా జై-బాపు, జై-భీమ్, జై-సంవిధాన్ అభియాన్ ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపు మేరకు జై-బాపు, జై-భీమ్, జై-సంవిధాన్ అభియాన్, కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలినేని లింగారావు మాట్లాడారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని, గత 10 ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి పాలకులు రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ..రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ.. అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నారని, రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ..గౌరవిస్తూ..పాలన చేయాల్సిన పాలకులు..నేడు తమ ఆధీనంలోకి తీసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారన్నారు. భారతదేశం మన కుటుంబమని, మనం అనే భావనే మన జాతీయత అని, జాతీయ భావనతో దృఢమైన సమాజాన్ని నిర్మించి, రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిద్దామన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బిజెపి దాని అనుబంధ సంస్థల



దాడులను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంట్ లో హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై-బాపు, జై-భీమ్, జై-సంవిధాన్ కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. జాతి ఐక్యత ముఖ్యమని మహాత్మా గాంధీ పేర్కొన్న మాటలను గుర్తు చేస్తూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని గౌరవిం చుకుందామన్నారు. మహాత్మ గాంధీ చూపిన బాటలో ముందుకు సాగాలని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ..మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలన్నారు.

## విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

### విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి

వర్ధన్నపేట, ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి అన్నారు. ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా రోళ్లకల్ సోమవారం ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు కొంకపాక ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులు కొంకపాక ఉన్నత పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, కంప్యూటర్, స్పోర్ట్స్ ల్యాబ్ మరియు పాఠశాలలోని అన్ని వసతులను పరిశీలించారు. వాటి విశిష్టతలను ఇతర వివరాలను కొంకపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం కొంకపాక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కొంకపాక ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ బిక్షపతి మాట్లాడుతూ ప్రాథమికోన్నత విధ్యాభ్యాసం అనంతరం ఉన్నత విద్యాభ్యాసం కొరకు ఉన్నత పాఠశాలలో చేరే విద్యార్థులకు పాఠశాల వాతావరణాన్ని ముందస్తుగా పరిచయం చేసే కార్యక్రమమే ట్విన్నింగ్ ప్రోగ్రామ్ అని తెలిపారు.దీనిలో భాగంగానే 3




ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు తమ పాఠశాలను సందర్శించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రోల్లకల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు, సోమవారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, అనంతారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకర్ కొంకపాక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విశిష్ట సేవ రత్న నేషనల్ అవార్డు గ్రహీత డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి బాబు పుట్టినరోజు వేడుకలు

నర్సంపేట ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) విశిష్ట సేవ రత్న నేషనల్ అవార్డు గ్రహీత నాలుగు దశాబ్దాలుగా నిరంతరం వెనుకబడిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ పేద ప్రజల మధ్యనే ఉంటూ ఈ ప్రజలే నా దైవ సరూపులని నిరంతరం పేదవారి కోసమే పనిచేస్తూ ముందు సాగుతున్న మన దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డి బి ఆర్ పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు 60 వ జన్మదిన వేడుకలను... నర్సంపేట పట్టణ అంబేద్కర్ సెంటర్ లో..వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు.బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్ పాల్గొని, మాట్లాడుతూ.. దళిత బహుజనుల హక్కుల కోసం అణగారిని ప్రజల ఐక్యత కోసం నిరంతరం ప్రజల పక్షాన కూడు గుడ్డ నీడ అనే నినాదంతో పనిచేస్తున్న ఇమ్మడి బాబు జన్మదిన వేడుకలు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషం కరమని



కొనియాడారు... ప్రజల కోసం పని చేసే వారిని ప్రజలే అండగా నిలిచి కాపాడుకోవాలని.. బహుజనుల రాజ్యం కోసం అందరూ ఏకం కావాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో డి బి ఆర్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిగేటి భాస్కర్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జనగాం లక్ష్మయ్య, డి బి ఆర్ పి డివిజన్ నాయకులు కోడిపాక మొగిలి, గణిపాక అశోక్ ,మహిళా నాయకురాలు అల్లం రాజక్క ,గండికోట సమ్మక్క ,ముద్రబోయిన నర్సమ్మ, పిట్టల హేలేంద్ర ,భగవత్ శక్రు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయమే సన్న బియ్యం పంపిణీ

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ముస్తఫా ఇంట్లోలో ఏర్పాటు చేసిన భోజనం తిన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి, తాసిల్దార్,అధికారులు, తోపాటు గ్రామస్తులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు,ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

### -ప్రతి ఒక్కరు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి..-విద్యార్థిని విద్యార్థులు అంకితభావంతో ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకి దిగాలి..- విద్యార్థిని విద్యార్థులు మంచి పౌష్టిక ఆహారం తీసుకొని శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలి..- న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రసంగించిన న్యాయవాదులు.

మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 7, (తెలంగాణ పత్రిక). జాతీయ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ పి.లక్ష్మీ శారద, జిల్లా కార్యదర్శి సి.హెచ్ జితేందర్, ఆదేశాల మేరకు, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఆర్.సిరి సౌజన్య ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం నారాయణపూర్ ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ గురుకులాలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదులు జి. శ్రీనివాస్ గౌడ్, సిహె.చ్. స్వరూప రాణి, ఏ. శ్రీనివాస్, ప్రభుత్వ న్యాయవాది పి. సుధాకర్ కే. రాజు నాయక్, నర్సాపూర్ ఎస్.ఐ. జగన్నాథం న్యాయ విజ్ఞాన సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి నుండి వృద్ధాప్యం వరకు భారత న్యాయ చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు, బాల్య వివాహాలు, తండ్రి ఆస్తిలో ఆడపిల్లకు సమాన వాటా చట్టం బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సొ చట్టం, షీ టీం, చట్టాల పైన అవగాహన కల్పిస్తూ, మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, ప్రిన్సిపల్ వై.లలితాదేవి, జాట్రోత్ రవి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు





పౌష్టిక ఆహారాన్ని తీసుకొని శారీర దారిధ్యాన్ని పెంచుకోవాలన్నారు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతమైనజీవితాన్ని కొనసాగించాలన్నారు, ఈ కార్యక్రమంలో గురుకుల ఉపాధ్యాయులు,లీగల్ సర్వీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యం పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుంది కలెక్టర్ ....

మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 7, (తెలంగాణ పత్రిక):: .రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశ పెట్టడం, శుభపరిణామం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొల్చారం మండలం రాంపూర్ లో సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబం సభ్యుల తో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ , సోమవారం జిల్లా కలెక్టర్ సన్న బియ్యం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనాలు తెలుసుకోవడానికి క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా కొల్చారం మండలం రాంపూర్ లో విస్తృతంగా పర్యటించి సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సన్నబియ్యం లబ్ధిదారు దుర్గ రాజు గృహంలో కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజన సమయంలో కుటుంబంతో ఆత్మీయంగా మమేకమై వారి కుటుంబ పరిస్థితులు, జీవన విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దుర్గరాజు కుటుంబ సభ్యులు సన్న బియ్యం పథకం మాకుటుంబానికి ఎంతో.మేలు చేస్తుందని తెలిపారు. సన్న బియ్యం అన్నంతో కడుపునిండా అన్నం తింటున్నామని,ఎంతో మంది నిరుపేదలకు ఈ పథకం ఉపయోగ పడుతుందని తెలిపారు. మానవతా దృక్పథంతో నడిపిస్తున్న గొప్ప పథకం" అని రాష్ట్ర ప్రభుత్వానికి వారు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 520 రేషన్ షాపులకు గాను 07 లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జిల్లాలో సమర్థవంతంగా అమలవుతుందని తెలిపారు సన్న బియ్యం సరఫరా చేయడం వల్ల రుచికరమైన భోజనం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యత గల సన్న బియ్యం పంపిణీ పై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం రేషన్ షాపుల ద్వారా తీసుకుని దొడ్డు బియ్యం క్వాలిటీ బాగోలేక రీసైకిలింగ్ చేయడం వేరే వారికి అమ్మడం జరిగేదని తెలిపారు. ఇప్పుడు



ఆ పరిస్థితి లేదని రాష్ట్ర ప్రభుత్వం వీటన్నిటికీ చెక్ పెడుతూ సన్న బియ్యం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధిదారుల స్పందన తెలుసుకోవడానికి కుల్చారం మండలం రాంపూర్ గ్రామ సందర్శించడానికి రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి ఒక్కరూ రుచికరమైన భోజనం చేస్తున్నామని అధిక డబ్బులు వెచ్చించి బియ్యాన్ని బయట కొనుగోలు చేయకుండా ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారు స్వయంగా కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## సీనియర్ జర్నలిస్ట్ బైరి విశ్వనాథం గౌడ్ కు ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ని శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్ ను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అంజన్ రెడ్డి మాట్లాడుతూ పురాతనమైన శ్రీ లక్ష్మీ వీరనారాయణ స్వామి దేవాలయం ఇంకా అభివృద్ధి చేయాలని దీనికి గ్రామ లోని ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు ఈ యొక్క ఆలయం పై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గోనెల యాదగిరి,అంకం రుషిందర్,బోగ శ్రీనివాస్,అంకిరెడ్డి శ్రీనివాస్,బండారి. మల్లేశం,తేరాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో రైల్వే అండర్ పాస్ వద్ద బీటీ రోడ్డు పనులను సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డు వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు..పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..ఆలేరు నుండి కొలనుపాక రోడ్డు వద్ద గత ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిలిచిపోయిన అండర్ పాస్ బ్రిడ్జి పనులను ప్రారంభించి ఈ ప్రజాప్రభుత్వం లో పూర్తి చేశామన్నారు. దానితో పాటు బీటీ రోడ్డు పనులను కూడా ప్రారంభించారని తెలిపారు.

## 'ప్రజావాణి' దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07:వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 59 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 38,మున్సిపాలిటీ 7,జిల్లా పంచాయతీ శాఖ 7,వైద్య శాఖ 2, సర్వే ల్యాండ్స్,విద్య ,వ్యవసాయ, హౌసింగ్,లీడ్ బ్యాంకు,శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని అన్నారు. అనంతరం మన జిల్లాకు సంబంధించి స్టేట్ ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి డిస్పోజ్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీను (మిల్లు) సందర్శించిన. బి ఆర్ ఎస్. రాష్ట్ర నాయకులు

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. పాత పాల్వంచలో నిర్మించిన అనాజ్ రైస్ ఇండస్ట్రీ, ప్రాంతాన్ని కలియ తిరిగి పనిచేసే విధానాన్ని వాకబు చేసిన.వనమా రాఘవ మాట్లాడుతూ.15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన అనాజ్ రైస్ ఇండస్ట్రీ రైతులందరికీ ఉపయోగపడేలా విజయవంతం కావాలని. ఆయన కోరారు ఈ కార్యక్రమాల్లో,రైస్ మిల్లు యజమాని మహ్మద్ వోసిన్, తోపాటు,ఎండీ యునుబ్, ఎండీ,సర్వర్,కొత్వాల సత్యనారాయణ,గంగుల చక్రధర్, శేషాద్రి వినోద్ తదితరులు పాల్గొన్నారు.




# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా

## -అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07 భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సోమవారం రోజున ధర్నా చేపట్టడం జరిగింది. అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి కు మెమొండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ..ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 8 లో మూడు ఎకరాలు ఖాళీగా ఉన్నందున అర్హులైన పేదలకు ఇవ్వాలని సిపిఐ దాదాపు రెండు మాసాల నుండి పోరాటాలను పేదల పక్షాన కొనసాగిస్తున్నాం. ఇప్పటికే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే ఆలేరు ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలం ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు కట్టే ఇవ్వాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. పేదలు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఏర్పడుతూ కిరాయిలు కట్టలేక చాలీచాలని కూలీలతో బాధలు పడుతూ ప్రభుత్వానికి మొరపెట్టుకోవడం జరుగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ఉండి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు పరచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి సిపిఐ నాయకులు పోతు ప్రవీణ్ యాటఉపేందర్ భూ పోరాట కమిటీ సభ్యులు మోతే భవాని సంపత్ పార్వతి సంధ్య సరిత యాదమ్మ శ్యామల ఎల్లమ్మ క్రాంతి కుమార్ లక్ష్మి నరసమ్మ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న

# రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలి

### - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): పెనుబల్లి మండలం, ఏరుగట్ల రామచంద్రాపురం గ్రామంలో సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా దాదాపు పది ఎకరాలు భూమిని రైతుల కోల్పోవడం జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సోమవారం రైతులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో పెనుబల్లి తహశీల్దార్, గ్రామ అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ ప్యాకేజీ 6 క్రింద భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తహశీల్దార్ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

## దళిత కుటుంబంతో కలిసి సన్న బియ్యంతో వండిన భోజనం చేసిన డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):దేశ చరిత్రలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించిన రేషన్ సన్న బియ్యం పథకం అమలు జరుగుతున్న నేపథ్యంలో పెనుబల్లి మండలం, కర్రాలపాడులో దళిత కుటుంబాలను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్వయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి రేషన్ షాప్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యం గురించి స్వయంగా తెలుసుకొని, కర్రాలపాడు గ్రామానికి చెందిన గొల్లమందల రాములు నివాసం లో రేషన్ సన్న బియ్యం తో వండిన అన్నం ను దళిత కుటుంబంతో కలిసి మట్టా భోజనం చేశారు. ఈ సందర్భంగా కర్రాలపాడు గ్రామస్తులు అందరు పేద ప్రజలకు రేషన్ లో సన్న బియ్యం అందించటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టికి, తుమ్మలకి, పొంగులేటికి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీ గర్జనతో కేంద్ర ప్రభుత్వంలో వణుకు

### -వేముల మహేందర్ గౌడ్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్,7 (తెలంగాణ పత్రిక): బీసీ రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ లో చేసిన బీసీల పోరు గర్జనతో కేంద్ర ప్రభుత్వంలో వణుకు పుట్టిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో చేసిన బీసీ గర్జనను చూసైనా కేంద్రం తన వైఖరి మార్చుకోవాలన్నారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. గర్జన చూసి కేంద్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తుందని భావిస్తే..బీసీ డిమాండ్లను పరిష్కరించకపోగా..ఎదురు దాడికి దిగడం బాధాకరమన్నారు. ఢిల్లీ ఉద్యమ స్ఫూర్తితో బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ఉధృతం చేసి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఢిల్లీలో నిర్వహించిన బీసీల ఆందోళనతో దేశం మొత్తం బీసీల గొంతుకను వినిపించి, అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపైకి తీసుకువచ్చామన్నారు. ఇక బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ చివరి వారంలో హైదరాబాదులో 29 రాష్ట్రాల బీసీ ప్రతినిధులతో బీసీల రాజకీయ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే నెల రెండవ వారంలో పరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల మందితో బీసీల యుద్ధభేరి బహిరంగ సభను నిర్వహించి సత్తా చాటుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఢిల్లీలో జరిగిన బీసీల పోరు గర్జనకు 16 రాజకీయ పార్టీలు, 18 రాష్ట్రాల నుంచి 32 మంది పార్లమెంట్ సభ్యులు, 29 రాష్ట్రాల నుండి ఓబీసీ నాయకులు పాల్గొన్నారన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో బీసీల పోరుగర్జనలో పాల్గొనడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. బీసీల పోరుగర్జన సభకు వచ్చి మద్దతు తెలిపిన సీఎంతో పాటు మంత్రులు, వివిధ పార్టీల నేతలకు బీసీ సమాజం తరఫున మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్న ఐదుగురు నిందితుల అరెస్టు




గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 07,(తెలంగాణ పత్రిక): గంజాయి విక్రయిస్తూ, సేవిస్తున్న ఐదుగురు నిందితులను ములుగు ఎస్సై విజయ్ కుమార్ అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించారు. ఎస్సై తెలిపిన నిందితుల వివరాలు 1.సారా నవీన్ తండ్రి కృష్ణ, వయస్సు 21 సంవత్సరాలు, కర్కపట్ల గ్రామం, మర్కూక్ మండలం. 2 కేతావత్ సంజయ్ కుమార్ తండ్రి శంకర్ నాయక్, వయస్సు 20 సంవత్సరాలు, నివాసం జలాల్‌పూర్, మునీరాబాద్, బొమ్మలరామారం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా. 3. సోమాజిపల్లి తండా, కార్తీక్ తండ్రి రాములు. బి బాలయ్య, వయస్సు: 20 సంవత్సరాలు, అహ్మద్‌గూడ గ్రామం, మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా. 4.సారా అశోక్, తండ్రి సారా జంగీర్ బాబు, వయస్సు 20 సంవత్సరాలు, కరకపట్ల గ్రామం, మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా. 5.సారా సుధాకర్ తండ్రి భీములు, వయస్సు 23 సంవత్సరాలు, కరకపట్ల గ్రామం మర్కూక్ మండలం, సిద్దిపేట జిల్లా. తేదీ 06.04.2025 న కొంత మంది వ్యక్తులు ములుగు మండలం కొట్యాల గ్రామ శివారు లో గంజాయి త్రాగుతూ, అమ్ముతున్నారనే విశ్వసనీయమైన సమాచారం ప్రకారం సిబ్బందితో వెళ్లి ఐదుగురు వ్యక్తులు గంజాయి సేవిస్తూ గంజాయి విక్రయిస్తూ ఉన్నవారిని వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించి, వారి వద్ద నుండి గంజాయి 920 గ్రాములు, నగదు డబ్బులు 33,000/- 2 మోటార్ సైకిల్ లు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పై నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ములుగు ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో పరిశ్రమలలో ఎవరైనా అక్రమంగా గంజాయి అమ్మిన మరియు సేవిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలపాలని సూచించారు లేదంటే ములుగు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలను సహమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను గమనిస్తూ ఉండాలని తెలిపారు వారి ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 7): ఖమ్మం : మాల మహానాడు ఖ మ్మం జిల్లా అధ్యక్షులుగా దాసరి శ్రీను నియమితుల య్యారు. ఖమ్మం నగరానికి చెందిన శ్రీనును ఈ మేరకు నియమిస్తున్నట్లు మాల మహా నాడు జాతీయ అధ్యక్షులు జి. చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గం వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఈ నియామకపు ఉత్తర్వులు అమలులోకి వస్తాయని తెలిపారు. గత కొన్నేళ్లుగా శ్రీను దళిత ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటున్నారు. సమస్యలపై పోరాడడంలో ముందుంటున్నారు. తనను మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా నియమించిన నాయకులు చిన్నయ్య. వెంకటేశ్వర్లుకు శ్రీను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తన్మయిశ్రీ కి పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ




కల్లూరు, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):భానుడి ప్రతాపానికి గురి కాకుండా ఉండేందుకు ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయాలి అనే సంకల్పంతో చిన్నారి తన్మయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా మామ కళ్యాణ్ కిషోర్ (స్వాగత్ రెస్టారెంట్ - కల్లూరు) వారి సౌజన్యంతో సోమవారం కల్లూరు బస్టాండ్ నందు అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరపున చిన్నారి తన్మయిశ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మజ్జిగ పంపిణీ చేసిన దాత కళ్యాణ్ కిషోర్ కి , వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో 2కె రన్




సత్తుపల్లి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణం మెయిన్ రోడ్‌లో సోమవారం ఉదయం సత్తుపల్లి ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సత్తుపల్లి లైన్స్ క్లబ్ ప్రభుత్వ హాస్పిటల్ లో పేషంట్స్ కు ఉచిత అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డాక్టర్స్ , సత్తుపల్లి ప్రముఖులు పాల్గొన్నారు.

## పాస్టర్ అజయ్ బాబుకు ఐదు రోజుల రిమాండ్

### మొత్తం అయిదు కేసులు నమోదు. చంచల్ గూడ జైల్ కి పాస్టర్ అజయ్ బాబు



సత్తుపల్లి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):సీఎండీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ప్రముఖ పాస్టర్ మద్దిశెట్టి అజయ్ బాబు ని శనివారం రాత్రి అరెస్ట్ చేసి తీసుకెళ్లిన విషయం విధితమే. మొత్తం అన్ని పోలీస్ స్టేషన్ లలో కలిపి అయిదు కేసులు నమోదు అయ్యాయి. అయితే ఆ విషయంలో మెజిస్ట్రేట్ అయిదు రోజులు జ్యూడిషల్ రిమాండ్ విధించడం జరిగింది. హైదరాబాద్ లోని చంచల్ గూడ జైలు కి తరలించారు. నిజాన్ని నిర్భయంగా మాట్లాడిన పాస్టర్ అజయ్ బాబు పై అయిదు కేసులు పెట్టి గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారు. మద్దిశెట్టి అజయ్ బాబు పెట్టిన కేసులో ఎటువంటి చర్యలు తీసుకోకుండా అజయ్ బాబుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం దారుణమైన చర్య అని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీఎండీఎఫ్ ఖమ్మం తెలిపింది.

# చలో కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ కు తరలి పోదాం....!!

### - 12, 13, 14, తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**తెలంగాణ-పత్రిక బోథ్-ఆర్సీ ఏప్రిల్ 07:**-ఇచ్చోడ మండల కేంద్రంలోని కోమరం బిమ్ భవనం యందు తుడుం దెబ్బ రాష్ట్ర మహా సభలకు సంబంధించిన చలో జోడెన్ ఘాట్ కు తరలి పోదాం, కరపత్రాలను విడుదల చేస్తున్న,ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేశ్,డివిజన్ కార్యనిర్వహణ అధ్యక్షులు ఆత్రం మహేందర్, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ,రాష్ట్ర మహా సభలను ఏప్రిల్ 12,13,14 తేదీలలో కొమురం భీమ్, ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలం కొమురం భీమ్ యుద్ధ భూమి జోడేఘాట్ లో, నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర మహా సభలకు తెలంగాణ రాష్ట్రము లోని,అన్నీ జిల్లాల అలాగే మండలాల కమిటీ డివిజన్ కమిటీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ బాధ్యతలు అనుబంధ సంఘాలు తుడుందెబ్బ నాయకత్వం హాజరై ఆదివాసీల అస్తిత్వం పై కొనసాగుతున్న దమణ కాండకు వ్యతిరేకంగా పోరాటాలు చేసందుకు భవిష్యత్ కార్యాచరణ చేయాలనీ ఆదివాసీల,మనుగడ ను కోల్పోతున్న,ఆదివాసీ సమూహాన్ని చైతన్య పరచి భారత రాజ్యాంగం లోని ఆదివాసీ హక్కులు,చట్టాలను జి, ఓ లు అమలు జరిగేందుకు దశల వారిగా ఉద్యమాలు కొనసాగించాలని, రాష్ట్రము లో ఆదివాసీల భవిష్యత్ తీవ్ర నిరాశ కు గురైందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తున్నాయని, ఆదివాసీల భూములు పరాయి కర్ణకు గురైనయని, ఆదివాసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అభివృద్ధి రంగాలలో ఎలాంటి పురోగతి లేదని,రాజకీయ పార్టీలు కేవలం ఆదివాసీలను ఓటు బ్యాంక్ గానే చూస్తున్నాయని, రాష్ట్రము లోని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చట్ట సభల్లో ఏకరువు పెట్టవల్సిన ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలం అయినారని,ఆదివాసీల పై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టెందుకు ఆదివాసులు సంసిద్ధం కావాలని సంకల్పిస్తూ జోడెన్ ఘాట్ లో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఏర్పాటు చేయడం. జరుగుతుందని,ఈ మహా సభలకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్మాట్లాడుతూతుడుం దెబ్బ రాష్ట్రమహాసభలకు తెలంగాణ రాష్ట్రం లోని తుడుందెబ్బ రాష్ట్ర జిల్లా మండల అనుబంధ సంఘాల నాయకుల ందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నాం.గోడం గణేశ్ తుడుందేబ్బ రాష్ట్ర కో కన్వీనర్ వేట్టి మనోజ్ తుడుందెబ్బ జీల్లా ప్రదాన కార్యదర్శి అత్రం మహేందర్ డివిజన్ అధ్యక్షుడు సలాం వరుణ్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిడాం మురళి,ఇచ్చోడ మండల కో కన్వీనర్ఆత్రం గణపతి,డివిజన్ ఉపాధ్యక్షులుసిడాం గంగారాం, పటేల్చహకటి మన్కుతోడసం రాము పూలేదు బీముడు, తొడసం ప్రకాష్,సిడాం మహదు,కుంర గోవింద్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ళు కట్టిస్తా....

### బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

### పైలట్ ప్రాజెక్టు క్రింద నవేగాం గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ఆడే గజేందర్ గారికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 07:- బోథ్, నేరడిగొండ మండల కేంద్రములోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఇచ్చోడ మండలంలోని నవేగాం గ్రామస్తులు,ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పైలట్ ప్రాజెక్టు క్రింద నవేగాం గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ఆడే గజేందర్ కి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు.

ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు కట్టిస్తామని, త్వరలోనే గ్రామానికి వస్తానని ఏ సమస్య ఉన్న తనకు తెలిపితే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ పాటిల్,రామ రావు, గుండిబా, దిగంబర్ పాటిల్,బాపుస్,భారత్ జమీందార్,లక్ష్మన్,దుంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ సభ్యులకు ఆడిట్ సిఆర్పిలుగా నియమకం కోసం వ్రాత పరీక్ష

### - డిఆర్డిఏ అడిషనల్ ఏపిడి జాదవ్ గోవిందరావు

**బోథ్, ఏప్రిల్ 7,తెలంగాణ పత్రిక** స్వయం సహాయక సంఘంలో సభ్యులు ఉన్న మహిళా సంఘ సభ్యులకు సంఘం సభ్యుల బ్యాంకు పుస్తక లావాదేవీలు ఆడిట్ నిర్వహణ కోసం సంఘంలో ఉన్న మహిళా సభ్యులను సిఆర్పిలుగా నియమం కోసం సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో ఆడిట్ సిఆర్పి గా నియామకం కోసం వ్రాత పరీక్ష నిర్వహించారు. ఈ ఆడిట్ సిఆర్పిల వ్రాత పరీక్ష కోసం జిల్లాలోని 17 మండలాల నుంచి 100 మంది మహిళా సంఘ సభ్యులు హాజరయ్యారని ఫైనాన్స్ డీపీఎం బాదావత్ నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫైనాన్సు డిపిఎం బాదావత్ నరేందర్ మాట్లాడుతూ మహిళా సంఘాలలో లావాదేవీలు పారదర్శంగంగా నిర్వహిస్తున్నారా లేరా సంఘాల లావాదేవీలో జరిగిన పొరపాట్లను సరి చేయడానికి రాబోయే రోజుల్లో సంఘ సభ్యులకు కూడా వారి సంఘాలలో జరిగే లావాదేవీలు పారదర్శకంగా ఉండేలా సంఘ సభ్యులకు అవగాహన కల్పించడంతోపాటు సంఘానికి సంబంధించిన పుస్తకాలను గతంలో చిన్న సంఘాల పుస్తకాల ఎప్పుడు నిర్వహించలేదని సంగం ప్రారంభమైన నుంచి నేటి వరకు స్వయం సహాయక సంఘాల పుస్తకాలలో జరిగిన లావాదేవీలను ఆడిట్ నిర్వహించడం జరుగు తుందని అన్నారు. రెండు రోజులలో ఈ వ్రాత పరీక్షలు ఉత్తీర్ణులైన మహిళా సంఘ సిఆర్పి లకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మూడు రోజులు నివాస శిక్షణ రెండు రోజులు క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల పుస్తకాల నిర్వహణ లో జరిగే లావాదేవులపై



శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ ఆడిట్ చేస్తున్న సిఆర్పి లకు సంఘంలోని సభ్యులందరికీ కలిసి పుస్తకాల ఆడిట్ నిర్వహణ చేసినందుకు సంఘంలో 10 లక్షల లోపు లావాదేవీలు జరిగితే సంగం సభ్యులందరూ కలిసి సంబంధించిన సీఆర్పీకి

రూ 200 రూపాయలు చెల్లించాలి 10 లక్షల నుంచి ఆపై లావాదేవీలు సంఘంలో జరిగితే రూ 300 పారితోషికం సంఘ సభ్యులు చెల్లించాలని కోరారు. మే 1 నుంచి ఆడిట్ సిఆర్పి లను ప్రతి మండలంలోని అన్ని గ్రామాసంగాలలో పరిధిలో ఉన్న ఉన్న సంఘాలకు ఆడిట్ కోసం పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఆడిట్ సిఆర్పి పరీక్షా నిర్వహణ జిల్లా సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శులు వనజ ప్రమీల ఫైనాన్స్ డిపిఎం ఫైనాన్స్ డిపిఎం బాధావత్ నరేందర్ ఇచ్చోడ క్లస్టర్ సిబిఐ ఆడిటర్స్ అద్యల గంగాధర్. ఉట్నూర్ క్లస్టర్ సి.బి.ఐ ఆడిటర్ రాజేందర్ ఆదిలా బాద్ క్లస్టర్ సిబిఐ ఎడిటర్ శ్రీనివాస్ ఆడిట్ సిఆర్పిలు పరీక్ష రాస్తున్న తీరును పరివేక్షించారు.

# మందమర్రి మాయమేనా అంధకారంలో మందమర్రి


మందమర్రి టౌన్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)ఏరియా భవిష్యత్తు బాయిల్లేకుంటే బతుకుడెట్లామందమర్రి హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ మాట్లాడుతూగుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల విఫలత్వం వలన సింగరేణిలో 11యేండ్లనుండి కొత్తబాయిలు రాలే, పాతబాయిలు కావలిసికొని బందుచేయడం ఆగలేదు.ముఖ్యంగా మందమర్రి ఏరియా అంధకారంలో మునిగి భవిష్యత్తు చీకటిమయమవబోతుంది.కేకే -1 ఆర్కె -1 ఏ కావల్సికొని మూసివేయడం దారుణం అన్నారు.షాఫ్ట్ ద్వారా ఇంకా 20 ఏండ్లు నడవాల్సిన గనులను లాభాలు రావట్లేదని కార్మికుల నోటికాడ బుక్క లాక్కుంటూ మందమర్రిని చీకటిమయంగా మార్చడం ఘోరాతిఘోరమని వారు అన్నారు. ఆర్ కే ఓ సి మూసివేయడం అధికారుల ప్లానింగ్ లోపమే కారణమన్నారు. కేకే 5 గని.ని కూడా అతిత్వరలో మూసివేసి మందమర్రిని బుగ్గిపాలు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.10 యేండ్ల కింద ముగ్గు పోసి పబ్లిక్ హియరింగు అయ్యాక భూ ములనుకొన్నాక కూడా కేకే 6 గని ని తెరవకపోవడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల చాతకానితనమే అని వారన్నారు.రాజకీయ జోక్యం వలన 40వేల కోట్ల బకాయిలు సింగరేణికి రావట్లేదు.జనం డబల్ పెరిగితే కార్మికులు డబల్ అయితారనుకుంటే సగంకంటే తక్కువగా దిగజారిన



బతుకులైనయి.ప్రభుత్వాలకు , సింగరేణి సంస్థ జేబు సంస్తగామారింది .ఉత్పత్తి, లాభాలు తప్ప సంక్షేమం ఉపాది పట్టవా అని నిప్పులు చెరిగిన రియాజ్ప్రభుత్వంతో వేలానికి సై అంటూ గనులవద్ద నై అంటూ కార్మికులను మోసంచేస్తున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను తరిమికొట్టాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. యువకార్మికులు చైతన్యమై డబ్బులు పంచిగెలిచే సంఘాలను ప్రతిఘటించకుంటే సింగరేణి మాయమయ్యేరోజు ఎంతోదూం ముందదని వారు హెచ్చరించారు.సింగరేణి పరిరక్షణకు నడుంబిగించి ఉధ్యమాలకు సమ్మెలకూ సిద్ధం కావాలని వారు యువకార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, కేంద్రనాయకులు వెల్దిసుదర్శన్ , ఎర్ర శ్రీనివాసరెడ్డి, చొప్పరి రామస్వామి , బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హుషారెత్తించిన వివేకవర్ధిని డిగ్రీ కళాశాల వీడ్కోలు సభ

మందమర్రి, టౌన్ ఏప్రిల్ 0 7. (తెలంగాణ పత్రిక)హుషారెత్తించిన నృత్యాలతో మంచిర్యాల వివేకవర్ధిని పీజీ %ఛ% డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశాన్ని సోమవారం మందమర్రి పట్టణంలోని సాయిమిత్ర గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారీ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. నిరంతర కృషి క్రమశిక్షణతోనే విజయం సాధించవచ్చని, ఓర్పు అంకితభావంతో కష్టపడి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచాలని విద్యార్థులను చైతన్యపరిచి వారి భవిష్యత్తుకు ఆశీస్సులు అందించారు. కోల్ బెల్ట్, పారిశ్రామిక ప్రాంతమైన మంచిర్యాల జిల్లాలో వివేకవర్ధిని పీజీ %ఛ% డిగ్రీ కళాశాలలో అత్యుత్తమమైన విద్యతోపాటు విద్యార్థికి ఉద్యోగ సాధనకు అవసరమైన నైపుణ్యాన్ని, అత్యుత్తమైన ఉపాధ్యాయులచే అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఈ సమావేశంలో హుషారెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు సతీష్, రాజేష్, శారీన, శ్రీలేఖ, సమీర్, చైతన్య, రాజేష్ వంశీ, చిరంజీవి, పవిత్ర, నేహా,కీర్తన , తాజ్ బాబా కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓపెన్ కాస్ట్ లో భూములు కోల్పోతున్న వారికీ ఎకరాకు 25 లక్షలు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి

**రెబ్బెన మండలం తెలంగాణ పత్రిక ఏప్రిల్7:** రెబ్బెన మండలం గోలేటి మరియు సోనాపూర్ శివారులో సింగరేణి ఓపెన్ కాస్ట్ లో ముంపునకు గురవుతున్న భూములకు సింగరేణి యాజమాన్యం ఎకరాకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం తో పాటు సింగరేణి ఉద్యోగం ఇవ్వాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ పేరుతో భూమి తీసుకుంటున్న రైతులకు ఎకరాకు కేవలం 7 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని చూస్తుందని ఇది చాలా తక్కువ ధరణి బయటి మార్కెట్లో ఎకరాకు 20 లక్షల రూపాయలకు ఎక్కడ తక్కువ లేదని గోలేటిలో మార్కెట్ విలువ మినిమం 20 లక్షల వరకు ఉందని దానికి సింగరేణి మూడు రేట్లు చెల్లించాల్సి ఉన్నప్పటికీ తక్కువ ఉన్న భూమి విలువ చూపించి రేటు కట్టి మేము రెండు రేట్లు అధికంగా ఇస్తున్నామని రైతులను మోసం చేస్తుందన్నారు సింగరేణి యాజమాన్యం కొంతమంది బ్రోకర్లను నియమించుకొని కాస్తు. పట్టాదారు. అటవీ భూమి పేరుతో. దళిత. గిరిజన. బిసి వర్గాలు భూమి సాగు చేస్తున్నా రైతులను భయభ్రాంతులకు గురి చేస్తుందని రైతుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని. రెవెన్యూ అధికారులకు సంబంధాలు లేకుండానే సింగరేణి తన బ్రోకర్ల ద్వారా నోటీసులను అందజేసి బలవంతంగా



సంతకాలు పెట్టిస్తున్నారని ఇది చట్టా ఉల్లంఘన కాదా అని అన్నారు. రైతుల నుండి తక్కువ రేటుకు భూమిని కాజెయడానికి సింగరేణి ప్రయత్నిస్తుందని మార్కెట్ విలువతో పాటు ఎకరానికి 25 లక్షల నష్టపరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి సింగరేణి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. జిల్లా కలెక్టర్. ఆర్డీవో చొరవ తీసుకొని రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లేనిపక్షంలో రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల పక్షాన బిజెపి న్యాయ పోరాటం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నవీన్ గౌడ్ సిడం ధర్మ పటేల్. సీడం జైతూ. నారా నాగమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్స్ వల్ల మహిళలకు ఇబ్బందులు బాధితురాలిని వదిలేసి పారిపోయిన ఆటో డ్రైవర్



మందమర్రి టౌన్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) మంచిర్యాల జిల్లా, మందమర్రి: మందమర్రి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మున్సిపల్ ఆఫీస్ సమీపంలో ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యంగా వాహనాలను నిలిపే తీరుతో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. బస్సులు ఎక్కే ప్రదేశంలో ఆటోలను అనుమతుల్లేకుండా అడ్డంగా నిలిపడం వలన మహిళలు, వృద్ధులు, వికలాంగులు బస్సులకు చేరడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ఒక మహిళ బస్సు ఎక్కే సమయంలో ఆటో రివర్స్ తీసుకుంటూ ఆమెను తాకింది. ప్రమాదవశాత్తు ఆ మహిళ కింద పడిపోయింది. కానీ ఆ ఆటో డ్రైవర్ బాధితురాలిని పట్టించుకోకుండా అక్కడినుంచి పారిపోయాడు. ఈ ఘటనపై అక్కడున్న ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని మందమర్రి పోలీస్ శాఖను కోరారు. ఆటో యూనియన్ మరియు స్థానిక అధికారులు దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని బస్టాండ్ పరిసరాల్లో ఆటోలను నియంత్రితంగా నిలిపే విధంగా పాలకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# రెబ్బెన మండల కేంద్రంలో విద్యుతుకు అంతరాయం

రెబ్బెన మండలం తెలంగాణ పత్రిక:

ఈరోజు రోజున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఆదర్శ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, శ్రీరామ కాలనీ ,బృందావన కాలనీ మరియు

ప్రధాన రహదారి ప్రాంతం లో విద్యుత్ అంతరాయము కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఎలక్ట్రిసిటీ అధికారులు కోరారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి యూత్ ఫర్ సొసైటీ టీమ్ ఆర్థిక సాయం..

మందమర్రిటౌన్ ఏప్రిల్0 7 (తెలంగాణ పత్రిక) మందమర్రి 3వ జోన్ రామాలయం వెనుక వీధిలో నివాసముంటున్న పాలితపు కుమారస్వామి-భవాని దంపతులకు ఇద్దరు కుమారులు కలరు.

పెద్ద కుమా రుడు పేరు అఖిలేష్ గత రెండు నెలల క్రితం శ్రీరాంపూర్ లో గల కళాశాల కు వెళ్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న ద్విచక్ర వాహనం తగలడం వల్ల అఖిలేష్ వెన్నుపూస,డిస్క్,మెదడు,నరాలు తీవ్రంగా గాయపడటం జరిగింది.అసలే పేదరికం ఇల్లు గడవడం

కష్టమవుతున్న కష్ట పరిస్థితుల్లో కొడుకు తీవ్ర గాయాల పాలవడం కుటుంబానికి ఆర్థికంగా కష్టంగా మారింది.పరిస్థితి తెలుసుకున్న యూత్ ఫర్ సొసైటీ టీమ్ శనివారం ఆ కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ టీమ్ మంద తిరుమల్ రెడ్డి,రాయబారపు కిరణ్,బియ్యపు రవి కిరణ్,సొత్కు ఉదయ్,మంద మహేందర్, చోటు, ఒజ్జ గణేష్, రాజేష్,కళ్యాణ్, చింటూ, సుజిత్,సాత్విక్,మహేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన...!!

### - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్
### - కాలినడకన గ్రామంలో పర్యటించి సమస్యలు పరిశీలించి
### - అందరికీ న్యాయం జరిగేలా చూస్తా

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్-ఏప్రిల్ 07:**-బోథ్,నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా వాంకిడి గ్రామాన్ని కాలినడకన సందర్శించారు. గ్రామంలో తిరుగుతూ భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి శాలువలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ గ్రామాన్ని కాలినడకన తిరిగి సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ఈ లిస్టులో కొందరికి ఇండ్లు రాలేవని వారికి కూడా వచ్చేలా కృషి చేస్తానని ఎవరు ఆందోళన చెందొద్దని గ్రామ అభివృద్ధి కోసం కోటి రూపాయలు మంజూరు చేసానని తెలిపారు. మరికొన్ని రోజుల్లో గ్రామంలో అన్ని సీసీ రోడ్ల నిర్మాణం పూర్తవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, పీఏసీఎస్ చైర్మన్ నానక్ సింగ్,మాజీ సర్పంచ్ రాజు, నెరడిగొండ వీడీసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, పండరీ, గులాబ్, గులాబ్, నజీర్, భారత్ తో పాటు



# అమ్మ ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో కొండ లక్ష్మణ్





తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–ఏప్రిల్ 07: ఇచ్చోడ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ నిర్వహించారని ఎం.పి.డి.ఓ కొండా లక్ష్మణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని అమ్మ ఆదర్శ పాఠశాలను పనులను తనిఖీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసేందుకే ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. అలాగే తాగునీటి కుళాయిలు, విద్యుదీకరణలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

# ఆహారకల్తీ..రెండో స్థానంలో తెలంగాణ.. నాలుగో స్థానంలో ఆంధ్రప్రదేశ్

**తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 7:** ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఆహార భద్రత అధికారులు గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార నమూనాల్లో సగటున 22 శాతం కల్తీవే ఉండటం గమనార్హం. 2021–24 మధ్య దేశవ్యాప్తంగా సేకరించినఆహార పదార్థాల నమూనాలు,అందులో కల్తీవిగా తేలిన నమూనాల వివరాలను కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ రాష్ట్రాల వారీగాఇటీవల పార్లమెంటుకు నివేదించింది. ఈ లెక్కల ప్రకారం ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. తెలంగాణలో సేకరించి పరీక్షించిన ప్రతి 100 నమూనాల్లో 14కల్తీ ఆహారంగా తేలుతున్నాయి. తమిళనాడు 20శాతం సగటుతో దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలో ఉంది.కేరళ 13.11శాతం, ఆంధ్రప్రదేశ్ 9 శాతం,కర్ణాటక



6.30 శాతంతో వరుసగా తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

# మే 6 అర్ధరాత్రి నుంచి తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 6 తెలంగాణ ఆర్టీసీలో (టిజిఎస్ఆర్టిసి) సమ్మె సైరన్ మోగనుంది.మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది.ఈ మేరకు సంస్థ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు.
మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇవాళ్టి వరకు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడలేదని నోటీసుల్లో పేర్కొన్నారు.

# వారసుల సక్సెస్ రేటు ఎంత..!

రాజకీయ పార్టీలు వారసులకు పగ్గాలు అప్పగించడం పరిపాటి. ప్రధానంగా ప్రాంతీయ పార్టీల్లో వారసులదే పార్టీలో ఆధిపత్యం.తండ్రులు, తాతలు స్థాపించిన పార్టీలను వీరు సక్రమంగా జనంలోకి తీసుకెళ్లి సక్సెస్ అవుతున్నారా? లేదా? అంటే సక్సెస్ రేటు మాత్రం తక్కువగానే ఉందని చెప్పాలి. దేశ వ్యాప్తంగా అనేక మంది ప్రాంతీయ పార్టీలను నెలకొల్పి తమ రాష్ట్రాల్లో అధికారాల్లోకి తెచ్చారు. కానీ వారసుల టైం వచ్చేసరికి మాత్రం పార్టీ వ్యవహారం మాత్రం తలకిందులవుతుంది. ఎక్కువ శాతం ఓటములు వారి ఖాతాల్లో పడుతున్నాయి. దీంతో వారసులు పార్టీని సక్రమంగా నడపలేకపోతున్నారని, తండ్రులే బెటర్ అన్న కామెంట్స్ పొలిటికల్ పార్టీల్లో ఉన్నాయి.. ఉత్తర్ ప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీని ములాయం సింగ్ యాదవ్ నుంచి పగ్గాలు అందుకున్న తర్వాత అధికారంలోకి ఒకసారి మాత్రమే అఖిలేష్ యాదవ్ పార్టీని తీసుకు రాగలిగారు. ఎక్కువ సార్లు ఓటమి చవి చూశారు. తన తండ్రి స్థాపించిన పార్టీని సక్రమంగా నడపలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక బీహార్ లోనూ లాలూ ప్రసాద్ యాదవ్ రాష్ట్రీయ జనతా దళ్ నేతృత్వంలో పార్టీని అధికారంలోకి తేగలిగారు. పలుమార్లు ముఖ్యమంత్రిగా కూడా ఆయన చేశారు. కానీ ఆయన తనయుడు తేజస్వి యాదవ్ చేతుల్లోకి వచ్చిన తర్వాత అది పూర్తిగా ఓటమి అంచునే తిరుగుతూ ఉంది. ఇక కాంగ్రెస్ పార్టీని తీసుకుంటే ఇందిరాగాంధీ పరావాలేదనిపించారు. తర్వాత రాహుల్ గాంధీ ఓకేలా పార్టీని విజయం వైపు నడిపించారు. తర్వాత వారసురాలిగా సోనియా గాంధీ కూడా రెండు సార్లు అధికారంలోకి తేగలిగారు. తర్వాత రాహుల్ గాంధీ నేతృత్వంలో రెండుసార్లు పార్టీ ఓటమి పాలయ్యింది. దక్షిణాది రాష్ట్రాల్లో... మహారాష్ట్రలో శివసేన కూడా అంతే. బాల్ థాక్రే ఉన్న సమయంలో ఒక ఊపు ఊపిన శివసేన నేడు వారసుడు ఉద్ధవ్ థాక్రే హయాం వచ్చేసరికి డీలా పడింది. రేపు ఆయన వారసుడు ఆదిత్య థాక్రే ఏ మేరకు పార్టీని నడుపుతాడన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్క ఒడిశాలో మాత్రమే తన తండ్రి స్థాపించిన పార్టీని ఐదు సార్లు అధికారంలోకి నవీన్ పట్నాయక్ తేగలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. అలాగే కరుణానిధిని లెగసీని స్టాలిన్ ఒకసారి అందుకున్నారు. రెండోసారి ఆయన పార్టీని అధికారంలోకి తెస్తారా? అన్నది చూడాల్సి ఉంది. కర్ణాటకలోనూ దేవెగౌడ పలుమార్లు అధికారంలోకి తెచ్చిన జేడీయూను ఆయన తనయుడు కుమారస్వామి పార్టీని అధోగతి పాల్జేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఏతా వాతా తేలిందేంటంటే దేశంలో అన్ని రాష్ట్రాల్లో వారసులను జనం పెద్దగా ఆదరించలేదు. తెలుగు రాష్ట్రాల్లో... ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఎన్టీఆర్ వారసులు ఎవరూ రాజకీయాల్లోకి రాకపోయినా ఆయన వారసుడిగా చంద్రబాబు నాలుగుసార్లు అధికారంలోకి తెచ్చారు. అదే తన తండ్రి పేరు మీద అన్న తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ నెగ్గుకురాలేకపోయారు. ఇక కాంగ్రెస్ పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు పార్టీని అధికారంలోకి తేగలిగారు. ఆయన కుమారుడు జగన్ రెండుసార్లు ఓటమి పాలయి, ఒకసారి అధికారంలోకి తేగలిగారు. వైఎస్ కుమార్తె షర్మిల అయితే పార్టీ పెట్టడం, విలీనం చేయడం కూడా జరిగిపోయాయి. ఇక తాజాగా లోకేష్ కు కూడా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇవ్వాలని వినిపిస్తున్న డిమాండ్ కూడా సీనియర్ నేతలు చేస్తుండటంతో వారసుల సక్సెస్ రేటుపై చర్చ జరుగుతుంది. వారసులు ఎక్కువగా రాజకీయంగా విఫలమవుతున్నారన్నదే పొలిటికల్ ఫిగర్స్ చెబుతుండగా, సీనియర్ నేతలు మాత్రం అవేమీ పట్టించుకోకుండా ప్రాపకం కోసం ప్రయత్నిస్తున్నారు. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు..!

కరీంనగర్: రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కులగణన సర్వే ఆధారంగా జారీ చేయనున్నారు. అయితే కులగణనలో ఖచ్చితత్వం ఎంత? అన్న దానిపైనే ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇళ్లకు వచ్చి యజమానులు చెప్పిన వివరాల ఆధారంగానే నమోదు చేసుకుని సర్వే సిబ్బంది వెళ్లారు. అయితే ఇది ఖచ్చితమైన సమాచారం అనేది మాత్రం క్లారిటీ లేదు. కొందరు పొలాలు, ఆస్తులను దాచి ఉంచారన్న కామెంట్స్ కూడా వినిపించాయి. ప్రభుత్వ పథకాలు తమకు అందవన్న భయంతోనే ప్రజలు తమ ఆస్తుల విషయాన్ని బయటపెట్టలేదని కూడా వార్తలు వచ్చాయి. అదే సమయంలో సిబ్బంది కూడా తూతూమంత్రంగా చేసిన ఈ సర్వే ప్రాతిపదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తే ఎలా? అన్న ప్రశ్న కూడా తలెత్తుతుంది. కులగణన లో అనేక ప్రశ్నలు వేశారు. యాభైకి పైగా ప్రశ్నలకు సమాధానాలు రాబట్టడంలో సర్వే సిబ్బంది యాంత్రికంగానే వ్యవహరించారు. కనీసం వారి ఆదాయం గురించి కూడా ఆరా తీయలేదు. దీనివల్ల అనర్హులు ఎక్కువ మంది తెలుపు రంగు రేషన్ కార్డులు పొందే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. రేషన్ కార్డుల జారీకి కులగణన సర్వే ప్రాతిపదిక కాకూడదు. దానికి నిబంధనలు వేరుగా ఉంటాయి. ఆదాయ పరిమితితో పాటు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడానికి అనేక మార్గాలున్నాయి. ఇప్పుడు తెలంగాణ జరిగిన కులగణన వల్ల ఖచ్చితమైన సమాచారం వచ్చిందన్న నమ్మకం ఎవరికీ లేదు. మరి దాని ప్రాతిపదికన ఎలా రేషన్ కార్డులు మంజూరు చేస్తారన్న ప్రశ్నకు పాలకుల వద్ద సమాధానం లేదు.పాత రేషన్ కార్డులను కూడా తొలగించే ప్రసక్తి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈనెల 26 నుంచి తెలంగాణలో కొత్త రేషన్‌కార్డుల పంపిణీ జరగనుంది. రేషన్‌కార్డుల ఫైనల్ లిస్ట్ ను దాదాపు అధికారులు సిద్ధం చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. కొత్తగా ఆరున్నర లక్షల రేషన్‌కార్డులు ప్రభుత్వం జారీ చేసే అవకాశముందని కూడా చెబుతున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను కూడా గ్రామసభలో నిర్ధారించి రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని చెబుతున్నారు. రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కూడా ప్రకటన చేసింది. అయితే అర్హులైన వారికి మాత్రమే ఇవ్వాలని, అనవసరంగా ప్రజా ధనం దుర్వినియోగం చేసేలా కేవలం కులగణన సర్వేపై ఆధారప డవద్దన్న సూచనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రక్రియ సజావుగా సాగుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా అమలుచేస్తున్నామన్నారు. వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతుకు ఎకరానికి రూ.12,000, భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.12,000 ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.గ్రామసభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, ఇందులో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో రూపొందించకుండా, గ్రామసభల లోనే ఖరారు చేస్తామన్నారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడతామన్నారు. చెరువులు, అడవులను రక్షిస్తూ ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు.

# హెచ్‌సియు విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించండి

## - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

తెలంగాణ పత్రిక బ్యూరో,ఏప్రిల్ 7: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెచ్ సి యు టీచర్స్ అసోసియేషన్,సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నంకాకుండా పోలీస్ అధికారులకు తగుసూచనలు చేయవల సిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్ సెంట్రల్‌యూనివర్సిటీలోని 400ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థులు ఆందోళనలకు దిగిన విషయం తె



లిసిందే.ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. హెచ్‌సియు,కంచె గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులుచేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. హెచ్ సి యు కంచె గచ్చిబౌలి సమస్యపై తెలంగాణ ప్రభుత్వం,డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్ బాబు మంత్రులతో కమిటీ వేసింది

# పసుపు బోర్డు క్రెడిట్ వార్..?

నిజామాబాద్: తెలంగాణకు మోడీ సర్కార్ ఇచ్చిన కానుకగా.. పసుపు బోర్డు అంటూ బీజేపీ చేసిన ప్రచారపు ఆనందం కాసేపైనా నిలవలేదు. తాము లేఖ రాయడం వల్లే ఇదంతా జరిగినట్టుగా కాంగ్రెస్ మంత్రి తుమ్మల కామెంట్ చేయడంతో కాక చెలరేగింది. మంత్రి తుమ్మల కామెంట్‌పై ఎంపీ అరవింద్ బదులిస్తూ.. ఎడ్లబండి వెళ్తున్నప్పుడు తుమ్మల అనే ఈగ వాలి తానే చక్రాలను తిప్పుతున్నట్లు భావిస్తుందని ఎద్దేవా చేశారు. దీంతో తుమ్మల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం ఇదే అంశంపై స్పందించడంతో.. వ్యవహారం మరో మలుపు తీసుకుంది.కవితతో పాటు కేటీఆర్ సైతం సరిగ్గా ఇలాంటి అభిప్రాయమే వ్యక్తం చేయడంతో.. రఘునందన్ మరో కోణంలో ఈ అంశంపై స్పందించారు. ఏకంగా కవిత ఆరోగ్యంపై అనుచిత వ్యాఖ్యలు చేసి అడ్డంగా బుక్ అయ్యారు. పసుపుబోర్డును తాము స్వాగతిస్తున్నామనీ. అయితే ప్రారంభంపైనే తమకు తీవ్ర అభ్యంతరాలున్నాయన్నది కవిత వాదన. ఇదొక పార్టీ కార్యక్రమంలా నడిచిందని.తాము స్థానిక ప్రజా ప్రతినిధులమనీ.. మాకు ఆహ్వానాలు అందలేదనీ.. 2014 నుంచి 18 వరకూ పసుపుబోర్డు కోసం తాను పార్లమెంటు వేదికగా పోరాటం చేశాననీ.. పాలిటిక్స్ కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాక పోతే దిగుమతులు ఆపాలి. రూ. 15 వేల మద్దతు ధర పసుపు రైతులకు ఇవ్వాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెల్పూరులో ఉన్న 40 ఎకరాల స్పైసెస్ బోర్డు స్థలంలో పసుపు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు ఎమ్మెల్సీ కవిత.జక్రాన్ పల్లి దగ్గర ఎంపీ ధర్మపురి అరవింద్ ఎయిర్ పోర్టు తీసుకురావాలనీ,కంబోడియా మలేసియా లాంటి దేశాల నుంచి తక్కువ క్వాలిటీ పసుపు దిగుమతులు జరుగుతున్నాయనీ, ఇదే అంశంపై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను తాను రెండు సార్లు కలిశాననీ, బోర్డుతో పాటు మద్దతు ధర ఉంటే రైతులకు న్యాయం జరిగిందని గతం నుంచీ తాము ఇదే డిమాండ్ చేశామనీ అంటారు ఎమ్మెల్సీ కవిత.పసుపు బోర్డు వచ్చిన ఆనందంకన్నా.. ఈ నేతల పోరే తమను తీవ్రంగా బాధిస్తోందని వాపోతున్నారు పసుపు రైతులు. ఎవరు చేసినా రాష్ట్రాభివృద్ధికే చేయాలి కానీ.. ఈ పేరు కోసం పోరాటాలేంటి? ఆ సమయంలో అధికారంలో ఉన్నవారు.. తమ తమ రాజకీయ అవసరాల కోసం ఆయా.. పనులు చేయడం కూడా ఒక గొప్పేనా? అంటున్నారు. ఈ మాటలను విన్న సామాన్యులు.

# జీరో సైజ్ ...మోసాలు... ఇంతింత కాదయా..?

హైదరాబాద్: అనుష్క నటించిన జీరో సైజ్ సినిమా చూసే ఉంటారు. కాస్త బొద్దుగా ఉండే అనుష్క.. స్లిమ్ గా మారిపోవాలని ఓ క్లినిక్ లో చేరిపోతుంది. అక్కడ తనలాగే వందల మంది కనిపిస్తారు. క్రమంగా.. రోజులు గడిచే కొద్దీ అసలు విషయం బోధపడుతుంది. అదంతా ఓ వ్యాపారమని.. వారి ఆశలు, మరొకరికి వ్యాపార అవసరాలని గుర్తిస్తుంది. అనైతిక పద్ధతుల్లో, సరైన శాస్త్రీయ ప్రమాణాలు పాటించకుండానే బరువు తగ్గించే టిప్స్ అంటూ..వినియోగదారుల్ని మోసం చేస్తున్నట్లు గుర్తించి.. పోరాడుతుంది. సరిగా అలాంటి ఘటనే హైదరాబాద్ లో చోటు చేసుకుంది.కాస్తా బరువు పెరిగితే చాలా అమ్మాయిలు తెగ బాధపడిపోతుంటారు. అందమంతా కోల్పోయినట్లు దిగాలు చెందుతారు. ఎవరో ఏదో అనుకుంటారనే అనుమానంతో బరువు తగ్గేందుకు శతవిధాల ప్రయత్నిస్తుంటారు. అలాంటి వాళ్లే టార్గెట్ గా అనేక సంస్థలు పుట్టుకొచ్చాయి. మోసపోయే వాళ్లు ఉన్నంత కాలం.. మోసం చేసే వాళ్లు ఉంటారు అన్నట్లుగా ఇదో వ్యాపారంగా మారిపోయింది. ఉన్నఫళంగా బరువు తగ్గిపోవాలని కోరుకునే వాళ్ల ఆశలకు అంతు లేనప్పుడు.. వారికి మంచి మాటలతో లక్షలు, కోట్లు పోగుసుకునే వాళ్లూ ఉంటూనే ఉంటారు. ఇలాంటి ఓ సంస్థకు రాష్ట్ర వినియోగదారుల కమిషన్ షాక్ ఇచ్చింది. వైద్యుల సలహా లేకుండా, నిపుణుల పర్యవేక్షణ లేకుండా ఊబకాయం, శరీరంలోని అధిక కొవ్వును తగ్గిస్తామనే క్లినిక్ లపై నివేదిక సమర్పించాలంటూ.. హైదరాబాద్ డీఎంఅహెచ్‌వో, వైద్య విధాన పరిషత్ లకు ఆదేశాలు జారీ చేసింది. బరువు తగ్గిస్తామని చెప్పి.. భారీగా డబ్బులు కట్టించుకున్న ఓ సంస్థ నుంచి తిరిగి వడ్డీతో సహా తిరిగి వసూలు చేసింది.సంగారెడ్డికి చెందిన ఓ యువతి అధిక బరువు తగ్గించుకునేందుకు హైదరాబాద్, హఫీజ్‌పేటలోని కలర్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ అనే క్లీనిక్ ను సంప్రదించింది. 2022లో కలర్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మియాపూర్ బ్రాంచిలో చేరి రూ.1.05 లక్షలు ఫీజుగా చెల్లించారు. కానీ..అక్కడ అనుకున్న మేర ఫలితాలు రాకపోవడం, సరైన వైద్య సహాయం లేకుండానే చికిత్స అందిస్తుండడంతో.. ఆ యువతి తనకు అందిస్తున్న కోర్సు నుంచి బయటకు వచ్చేసింది.
తాను చెల్లించిన డబ్బుల్ని తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేసింది. సదరు సంస్థ నిరాకరించడంతో.. సంగారెడ్డిలోని జిల్లా వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించింది ఆయువతి. బరువు తగ్గిస్తామని చెప్పి తనను మోసం చేశారని, అధికంగా డబ్బులు వసూలు చేసి మోసం చేసారంటూ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారించిన జిల్లా వినియోగదారుల కమిషన్? ఫిర్యాదుదారుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. యువతి చెల్లించిన ఫీజు తిరిగి చెల్లించాలని సూచించింది. ఈ తీర్పును వ్యతిరేకించిన కలర్స్.. రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ను సంప్రదించారు.ఈ కేసు వివరాల్ని పరిశీలించిన రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఇన్‌ఛార్జి అధ్యక్షురాలు మీనా రామనాథన్, సభ్యులు వి.వి.శేషుబాబులతో కూడిన ధర్మాసనం.. క్లినిక్ కు వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది. నిబంధనలకు విరుద్ధంగా యువతి నుంచి డబ్బులు వసూలు చేయడంతో పాటు బరువు తగ్గిస్తామని మోసం చేసినట్లు గుర్తించింది. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం కింద సదరు సంస్థ రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పటికీ.. బరువు తగ్గించే అంశం అందులో లేదని గుర్తు చేసింది. కేవలం..
ఫిజియోథెరపీ, చర్మ రక్షణకు సంబంధించిన అనుమతి మాత్రమే ఉందని తెలిపింది. అలాంటప్పుడు.. ప్రభుత్వ అనుమతి లేకుండా, వైద్యుల పర్యవేక్షణ లేకుండా.. యువత నుంచి డబ్బులు ఎలా స్వీకరించారని, అలాంటి సర్వీసులు ఎందుకు అందిస్తున్నారంటూ మండిపడింది. సరైన ధ్రువపత్రాలు లేకుండా ఇలాంటి సంస్థలను నిర్వహించడం సేవా లోపమంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఎలాంటి అనుమతులు, సర్టిఫికెట్, లైసెన్స్ లేకుండా బరువు తగ్గిస్తామని హామీ ఇచ్చిన సంస్థకు జలక్ ఇచ్చింది.
యువతికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమైనందుకు యువతి చెల్లించిన రూ.1.05 లక్షలకు 9% వడ్డీని జత చేసి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. దాంతో పాటు యువతి మానసిక వేదనకు కారణమయ్యారంటూ ఆరోపిస్తూ యువతికి పరిహారం కింద రూ.50 వేలు, కోర్టు ఖర్చులకు మరో రూ.5 వేలు చెల్లించాలంటూ తీర్పు వెలువరించింది. దాంతో పాటే.. రాష్ట్రంలోని ఇలాంటి ఇతర సంస్థలపై చర్యలకు సిద్ధమైన రాష్ట్ర వినియోగదారుల కమిషన్.. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా పుట్టుకొస్తున్న క్లినిక్‌ల పై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని హైదరాబాద్ డీఎంఅహెచ్‌వో, వైద్య విధాన పరిషత్ లకు ఆదేశాలు జారీ చేసింది. ఇలాంటి సంస్థల కార్యకలాపాలపై మార్చి 17లోగా పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలంటూ ఆదేశించింది.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నల్లబెల్లి ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండాల నరసయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఈరోజు జరిగిన వారి యొక్క అంతిమయాత్రలో పాల్గొని వారి భౌతిక కాయానికి నివాళు లర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, మరియు ఇతర నాయకులు, పాల్గొన్నారు..

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్



మెదక్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 07:(తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని ఎం.డీ.జూబునిస్సా అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ధరకాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?15000/బిపదిహేను వేల రూపాయలుగల చెక్కును నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే సునితారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా సునితారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా నష్ట పోయిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ కొండంత అండగా నిలుస్తాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ సత్యం గౌడ్ ప్రసాద్,షేక్ హుస్సేన్ మొహమ్మద్, రాకేష్ గౌడ్ ,హైమద్ సలీం,సద్దాం,ఇర్ఫాన్, సమీర్ ,సాకేత్ ,తదితరులు ఉన్నారు..

## ముచ్చర్ల - నస్తిపూర్ రోడ్డు మంజూరుకై రాజిరెడ్డి కి వినతి



మెదక్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) : హత్నూర మండలంలోని ముచ్చర్ల – నస్తిపూర్ గ్రామాలను కలిపే కిలోమీటరు దూరం రోడ్డు మంజూరు చేయించాలని ముచ్చర్ల గ్రామస్తులు సోమవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి వారి క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే రెండు గ్రామాల సత్సంబంధాలు బాగుండటంతో పాటు ప్రాచీన కాలం నుంచి వెలిసిన శ్రీ శీతలా దేవి ( శ్రీ నల్లపోచమ్మ తల్లి)దేవాలయానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యం కానున్నదని, ఒకరైతు తన పొలానికి ఆనుకుని బండ్ల బాటను చెడగొట్టి దారికి అభ్యంతరం చెపుతున్నాడని ఆయనతో చెప్పుకున్నారు. ఈ విషయమై సమగ్రవిచారణ జరిపించి రోడ్డు మంజూరుకు కృషి చేస్తామని రాజిరెడ్డి హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కల ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు, మాజీ సర్పంచ్ బి. అనితా యాదగిరి, గ్రామ పెద్దలు తాల్క శంకరయ్య, రామక్రిష్ణ,సుధాకర్, చాకలి రాజు,మీనంపల్లి సదానందం, సురేష్,మహేందర్,తుడం నర్సింలు, నరేందర్, వడ్డే లక్ష్మణ్, శేఖర్, హన్మంతు, సయ్యద్ ఖదీర్ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగనా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కుకునూరుపల్లి, ఏప్రిల్ 07,(తెలంగాణ పత్రిక): రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాబు, జై భీమ్ ,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుకునూర్ పల్లి మండలం లకుడారం గ్రామంలో పాదయాత్ర చేపట్టారు. ఈసందర్భంగా బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య, కుకునూర్ పల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవుడి పేరుతో బిజెపి పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తివేయాలని ప్రయత్నం చేస్తుందని, అందరికీ సమాన హక్కులు పొందాలని ఉద్దేశంతో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మార్చాలని ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రజలందరూ ఏకమై పోరాటం చేయడానికి సిద్ధం కావాలన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, అండాలమ్మ, రాము, స్వామి, బాబు కర్ణాకర్, సర్వేయ్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పూజ్య మహాత్ముడిని చంపిన గాడ్సే వారసులు బిజెపి నేతలు

### - రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దుష్టులు ఆర్ఎస్ఎస్ శ్రేణులు- డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 07,(తెలంగాణ పత్రిక):పూజ్య మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులు బిజెపి నేతలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ లో భాగంగా సోమవారం వర్గల్ లో పాదయాత్ర చేపట్టి ప్రజలను చైతన్యం చేసిన సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతంతో కలిసి ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్న మోడీ అధికారం కోసం ఎ%శీ%తకైనా తెగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును కార్పొరేట్ గద్దెలకు కట్టబెడుతున్నట్లు ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఆరెస్సెస్ పత్రిక ఆర్గనైజర్ లో రాజ్యాంగంపై అవమానకర రీతిలో ప్రచురించడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే ఆర్గనైజర్ పత్రికలో రాజ్యాంగం " భారతీయం కాదు" అని ప్రచురించడం దురదృష్టకరం కాదా, దేశం గర్వించదగ్గ మేధావులు పూజ్య మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వారసత్వంపై ప్రతినిత్యం బీజేపీ దాడి చేస్తోందని తెలిపారు. కరెన్సీ నోట్లపై "గాంధీ" చిత్రాన్ని తొలగించేందుకు కూడా బిజెపి వెనుకాడని, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అవమానించడం మోడీకి ఆనవాయితీగా మారిందని చెప్పారు. మహిళల హక్కులపై అంబేద్కర్ మాట్లాడగా, ఆయన దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఘన చరిత్ర ఆరెస్సెస్ దని అన్నారు. స్వాతంత్ర్య ఉ



ద్యమంలో బీజేపీ నేతలు ఎక్కడ దాక్కున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న బిజెపి సర్కార్ నిరుద్యోగ సమస్యను సైతం నిర్మూలించ లేకపోయిందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ ఆంక్షా రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

### - కాంగ్రెస్ పార్టీ గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాను ఆచరిస్తుంది- బీజేపీ గాడ్సే సిద్ధాంతాలను నమ్ముకొని పాలన చేస్తుంది- మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 07,(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలను పాటిస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు ఆరు 18 వార్డులలో సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవుడి పేరుతో బిజెపి పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల రిజర్వేషన్లు ఎత్తివేయాలని ప్రయత్నం చేస్తుందని, అందరికీ సమాన హక్కులు పొందాలని ఉద్దేశంతో బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మార్చాలని ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రజలందరూ ఏకమై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, గజ్వేల్– ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నక్క రేగొండ , సయ్యద్ మతిన్, గుంటుకు శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, అజ్గర్, మహంకాళి చంద్రయ్య, భాగముల మల్లేశం, అంతోన్ రెడ్డి, మన్నె అరుణ్ కుమార్, బడే సత్యనారాయణ, నర్సింలు ,బడే రవి, ముత్యాలు, పూజారి శ్రావణ్ కుమార్, పోచమ్మలో ముత్యాలు, , కనకయ్య, గాడిపల్లి శ్రీనివాస్,జంగం రమేష్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమైన నిర్ణయం

### దళితులతో కలిసి వారి ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన షబ్బీర్ అలీ

కామారెడ్డి, ఏప్రిల్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా సొంత గ్రామమైన మాచారెడ్డి గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి హాజరై, అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసి దళితులతో సహపంక్తి భోజనం చేసిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని షబ్బీర్ అలీ అన్నారు ఈరోజు నేను పుట్టిన గ్రామంలో దళితుని ఇంట్లో అన్నం తింటుంటే నా సొంతింట్లో తిన్నట్టు అనిపిస్తుంది. సన్నబియ్యం పంపిణీతో పేదవాడి కుటుంబం ఆనందంతో పెద్దోలు తినే%అ% బియ్యం పేదోలు తింటున్నారు. రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ పథకం పేద ప్రజల కడుపు నింపడానికే 80 శాతానికి పైగా బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనారిటీ నిరుపేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని సూచించారు. సన్నబియ్యం సరఫరాలో ఎలాంటి అవకతవకలు జరగనివ్వొద్దు. గోదాముల నుంచి బియ్యం రవాణా, రేషన్ షాపుల నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడంలో ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేయాలి అని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి ఏమైనా ఫిర్యాదులుంటే పరిష్కరిం



చాలి. ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరేలా చర్యలు తీసుకోవాలి. డీలర్లుగానీ, అధికారులు గానీ ఏమైనా అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. కోట్లు పెట్టి దొడ్డు బియ్యం పంపిణీ చేసిన అది పక్కదారి పట్టింది. ఇప్పుడు రూ.13వేల కోట్లు వెచ్చించి 30 లక్షల టన్నుల సన్న బియ్యాన్ని పేదలకు అందిస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సభ్యుల నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, అర్హులైన పేదలందరినీ లబ్ధిదారులుగా నమోదు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదునపు కలెక్టర్ విక్టర్ . ఆర్డీవో. ఎమ్మార్వో ఎంపీడీవో. అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచారెడ్డి లో మార్కెట్ కమిటీ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి , ఏప్రిల్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా మాచారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని, పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలనిహొఅన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బం దులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. రైతులకు గన్ని సంచుల కొ రత, ఇతరత్రా సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తుంది అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతుల ప్రయోనం కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలి..

మెదక్ జిల్లా ప్రతినిధి:: ఏప్రిల్ 7,, (తెలంగాణ పత్రిక): . కలెక్టర్ రాహుల్ రాజ్ టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆదేశించారు... సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలతో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాసం పై అదనపు కలెక్టర్ నగేష్ కలిసి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ ప్రక్రియలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు..

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మందికి ? 7,700/- వేల రూపాయల జరిమానా

### - ట్రాఫిక్ సీఐ మురళి




గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 07,(తెలంగాణ పత్రిక):మద్యం సేవించి వాహనాలు నడిపిన 14మందికి 7,700/రూపాయలు జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 14మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా, విచారణ చేసి 7700/రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందనీ ట్రాఫిక్ సీఐ మురళి పేర్కొన్నారు.

## జిల్లా బిసి సంఘాల ప్రతినిధులతో సమావేశమైన జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఏప్రిల్ 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అధ్యక్షతన జిల్లాలో గల బి.సి.సంఘాల నాయకులు , ఎస్సీ వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిదులు తో మహాత్మ జ్యోతి భాయ్ పూలే 199 వ జయంతి మహోత్సవ ఏర్పాటుకు సంబంధించి సన్నాహక సమావేశం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం హాల్, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగినది . ఈ సమావేశంలో జయంతి ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలు, ఏర్పాట్లు, అధికారిక సమన్వయం, అలాగే బి . సి సంఘాల భాగస్వామ్యం తదితర అంశాలపై చర్చించడం జరిగినది . కావున, జిల్లాలోని అన్ని బి . సి సంఘాల నాయకులు, ఎస్సీ మరియు వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిదులు జయంతి మహోత్సవాల కు హాజరై ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించగలరు అని ఈ పత్రిక ప్రకటన ద్వారా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్, కామారెడ్డి తెలియజేశారు .

## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి , ఏప్రిల్ 7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (73) ఫిర్యాదులు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో చందర్, ఆర్డీఓ వీణ, పలు శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# లస్మక్కపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు..

**- కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 7 వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో సోమవారం గ్రామ అభివృద్ధిలో భాగంగా, ప్రభుత్వ సిసి రోడ్ నిర్మాణం స్మశాన వాటిక వరకు, గ్రామ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సిసి రోడ్డు పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథి డెవలపర్స్ అధినేత, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు నల్ల కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల



ఎల్లారెడ్డి, నాయకులు దాసారపు లక్ష్మణ్,యువ నాయకులు సతీష్ యాదవ్, విద్యాసాగర్, శ్రవణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ కి ఉద్యోగుల యూనియన్ చే ఘన సన్మానం





వేములవాడ,ఏప్రిల్,7, తెలంగాణ పత్రిక. రాజన్న ఆలయంలో శ్రీ రామనవమి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా పూర్తి అయిన సందర్భంగా ఈరోజు ఆలయ ఉద్యోగుల యూనియన్ తరుపున ఆలయ ఈఓ కె వినోద్ కి శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ లు శ్రీమతి జయకుమారి,శ్రవణ్ కుమార్,అశోక్,పర్యవేక్షకులు వరి నరసయ్య,శ్రీకాంత్,సీనియర్ అసిస్టెంట్ లు పురాణం వంశీ బొడుసు మహేష్ ,లత దేవి,మమత లతో పాటుగా ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు,చంద్రగిరి శరత్ ,గోపన్నగారి రఘు, గౌతమ్ ,కూరగాయల శ్రీనివాస్ మరియు సుశీల్ ,పెంట శ్రీనివాస్ ,తదిరులుపాల్గొన్నారు.

# రెడ్డిపల్లిలో అలరించిన అంగన్వాడి పిల్లల ప్రీస్కూల్ వేళ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 7 వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ -1లో సోమవారం ప్రీస్కూల్ మేళ ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పద్మ, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్ఎం పద్మ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లలకు వరాలుగా మారాయి. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు పాలు, బాలామృతం, గుడ్లు, కురుకురేలు, సంపూర్ణ పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని అందిస్తూ, మహిళల ఆరోగ్యం పట్ల, చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతూ, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఆరోగ్యానికి తగినట్లుగా సలహాలు సూచనలు చేస్తూ, మహిళలలో రక్తహీనత ఎక్కువగా వేధిస్తుందని, ఆకుకూరలు, గుడ్లు, పాలు, ఏ విటమిన్ లభించే క్యారెట్ వంటి ఆహార పదార్థాలను మహిళలు ఎక్కువ తీసుకోవాలని అన్నారు. సంపూర్ణ ఆరోగ్యమే, మనందరి బాధ్యత అని, అంగన్వాడి



కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలని అన్నారు. అనంతరం పిల్లలకు అసెస్మెంట్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు, లబ్ధిదారులు, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి లో బిజెపి జెండాను ఆవిష్కరించిన భూత్ అధ్యక్షులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 7. వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని 101,102, బూత్ అధ్యక్షులు జాన అరవింద్, దాసరపు ఓదెలు ఆధ్వర్యంలో బిజెపి జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు తిప్పని సమ్మయ్య, ఊడుత కుమార్, దండ హరీష్ రెడ్డి, పంజాల సది, రాపర్తి సతీష్, కొలిశెట్టి మొండయ్య, రాపర్తి శ్రీను, పైడిపల్లి శ్రీనివాస్, తోట సంపత్, కార్పాకల శ్రీకాంత్, రాపర్తి అనిల్, సిద్ధి రాజ్ కుమార్, రాపర్తి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర





**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశానుసారం పాదయాత్ర.**

హుజరాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రికసోమవారం రోజు ఏఐసీసీ మరియు టీపీసీసీ అధ్యక్షుల పిలుపుమేరకుహుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లో భాగంగా 17. 18. 19 .20 వార్డులలో పాదయాత్ర చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి మరియు కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు పిసిసి మెంబర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి,జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య, బొంగుని వీరయ్య గౌడ్, దేశిని సదానందం, దిడ్డి రాము, రావికంటి రాజు, శ్రీహరి, పిట్టల రమేష్ ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మరియు వార్డు అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర అనుబంధ సంఘాలు పాల్గొన్నాయి.

# ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- అంగన్వాడి కేంద్రాల్లో చదివే విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ప్రారంభం**
**- ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో తనిఖీ**

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07 అంగన్వాడి కేంద్రాల్లో చదివే ప్రతి చిన్నారికి కంటి వైద్య పరీక్షలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బ్లైండ్ నెస్ ప్రివెన్షన్ వీక్ అంధత్వ నివారణ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని 06 నెలల నుంచి 06 ఏండ్లలోపు పిల్లలందరికీ కంటి వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని తంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లో సోమవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు ప్రణాళిక ప్రకారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఏమైనా లోపాలు గుర్తించిన పిల్లలకు మందులు అందజేయాలని సూచించారు. ఎక్కువ ఇబ్బంది పడే విద్యార్థులకు ప్రభుత్వ దవాఖానల్లో వైద్యం అందించాలని తెలిపారు. రిజిస్టర్ల పరిశీలనతంగళ్లపల్లి మండలంలోని బస్వాపూర్ లోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్







ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, పాఠాలు బోధిస్తున్న తీరు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా వైద్యాధికారి రజిత, వైద్యులు నయీమాజహా, సంపత్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్‌కు ఘన సన్మానం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 07. చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్నం శంకర్ జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించగా మిత్ర బృందం ఘనంగా సన్మా నించారు. ఎంతో కష్టపడి చదివి ఈ ఉద్యోగం సాదించడం పట్ల కుటుంబ సభ్యులు, మిత్రబృందం ఆనందాన్ని వ్యక్తం చేసారు. తను ఈ ఉద్యోగం సాధించడానికి అన్నదమ్ముల సహకారం,కుటుంబ సభ్యుల ప్రోద్భలంతో నే ఈ విజయం సాధ్యమైందని ఎన్నం శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దండె సత్యానందం, చేపూరి సత్య నారాయణ, ఎన్నం మునిందర్, కత్తి రమేష్, దండే లింగన్న, దండెక్రిష్ణ, దండే రాజశేఖర్, బత్తిని ప్రశాంత్, పొన్నం శ్రీనివాస్, గుర్రం సమర్ రెడ్డి, ఓల్లాల హరీష్, అనుమాండ్ల సత్యం, మంచికట్ల మల్లేశ్, కాసనగొట్టు సంతోష్,



గుండేటి శివశంకర్, పిట్టల కిరణ్, ఎన్నం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

గొల్లపల్లి ఎప్రిల్ 07(తెలంగాణ పత్రిక)సైద్ధాంతిక నిబద్ధతతో క్రియాశీల రాజకీయాలు నెరుపుతూ ప్రజల మన్ననలు పొంది ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని ధర్మపురి నియోజకవర్గ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం పేర్కొన్నార గొల్లపల్లి మండలం చిలువ్వ కోడూర్ గ్రామంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ కొక్కు లక్ష్మణ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కస్తూరి సత్యం మాట్లాడుతూ గత 45 సంవత్సరాల క్రితం 1980 ఏప్రిల్ 6 వ తారీఖున దేశ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ అంత్యోదయ సిద్ధాంత ప్రాతిపదికన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అవినీతి రహిత పారదర్శకత పాలనతోదేశాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు నాడు దివంగత ప్రధాని శ్రీమాన్ అటల్ బిహారి వాజ్ పాయ్ గారు సుపరి పాలనకు బాటలు వేస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు వికసిత్ భారత్ లక్ష్యంగా కృషి చేస్తుందని చెప్పారు రాబోవు రోజుల్లో యువత మహిళల మద్దతుతో



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మెరుగైన ఫలితాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు భీమ మహేష్ పార్టీ కార్యదర్శిలు సాయిని రాజు సంకటి గంగారాజం శక్తి కేంద్రం ఇన్చార్జీలు రాఘవరెడ్డి ఎలేటి లింగారెడ్డి సాంబారి శ్రీనివాస్ దూస ప్రశాంత్ పార్టీ సీనియర్ నాయకులు పాదం మహేష్ పటేల్ గద్దె పోశయ్య ఉప్పుమల్ల సత్యం మోర పెళ్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





వేములవాడ,ఏప్రిల్,7, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ముందుగా భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ హకీమ్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటేరియట్ లో షాడో సీఎం ,కమాండ్ కంట్రోల్ లో డమ్మీ సీఎం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్-7 రేవంత్ తోక కత్తిరించిన రాహుల్ గాంధీ సర్కారుపై పెత్తనం మీనాక్షి నటరాజన్ చేతికిఏఐసీసీ పెద్దల దృష్టిలో సీఎం రేవంత్ బీజేపీ కోవర్ట్ తెలంగాణ ఆత్మ గౌరవం డిల్లీ పెద్దలకు తాకట్టు సీఎం పోస్ట్ కాపాడు కునేందుకే బడే బాయ్ తో చోటే బాయ్ దోస్తీమోడీతో రేవంత్ డీల్, తెలంగాణ యూనివర్సిటీ భూముల సేల్విద్యార్థి లోకం రేవంత్ సర్కారు పై తిరగబడాలిరేవంత్ కు రక్షణ కవచంగా కిషన్ రెడ్డి, బండి సంజయ్, అరవింద్ త్రయంప్రజల్లో కాంగ్రెస్ కు ఓటేసి తప్పు చేశామన్న బాధ ఇంటి పార్టీ బీఆర్ఎస్ ను ఓడించి పొరబాటు చేసామన్నది ప్రజాభిప్రాయం మళ్లీ కారు రావాలి, సార్ కావాలి, కేసీఆర్ సర్కారు రావాలని నినదిస్తున్న పల్లెలు రేవంత్ రెడ్డి అంటేనే అబద్దాల డంపు, అవినీతి కంపుకాంగ్రెస్ పాలనంటేనే ఆగమాగంపథకాల అమలుకు ఎగనామంసంక్షేమ పథకాలు కిల్ ..సంక్షోభం ఫుల్ఇది ప్రజాపాలన కాదు, దుష్ట పాలనకాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ధ్వజం బీఆర్ఎస్ లోకి భారీగా చేరికలు సర్కారు పెత్తనంచెలాయిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సెక్రటేరియట్ లో షాడో సీఎం గా సమీక్షలు చేస్తుంటే డమ్మీ సీఎంగా మారిన రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గోళ్ళు గిల్లుకుంటున్నారని బీ ఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. నిజామాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ ల సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. జీవన్ రెడ్డి, బిగాల గణేష్ లు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజ్యాంగేతర శక్తుల ప్రమేయం పెరిగిందన్నారుఏఐసీసీ పెద్దల దృష్టిలో సీఎం రేవంత్ బీజేపీ కోవర్ట్ అని, రాహుల్ గాంధీ నమ్మడం లేదని, అందుకే రేవంత్ తోక కత్తిరించి పక్కనబెట్టారని



ఆయన అన్నారు. రేవంత్ ను అదుపుచేయడానికి రాహుల్ దూతగా వచ్చిన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్మీనాక్షి నటరాజన్ ఏ హోదాలో సచివాలయంలోకి అడుగుపెట్టారని జీవన్ రెడ్డి నిలదీశారు. గాంధీ భవన్ లో సమీక్షలు పెట్టాల్సిన మీనాక్షి నటరాజన్ సచివాలయంలో , సచివాలయంలో సమీక్షలు పెట్టాల్సిన సీఎం రేవంత్ రెడ్డి. కమాండ్ కంట్రోల్ లో సమీక్షలు చేస్తుండడం వింతగా ఉందన్నారు.తెలంగాణ ఆత్మ గౌరవాన్ని డిల్లీ పెద్దలకు తాకట్టు పెట్టిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. సీఎం పోస్ట్ కాపాడు కునేందుకే బడే బాయ్ తో చోటే బాయ్ దోస్తీ కట్టారని,మోడీతో రేవంత్ డీల్ చేసుకొని తెలంగాణ యూనివర్సిటీల భూములను సేల్ కు పెట్టారని జీవన్ రెడ్డి ఆరోపించారు.కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అరవింద్ త్రయం రేవంత్ కు రక్షణ కవచంగా నిలుస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు."తెలంగాణకాంగ్రెస్ కు ఓటేసినందుకు జనం బాధ పడుతున్నరు.ఇంటి పార్టీ బీఆర్ఎస్ ను ఓడించి తప్పు చేసామన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.ప్రతీ పల్లే మళ్లీ కారు రావాలి, సార్ కావాలి, కేసీఆర్ సర్కారు రావాలని కోరుకుంటున్నది. ఫలితంగారాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ లోకి వరదల వలస కొనసాగుతోంది.రేవంత రెడ్డి అంటేనే అబద్దాల దంపు, అవినీతి కంపు.కాంగ్రెస్ పాలనంటేనే ఆగమాగం. ఎన్నికల హామీలలో దాదాపు అన్నిటికి ఎగనామం పెట్టారు. అరకొర పథకాలు సగం సగం అమలవుతున్నాయిరైతు రుణమాఫీ, రైతు భరోసా సగంసగం అమలు చేసి మహాలక్ష్మి పథకానికి, కళ్యాణ లక్ష్మీ, తులం బంగారానికి ఎగనామం పెట్టారుమహిళల ఉచిత ప్రయాణ బస్ మధ్యలోనే మిస్ అవుతోంది.సంక్షేమ పథకాలు కిల్ ..సంక్షోభం ఫుల్.ఇందిరమ్మ రాజ్యమంటేనే హామీల అమలుకు సమాధి. అవినీతి, అక్రమాల కు పునాది" అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోతన పాలనకు రెఫరెండం నాకు ఓటు వేయండి అని అడిగిన రేవంత్ రెడ్డిని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడగొట్టారన్నారు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బడే భాయ్ కోసం చోటే భాయ్ తోఫా ఇచ్చాడ న్నారు. అమ్ముడు పోవడం రేవంత్ రెడ్డికి అలవాట న్నారు.కేసీఆర్ అంటే ఒక నమ్మకం, మోడీ, రేవంత్ రెడ్డి అంటే అమ్మకం. బడే బాయ్, చోటే బాయ్ అమ్మకాలలో పోటీ పడుతున్నారు.బడేబాయ్ మోడీ పోర్టులు, ఎయిర్ పోర్టులు అమ్ముతుండుఇక్కడ చోటే బాయ్ రేవంత్ రెడ్డి యూనివర్సిటీల భూములు అమ్ముతుండు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్ముకోనిస్తే రేవంత్ కు పట్టపగ్గాలుండవుఅన్ని యూని వర్సిటీల భూముల అమ్మకాలు అయ్యాక రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కళాశాలల భూములు అమ్మాలని కుట్ర చేస్తుండు.నాకు తెలిసిన సమాచారం ప్రకారం ఇప్పటికే నిజామాబాద్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లో గల కాలేజీల పరిధిలో ఎన్ని భూములు న్నాయన్న అంశంపై కూడా అధ్యయనం చేయించినట్టు తెలిసింది. అన్ని వర్గాల ప్రజలను ముంచినట్టే విద్యార్థుల నోటిలో కూడా మట్టి కొట్టడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తుండు.సెంట్రల్ యూనివర్సిటీ భూములను ఎవరైనా కొంటె బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తిరిగి స్వాధీనం చేసుకుంటామని కేటీఆర్ చేసిన ప్రకటన కాంగ్రెస్ నాయకులకు వణుకు పుట్టిస్తోందిరాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం రేవంత్ రెడ్డి భూముల అమ్మకాలపై తిరగబడాలి' అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్,మాజీ నుడ ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, జగత్ రెడ్డి,నవీద్ ఇక్బాల్ మతిన్,ఇమ్రాన్ శేహజాద్ సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ముట్టడించిన గ్రామస్తులు ఏర్గట్ల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 తాళ్లరాంపూర్ గ్రామస్తులుఏర్గట్ల పోలీస్ స్టేషన్ ను సోమవారంముట్టడించారు. శీరామనవమి రోజున తమనువీడీసీ సభ్యులు రామాలయం నుంచిబహిష్కరించారని గ్రామాభివృద్ధి కమిటీపై గౌడకులస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే గౌడ కులస్తుల ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసులు నమోదు చేశారని ఆగ్రహంవ్యక్తం చేస్తూ మహిళలతోపాటు గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్టేషన్ ను ముట్టించారు. కేసునమోదు చేస్తే అందరిపై చేయాలని అన్నారు.. సమాచారం అందుకున్న భీమ్ గల్ సీఐ పొన్నం సత్యనారాయణగౌడ్ వెంటనే చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, సిబ్బందిని ఏర్గట్లను పంపించారు. ఏర్గట్ల ఎస్సై రాము కమ్మర్ పల్లి ఎస్సై అనిల్ రెడ్డి మోర్తాడ్ ఎస్సై విక్రమ్ ఏర్గట్ల గ్రామస్తులతో మాట్లాడి శాంతింపజేశారు.

## నగరంలో బాలిక కిడ్నాప్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 రోడ్డు పక్కన తల్లితోపాటు నిద్రిస్తున్న బాలికను దుండగుడు కిడ్నాప్ చేశాడు. ఈ ఘటన నిజామాబాద్ నగరంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నగరంలోని నాగారం ప్రాంతానికి చెందిన శిరీష తన మూడేళ్ల కూతురు రమ్యతో రోడ్డు పక్కన నిద్రిస్తుండగా దుండగుడు పాపను ఎత్తుకెళ్లాడు. కొద్ది సేపటి తరువాత మెలుకవ వచ్చిన శిరీష పక్కన కూతురు లేకపోవడంతో ఆందోళన గురైంది. వెంటనే ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 నిజామాబాదులో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మూడో టౌన్ ఎస్ఐ హరిబాబు తెలిపారు. సోమవారం దుబ్బ రోడ్డు కృష్ణ మందిర్ ప్రాంతంలో ఎస్ఐ దాడి చేసి బీహార్ కు చెందిన పునీత్ కుమార్ అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అతని నుంచి 55 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు పోలీసులు వివరించారు. నిందితుడు బీహార్ నుంచి గంజాయి తీసుకొచ్చి నగరంలోని పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

# నిజామాబాద్ అర్బన్ బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 7:నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో బారీ చేరికలు జరిగాయి. నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ 12, 30, 31 నుంచి భారీ మైనార్టీ యువత గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్ రెడ్డి సాదరంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ ...మహ్మద్ ఇర్ఫాన్, అబ్దుల్ మాజీద్, జైను, నయీం, అలీం, షారూఖ్ నేతృత్వంలో భారీగా చేరికలు జరిగాయి. చాలా సంతోషంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేదు. అయినప్పటికీ చేరుతామని మైనార్టీ యువత పెద్ద ఎత్తున ముందుకు రావడం ఆనంద దాయకంగా ఉంది. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేదు. ఎవరైనా ఆశ పడితే, సంపాదించుకోవాలంటే అధికార పార్టీ కాంగ్రెస్ లోకి వెళ్తారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏమీ చేస్తలేదని ప్రజలంతా గ్రహించారు. పేదల ప్రభుత్వంగా బీఆర్ఎస్ కు గుర్తింపు ఉంది. మా పాలనలో కేసీఆర్ కిట్, షాదీ ముబారక్, ఆసరగా ఫించన్లు అనేక పథకాలను అమలు చేశాము. ఇలా పేదల కోసం ఆలోచించిన వ్యక్తి కేసీఆర్. మా హయాంలో నిజామాబాద్ అర్బన్ లో గల్లీ గల్లీలో చమ్కా దియే. ఇప్పుడు నిజామాబాద్ హాలత్ మొత్తం ఖరాబ్ అయ్యింది. ఇప్పుడున్న ఎమ్మెల్యే ఒక్క చెట్టు పెట్టలేదు. పెట్టిన చెట్టుకు నీళ్లు పోస్తలేదు. స్తంభాలకు విద్యుత్ వెలిగిస్తే అదే ఇప్పుడు పెద్ద ముచ్చట. నిజామాబాద్ మా హయాంలో మెరిసింది. కానిప్పుడు చీకట్లోలో గుడ్డిగా కనిపిస్తుంది. ఆ మెరుపుల ఇప్పుడు లేవు. రాత్రి పూట సిటీని చూస్తే ఒక్క లైట్ వెలుగుతలేదు. అందుకే ఇదంతా చూసి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చారు. వచ్చే కాలమంతా బీఆర్ఎస్ పార్టీదే. సీఎం అయ్యేది కేసీఆర్ మాత్రమే. కొద్ది కాలం తర్వాత 10 ఏళ్లలో ఎవరికైనా వ్యతిరేకత వస్తుంది.



పదేళ్లలో మాకు వచ్చింది. కానీ కాంగ్రెస్ పార్టీకి 10నెలల్లోనే వ్యతిరేకత వచ్చింది. సర్వే రిపోర్ట్ లో ఇప్పుడు ఎన్నికలు జరిగితే 10 ఎమ్మెల్యే సీట్లు కూడా రావని చెబుతున్నారు. మాకు మద్ధతు తెలపండి. మాకు అండగా నిలవండి. మీకు మేమున్నామంటూ గులాబీ పార్టీ శ్రేణులకు, మైనార్టీ నాయకులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్,మాజీ నుడా ఛైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, జగత్ రెడ్డి,నవీద్ ఇక్బాల్ మతిన్,ఇమ్రాన్ శేహజాద్ సనావుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



ఎల్లారెడ్డి, ఏప్రిల్7(తెలంగాణ పత్రిక ):సదాశివనగర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండాను పార్టీ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఎగుర వేశారు.ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జి రవీందర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగారెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగాధర్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు.ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ పాదాధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్బీ అధికారుల బదిలీలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.వివిధ పోలీస్ స్టేషన్లలో స్పెషల్ బ్రాంచ్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ లు,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ లను పోలీస్ కమిషనర్ బదిలీలు చేశారు.గతంలో ఒకటి,రెండవ టౌ న్ ఎస్బి ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన లింగారావు ను నాలుగవ టౌన్ కు బదిలీ చేశారు. అలాగే నాలుగు,ఐదు టౌన్ పరిధిలో విధులు నిర్వహించిన ముత్తెన్నను ఒకటవ టౌన్ కు బదిలీ చేశారు.మూడు,ఆరవ టౌన్ పరిధిలో విధులు నిర్వహించిన గంగాధర్ గౌడ్ ను ఇప్పుడు ఆరవ టౌన్ పరిధికి మాత్రమే బదిలీ అయ్యారు. నిజామాబాద్ రూరల్, మోపాల్ పరిధిలో విధులు నిర్వహించిన పి సాయిలను నందిపేట్, ఆలూరు పరిధికి బదిలీ చేశారు. అలాగే డిచ్పల్లి పరిధిలో ఉన్న సురేందర్ రెడ్డి ని మోపాల్ డిచ్పల్లి ఇందల్వాయి కి బదిలీ అయ్యారు.ధర్పల్లి సర్కిల్ పరిధిలో ఉన్న వసంత్ ను డిచ్ పల్లి,సిరికొండ కు బదిలీ చేశారు. భీంగల్ సర్కిల్ లో ఉన్న రమేష్ ను కమ్మర్పల్లి, ఏర్గట్ల,భీంగల్ కు బదిలీ చేశారు.మోర్తాడ్, ఏర్గట్ల లో ఉన్న మనోజ్ ను ముప్కల్, మెండోర,మోర్తాడ్ కు బదిలీ చేశారు.అలాగే ఆర్మూర్ రూరల్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న రతన్ సింగ్,ను బాల్కొండ, జక్రన్ పల్లి, వేల్పూరు కు అలాగే ఆర్మూర్ టౌన్ పరిధిలో పనిచేస్తున్న అన్వర్ ను నిజామాబాద్ టౌన్ 2,టౌన్ 5 కు, అలాగే మాక్లూర్,నందిపేట్ పరిధిలో విధులు నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి ను నిజామాబాద్ రూరల్, టౌన్ 3 కు, అదేవిధంగా నవీపేట్, ఏడపల్లి, రెంజల్ పరిధిలో ఉన్న కాశీనాథ్ ను రుద్రూర్ సర్కిల్ పరిధికి అలాగే రుద్రూర్ సర్కిల్ లో ఉన్న శ్రీనివాస్ ను రెంజల్ ఏడపల్లి కి, అదేవిధంగా వేకెంట్ లిస్ట్ లో ఉన్న రాజేశ్వర్ ను నవీపేట్,మాక్లూర్ కు, గోపినీ ఆర్మూర్

## గ్యాస్ వినియోగదారులకు షాక్..



### - సిలిండర్ ధర పెంపు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఒక్కో సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అధికారిక ప్రకటన చేశారు.దేశ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలపై సుంకాన్ని పెంచిన కేంద్రం.. కాసేపటికే వంట గ్యాస్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఉజ్వల పథకం సిలిండర్లపైన కూడా పెంపు వర్తించనుంది. పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. సిలిండర్ ధర పెంపుతో అన్ని వర్గాల వారు పెదవి విరుస్తున్నారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం..

ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఉమ్మడి (కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి) జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైనవెనుకబడిన తరగతుల అభ్యర్థులకు హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా బ్యాంకింగ్ ఫైనాన్స్ లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులు తేదీ 08 ఏప్రిల్ వరకు వెబ్ సైట్ డ బ్ల్యు డ బ్ల్యు డ బ్ల్యు. టి జి బి సి స్టడీసర్కిల్.సిజిజి.గవ్.ఇన్ లో దరఖాస్తు


పత్రిక ప్రకటన

చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణకు బిసి-ఎ బి డి వర్గాలకు చెందిన డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల వయసులో ఉన్న అభ్యర్థులు అర్హులనీ అభ్యర్థుల తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతంలో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతంలో 2.00 లక్షల లోపు ఉండాలని. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ ను తేదీ 12-04-2025 న ఉమ్మడి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తామనిచెప్పారు. ఆన్లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా 30 మంది అభ్యర్థులను ఎంపిక చేస్తామని సూచించారు. శిక్షణ అనంతరం ప్రైవేట్ బ్యాంకుల్లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.మరిన్ని వివరాలకు 0878-2268686 నంబర్ ను సంప్రదించాలని సూచించారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి, పోతారం గ్రామంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజ్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పుడు రాజ్యంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.రెండు గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా వెళ్తూ నినాదాలు చేస్తూ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, టిపిసిసి కార్యవర్గ సభ్యులు



అంజయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాధాకృష్ణ, నరసయ్య, నరేష్ చారి, ప్రశాంత్, దేవయ్య, రాజేందర్, రమేష్, కాంగ్రెస్ పార్టీ శ్రేణనాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భీమరంలోని అక్రమ కట్టడాలని కూల్చివేయలాని తహశీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా...





భీమారం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7భీమారం మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయలాని గ్రామస్థులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.ప్రభుత్వ భూముల్లో అక్రమంగా కట్టిన కట్టడాలను కూల్చి వేసి నూతన మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించే వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు మరియు 30 పడకల ఆసుపత్రి భవనానికిఉపయోగించుకోవాలని గ్రామస్తులు కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న స్థలాన్ని ఇప్పుడు దీని స్థానంలో ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే రైతులకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లేకపోవడం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయని అందువల్ల అక్రమ కట్టడాలను కూల్చివేసి వాటి స్థానంలో ప్రభుత్వం నిర్మించే వివిధ ప్రభుత్వ కార్యలయాలు నిర్మించుకోవడానికి స్థలం అనుకూలంగా ఉంటుందని గ్రామం లోని అన్ని కుల సంఘులు ధర్నా చేశారు. అనంతరం స్థానిక ఎం ఆర్ ఓ అందుబాటులో లేకపోవడంతో ఆర్ ఐ కి వినతి పత్రం అందజేశారు.

# ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని



ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ






**- విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి.**

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు.**

హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని మాచనపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 6,7,8 తరగతులు తదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్ విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్బంగా పర్లపల్లి నాగరాజు గారు మాట్లాడుతూ.. చదువుతోనే బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని అని అన్నారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, బండ రజిని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి పదిర, కొండాపూర్ ఇసుక రీచ్ లు ప్రారంభించాలి...

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

సిరిసిల్ల, ఏప్రిల్07,(తెలంగాణ పత్రిక)రేపటి నుంచి పదిర, కొండాపూర్ ఇసుక రీచ్ లు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రీచ్ ల ఏర్పాటు పై అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పదిర రీచ్ నుంచి ఇసుక రవాణా కోసం అవసరమైన అనుమతులు అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మానేరు నది నూతనంగా గుర్తించిన 6 ఇసుక రీచ్ ల ప్రస్తుత స్థితి గతి పై కలెక్టర్ చర్చించారు. కొండాపూర్ వద్ద ఇసుక కమిటీ సభ్యులు అందించిన నివేదిక ప్రకారం ఒక ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదిర ఇసుక రిచ్ ప్రారంభించిన తర్వాత వెంకటాపూర్ ఇసుక రిచ్ నిలుపు దలకు చర్యలు చేపట్టాలని అన్నారు. కొండాపూర్ మధిర ఇసుక రీచ్ ల ప్రారంభించిన తర్వాత మరోసారి సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వట్టిమలాలో అప్రోచ్ రోడ్ సమస్యపై సంబంధిత మండల తహసిల్దార్ నివేదిక అందించాలని



కలెక్టర్ తెలిపారు. రేపటి నుంచి కొండాపూర్ 1, పదిర ఇసుక రీచ్ ప్రారంభం కావాలని దీనికి సంబంధించిన మంజూరు పత్రాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల, పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఎక్కడ ఇసుక కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఇన్చార్జి ఆర్.డి.ఓ రాధా భాయి,మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శరిపుద్దిన్, ప్రోగ్రాం అధికారి టిజిఎండిసి జైపాల్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి అమరేందర్ రెడ్డి, సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం...





**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-మొత్తం 155 దరఖాస్తుల స్వీకరణ**

సిరిసిల్ల, ఏప్రిల్07,(తెలంగాణ పత్రిక)ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 155 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 51, సిరిసిల్ల మున్సిపల్ 09, డి ఆర్ డి ఏకు 36, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు 4, హౌసింగ్ శాఖ 14, ఉపాధి కల్పన శాఖకు 8, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కు 1, పంచాయతీ రాజ్ శాఖకు 15, విద్యాశాఖకు 12, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఎస్పి ఆఫీస్, ఎస్ డీ సీ కి ఒకటి చొప్పున, జిల్లా వైద్యాధికారికి 2 వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీ ఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం వైపు పయనించాలి...

**- డాక్టర్ శిల్పా కళ దీదీ..**

గొల్లపల్లి ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక)సనాతనం అంటే నిత్య నవీనం, సత్యం, పరోపకారం, త్యాగం, సేవా, ప్రేమ ఇవన్నీ సనాతన ధర్మ మార్గాలు అని నేటితరం ఆచరించి ధర్మం వైపు పయనించాలని డాక్టర్ శిల్పా కళ దీదీ అన్నారు. మండలంలోని భీంరాజ్ పల్లి గ్రామంలో బీబీకే ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనాతన ధర్మం, హిందూ ధర్మం, శ్రీరాముని ధర్మ ప్రవచనాలపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడారు. గ్రామంలో ముందుగా శ్రీరాముని శోభయాత్ర, ర్యాలీ అత్యంత వైభవంగా జరిగాయి శోభ యాత్రలో శిల్పా దిది పాల్గొని ఉత్సాహాన్ని నింపారు.భక్తులు, మహిళల వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. కోలాటం ఆటలు, హనుమాన్ భక్తుల నృత్యాల నడుమ కన్నుల పండువగ శోభయాత్ర జరిగింది. అనంతరం ప్రవచనాల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శిల్ప దీదీ మాట్లాడుతూ ఈశ్వరుడు, వెంకటేశ్వరుడు, రాముడు, కృష్ణుడు అందరూ వేరువేరు రూపాల్లో హైందవం కొలుచుకుంటున్న దైవాలు. కానీ ఉన్నది ఒక్కటే ఏక్ సంతు విప్రా బహుదావదంతి అన్నారు. మతాలు వేరైనా దైవం ఒకటే అని సనాతనం ధర్మం చెబుతుందన్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఇలాంటి మేటి మాటల సారాంశమే సనాతన ధర్మమన్నారు. కాలానుగుణంగా సాంప్రదాయాలు, ఆచారాలు మారవచ్చు కానీ ధర్మం మారదు అన్నారు. శ్రీరాముడి ఆదర్శవంతమైన జీవితమని ఆయన జీవితం ధర్మం, నీతి, మర్యాద,ప్రేమ వంటి గొప్ప విలువలకు నిదర్శనం అన్నారు. ఆయన ఆదర్శాలను అనుసరించడం ద్వారా వ్యక్తిగత కుటుంబ సామాజిక జీవితాలలో ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు . అందుకే శ్రీరాముని ఆదర్శం మానవులకు ఎల్లప్పుడూ ఉపయోగకరంగా ఉ



ంటుందన్నారు. ఇంత చిన్న గ్రామంలో నా చేత కార్యక్రమం నిర్వహించినటువంటి బి బి కే ఫౌండర్ బొమ్మన కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ జెసి కందుకూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి యువత రాముడు జీవితం ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఇంతటి చక్కటి కార్యక్రమం మా ఊరిలో బి బి కే ఫౌండర్ కుమార్ నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా భవిష్యత్తులో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి గ్రామాన్ని అభివృద్ధి పరచాలన్నారు. అనంతరం బీబీకే ఆధ్వర్యంలో శిల్పాకలా దీదీకి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిపికె ట్రస్ట్, ఫౌండర్ అధినేత బొమ్మెన కుమార్,లీడ్ ఇండియా ట్రైనింగ్ మేనేజర్ తాడూరు శ్రీనివాస ఆచార్య, హిందు వాహిని టోలి మెంబెర్ వేముల సంతోష్, తిరుపతిరావు,జిల్లా గోరక్షక్ ప్రముఖ్ ఆడెపు నరేష్, భజరంగ్ దళ్ మండల కన్వీనర్ ఎనగందుల రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కందుకూరి రమాదేవి, ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి, కంది స్వామి, ఎనగందుల రూపేష్, సింగారపు దొంగయ్య లచ్చయ్య, మహేష్, రేవెల్ల సత్తయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7: కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ పరిధిలోని బొమ్మ వెంకన్న చౌరస్తా, నాకా చౌరస్తాలలో కీ.శే. గొట్టిముక్కుల అనసూయ సత్యనారాయణ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సోమవారం రోజున కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు మాజీ కార్పొరేటర్లు గొట్టిముక్కల ఉమారాణి వెంకటరమణ , వంగలపవన్ , దురిశెట్టి అనూప్, బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్, తణుకు సాయి డివిజన్ ప్రముఖులు, బిజెపి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**- ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో,**

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఏప్రిల్ 7( తెలంగాణ పత్రిక) ఉప్పల్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు మార్నని ఫణింద్ర ఆధ్వర్యంలో స్పైవాక్ పక్కన రాఘవేంద్ర కాలనీ మెయిన్ రోడ్డు మీద ఉప్పల్ డివిజన్ భారత్ జనతా పార్టీ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణింద్ర మాట్లాడుతూ ఏప్రిల్ 6,1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గడిచిన 45 సంవత్సరాలలో ఎంతోమంది బిజెపి సీనియర్ నాయకులు వారి భుజస్కందాల మీద పార్టీ జెండా మోసి పార్టీని పటిష్ట పరచడం జరిగింది కాబట్టి వారి ఆలోచన విధానాన్ని మనం ఆచరణలో పెట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనమందరం అడుగు వేయాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రెవెల్లి రాజు తీగ విఠల్ రావు ముదిరాజ్ బింగి దశరథ్ గౌడ్ జాజులు నాగేష్ గౌడ్ బలవంత చారి మేకల దయాసాగర్ రెడ్డి శ్రీధర్ గుప్తా ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్ శామీర్పేట హనుమంత్ రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి మేకల దయాసాగర్ రెడ్డి నామఅనిత మద్దెలపద్మ శ్రీనివాస్ ముదిరాజ్ ఆకుల రిషికేష్, ఆడెపు రమేష్ దువ్వాళ రమేష్ , బన్నీ శ్రీనివాస్, బూత్కూర్ రాము గౌడ్ సతీష్ గౌడ్ స్వామి గౌడ్ రాజు చారి దయాకర్ రెడ్డి బందుల వెంకటేష్,రాహుల్, సునీల్ రవికాంత్ శారద, ప్రభ, బాలమణి, వాణి,తదితరులు పాల్గొన్నారు


# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**- ఉప్పల్ డివిజన్ నూతన అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో,**

**- కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఏప్రిల్ 7( తెలంగాణ పత్రిక) ఉప్పల్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు మార్నని ఫణింద్ర ఆధ్వర్యంలో స్పైవాక్ పక్కన రాఘవేంద్ర కాలనీ మెయిన్ రోడ్డు మీద ఉప్పల్ డివిజన్ భారత్ జనతా పార్టీ నాయకులు, బీజేవైఎం నాయకులు, మహిళా నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణింద్ర మాట్లాడుతూ ఏప్రిల్ 6,1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గడిచిన 45 సంవత్సరాలలో ఎంతోమంది బిజెపి సీనియర్ నాయకులు వారి భుజస్కందాల మీద పార్టీ జెండా మోసి పార్టీని పటిష్ట పరచడం జరిగింది కాబట్టి వారి ఆలోచన విధానాన్ని మనం ఆచరణలో పెట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనమందరం అడుగు వేయాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రెవెల్లి రాజు తీగ విఠల్ రావు ముదిరాజ్ బింగి దశరథ్ గౌడ్ జాజులు నాగేష్ గౌడ్ బలవంత చారి మేకల దయాసాగర్ రెడ్డి శ్రీధర్ గుప్తా ఈగ లక్ష్మణ్ పంజాల శ్రవణ్ గౌడ్ శామీర్పేట హనుమంత్ రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి మేకల దయాసాగర్ రెడ్డి నామఅనిత మద్దెలపద్మ శ్రీనివాస్ ముదిరాజ్ ఆకుల రిషికేష్, ఆడెపు రమేష్ దువ్వాళ రమేష్ , బన్నీ శ్రీనివాస్, బూత్కూర్ రాము గౌడ్ సతీష్ గౌడ్ స్వామి గౌడ్ రాజు చారి దయాకర్ రెడ్డి బందుల వెంకటేష్,రాహుల్, సునీల్ రవికాంత్ శారద, ప్రభ, బాలమణి, వాణి,తదితరులు పాల్గొన్నారు


# ఉప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఘనంగా కళ్యాణ మహోత్సవం...





మేడ్చేల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక)ఉప్పల్ పట్టణ ప్రాంతంలో గల అతి పురాతనమైన, సుమారుగా 650 సంవత్సరాలకు పూర్వంనుండి గల శ్రీ శ్రీ శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్ల దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా, ప్రతి సంవత్సరంలాగే ఈయేడు కూడా దేవాలయం వెలుపల ఉన్న కల్యాణమండపం ప్రాంగణంలో అర్ధరాత్రి నిర్వహించిన శ్రీ సీతారాములోరి కళ్యాణమహోత్సవ ఘట్టాన్ని భక్తుల కొలహాలాల మధ్య అంగ రంగ వైభవంగా దేవాలయ పండితుల వార్లచే నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఇట్టి కల్యాణమహోత్సవానికి భద్రాద్రి శ్రీ సీతా రామచంద్ర స్వామి వార్ల ముత్యాల తలంబ్రాలు ఇట్టి దేవాలయానికి భద్రాద్రి సీతారాములోరి వార్ల తరపున ఈయొక్క దేవాలయానికి పంపడం ఆనవాయితి,ప్రతి సంవత్సరంలానే 7 రోజుల పాటు శ్రీరామ నవమి మహోత్సవాలను దేవాలయ ధర్మకర్తలు కమిటీ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి దేవాలయాన్ని సుమారు 11 సంవత్సరాల క్రితం వ్యాపారవేత్త, దేవాలయ ముఖ్యభక్తుడు అయిన, శ్రీ చెరుకూరి. శ్రీధర్ దంపతులచే కోట్లాది రూపాయలు వేచ్చించి పునర్నిర్మించడం జరిగింది..ఇట్టి అతి పూరాతనమైన, మహిమన్వితమైన దేవాలయాన్ని సూదుర ప్రాంతాలనుండి విశేషంగా భక్తులు సందర్శించి వారియొక్క ఇహ పర సంసారిక భాదల నుండి విముక్తికల్పించుకొంటారు

# బాల్య వివాహాలపై , 1098 పై అవగాహన కార్యక్రమం

బోథ్,ఏప్రిల్ 7,తెలంగాణ పత్రికసోనాల మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ , చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ, పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేయాలని , ఫోన్ చేసిన వారి నెంబరు చాలా గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. పిల్లలందరూ చదువుపై శ్రద్ధ ఉంచి మిగతా విషయాలన్నిటిని పక్కనపెట్టి సమాజంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు.అదే విధంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభారత్ గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్



జంగుబాయి మాట్లాడుతూ చిన్నపిల్లల పెళ్లిళ్ల వల్ల జరిగే అనర్థాల గురించి , పిల్లలలో పోషకాహార లోపం వలన విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని టీవి మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచిన్ . అధ్యాపక బృందం ఆర్. మధుసూదన్. పి. ప్రతాప్. ఓస శ్రీనివాస్ మరియు అధ్యాపకులు

# మాదారం గ్రామంతో విడదీయరాని అనుబంధం,బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 7 ( తెలంగాణ పత్రిక) శ్రీరామ నవమి సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం మాదారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల బహుమతుల ప్రదానోత్సవం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పావని జగ్గయ్య యాదవ్ సి ఐ పరుషరామ్ తో కలిసి ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి మాట్లాడిన సుదర్శన్ రెడ్డి, కష్టపడి పనిచేస్తూ జీవితంలో ఎదగాలని పోరాటం చేసే మాదారం గ్రామం ఆదర్శనీయం.చెడు వ్యసనాలకు దూరంగా గొప్ప పరిణతిని ప్రదర్శించే మాదారం గ్రామం.పెద్ద ఎత్తున బలహీన వర్గాల ప్రజలున్న మాదారం గ్రామం రాజ్యాంగం రచించిన అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి.చరిత్రలో మనకంటూ కొన్ని పేజీలు ఉండాలి,పదవతరగతి కూడా పూర్తి చేయని సచిన్ టెండూల్కర్ ప్రపంచ క్రికెట్ చరిత్రలో అగ్ర క్రికెటర్ మహిళలు ఎందులో కూడా తక్కువ కాదు అని నిరూపిస్తూ అంతరిక్ష యానంలో కల్పనా చావ్లా మొదలుకొని అంకుశాపూర్ లాంటి కుగ్రామం నుండి ప్రపంచ 7 ఎత్తైన శిఖరాలను అదిరోహిస్తున్న పడమటి అన్విత రెడ్డి లాంటి వారు యువతకు ఆదర్శం. మనిషి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. భూసేకరణలో మాదారం గ్రామం లో భూములు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం పోరాటం చేసి ఇప్పించగలిగానుకరోనా విపత్కర పరిస్థితుల్లో నా ప్రాణాలను లెక్కచేయకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నాను.అన్ని మౌలికసదుపాయల కల్పనకు అన్ని రకాలుగా సహాయం చేయగలిగాను.విద్యా, క్రీడల్లో ఉన్నత స్థానాలకు చేరుకునేలా ముందుకుసాగాలి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు

# మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యపై జలమండలి సంతోష్ తో సమావేశమైన కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 ( తెలంగాణ పత్రిక ) మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మంచినీరు సరఫరా సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో సమావేశమైన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సమావేశంలో మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వెంకటేశ్వర స్వామీ ఆలయం, రాజీవ్ నగర్, కృష్ణానగర్ రోడ్నం1%ు%7 డ్రైనేజీ, ఇంద్రనగర్ ఫేజ్-1 గాంధీ విగ్రహం వెనకాల, వేసవి కాల దృష్ట్యా మెరుగైన మంచినీటి సరఫరా కోసం మరి కొన్ని జంక్షన్ల ఏర్పాటు కాలనీలలో మంచినీరు సరఫరా డ్రైనేజీ సమస్యలపై జలమండలి జీఎం సంతోష్ తో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమావేశమై వినతి పత్రం అందజేసిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని మల్కాజిగిరి జిలమండలి వారు మెయింటెనెన్స్ చేయకపోవడం వల్ల రాఘవేంద్ర నగర్, జవహర్ నగర్ డ్రైనేజీ పైప్ లైన్ ఓవర్ ఫ్లో అయి హెచ్ బీ కాలనీ ఫేజ్-1 వెంకటేశ్వరనగర్ కాలనీ రోడ్లపై చేరి కాలనీవాసుల ఇబ్బందులకు గురి అవుతున్నారని అలాగే హెచ్ బీ కాలనీ ఫేజ్-2 మురుగు నీటితో కలుషితంగా వస్తున్నయాని, కావున ఈ సమస్యలపై తగులు చదివి తీసుకోవాల్సిందిగా కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, ఏఈ వేణుగోపాల్, హెచ్ బీ కాలనీ ఫేజ్-1 %ు% ఫేజ్-2 కాలనీల అధ్యక్షులు శివరాం ప్రసాద్ వెంకటాచారి, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 ( తెలంగాణ పత్రిక ) బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బోడుప్పల్ లో వివిధ డివిజన్ లో జరుగుతున్న అక్రమ సెల్లార్లు మరియు అనుమతులు లేని బహుళ అంతస్తులు నిర్మాణాలు వక్ఫ్ బోర్డులో అక్రమ నిర్మాణాలు, షడ్ నిర్మాణాలు షట్టర్ల రోడ్డు కబ్జా చేసి నిర్మాణాలు జరుగుతున్న వాటి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ నాయకులు సిహెచ్ మోహన్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అభిదత్త సాయి అనాధ ఆశ్రమంలో శిల్పారెడ్డి జన్మదిన వేడుకలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక)బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా శిల్పా రెడ్డి జన్మదిన సందర్భంగా సామాజిక సేవలో భాగంగా టీమ్ శిల్పా రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ లోని అభిసాయి దత్త ట్రస్ట్ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు భాగ్యరాజ్ రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# కరెంటు షాక్తో ఇటుక బట్టి కూలి మృతి

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్ సీ-ఏప్రిల్ 07:- బోథ్,ఇచ్చోడ మండలంలో సిరి చర్మా గ్రామం యందు ఎల్లమ్మ గూడా ప్రాంతంలో ని. స్థానికుల వివరాల ప్రకారం.. హషేన్(42) సిరిచెల్మలోని ఓ ఇటుక బట్టి వద్ద సోమవారం పనులు చేస్తుండగా విద్యుత్ వైర్ తగలడంతో షాక్ ఏర్పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పూర్తి తెలియాల్సి ఉంది...వివరాల కొరకు సంప్రదించగాటెలిఫోన్ తో ఫోన్ చేయగా సంబంధిత అధికారుల ఫోన్లో కలవకపోవడం, స్విచ్ ఆఫ్ అని రావడం, చాలా విడ్డూరంగా ఉంది.



## బాల్య వివాహాలపై , 1098 పై అవగాహన కార్యక్రమం...



బోథ్,ఏప్రిల్ 7,తెలంగాణ పత్రికసోనాల మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహ ముక్త్ భారత్ , చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ, పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేయాలని , ఫోన్ చేసిన వారి నెంబరు చాలా గోప్యంగా ఉంచబడుతుందని తెలిపారు. పిల్లలందరూ చదువుపై శ్రద్ధ ఉంచి మిగతా విషయాలన్నిటిని పక్కనపెట్టి సమాజంలో ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని కోరారు.అదే విధంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు భారతదేశాన్ని బాల్య వివాహ ముక్తభారత్ గా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జంగుబాయి మాట్లాడుతూ చిన్నపిల్లల పెళ్లిళ్ల వల్ల జరిగే అనర్థాల గురించి , పిల్లలలో పోషకాహార లోపం వలన విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని టీవి మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచిన్ . అధ్యాపక బృందం ఆర్. మధుసూదన్. పి. ప్రతాప్. ఓస శ్రీనివాస్ మరియు అధ్యాపకలు

## నిజాయితీ చాటుకున్న నిర్మల్ కండక్టర్



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07:- సోమవారము ఉదయం నిర్మల్ డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు నిర్మల్ నుండి భైంసా వెళ్లింది. బస్సులో పర్సు మరిచిపోయి ఎల్. శివకుమార్ అనే ప్రయాణికుడు భైంసా లో దిగిపోయాడు. బస్సు కండక్టర్ సీటు పైనున్న పర్సును గమనించి ఫోన్ నంబర్ ఆధారంగా ప్రయాణికునిని పిలిపించి పర్స్ అందచేయడం జరిగింది. పర్సులో 1200/-రూ. లు ఆధార్ కార్డ్,పాన్ కార్డు ఏ.టి.ఎం కార్డులు ఉన్నాయి. బస్ కండక్టర్ ఆర్.గంగాధర్ కంట్రోలర్ పి.ఆర్.గోపాల్ సమక్షములో ప్రయాణికుడికి పర్స్ అందచేసారు. నిజాయితీ చాటుకున్న బస్ కండక్టర్ ఆర్.గంగాధర్ ను డిపోమేనేజర్ కే.పండరి పలువురు అభినందించారు.

## వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్



నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07:- దేశ ప్రజలకు వాస్తవాలను చెప్పేందుకే కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టినట్లు డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామంలో సోమవారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, బాపూజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్ లాంటి గొప్ప ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి ,దశరథ్ రాజేశ్వర్ ,వెంకటరమణ రెడ్డి,కోర్వా నవీన్ ,ముత్యం రెడ్డి ,శంకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ ,ముక్తార్ ,సర్పంచులు నారాయణ్ రెడ్డి, మధుకర్ ,రవీందర్ ,భూమా రెడ్డి ,ఓ. నారాయణ్ రెడ్డి,మాణిక్ రెడ్డి,సుభాష్ రెడ్డి, లింగారెడ్డి ,కృష్ణ ,కైలాష్ ,మాజీ ఎంపీటీసీ రాజు ,తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యం.. గొంతెండుతున్న పల్లెలు..







**- మిషన్ భగీరథ నీరు సరిపోక వ్యవసాయ భోరు**

**- బావుల నుంచి తెచ్చుకుంటున్న మహిళలు.**

తెలంగాణ పత్రిక -బోథ్ ఆర్ సీ-ఏప్రిల్ 07:-బోథ్,బజార్ హత్నూర్ మండలభోర్స గ్రామం లో నీటి ఎద్దడితాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. వేసవి ప్రారంభంలోనే తాగునీటి కటకట తీవ్రమవుతున్నది. గుక్కెడు మంచినీరు కోసం జనం నానాపాట్లు పడుతున్నారు. ఇక ఏప్రిల్,మే నెలల్లో నీటి ఎద్దడిని ఎలా ఎదుర్కోవాలన్న ఆందోళన వ్యక్తమవుతున్నరు.భోర్స గ్రామం లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నదని పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని మాజీ ఎంపిటిసి సొంటకే గజానంద్ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భోర్స గ్రామం లో ఉన్న బావి మరమతు చేయాలనీ ఎన్ని సార్లు , సమాచారం ఇచ్చినా మరమ్మతులు చేయించడం లేదని ఎంపిటిసి గజానంద్ ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సొంటకే గజానంద్ కోరుతున్నారు. ఈ విషయమై బజార్ హత్నూర్ ఎంపీడీవో శ్రీనివాస్ సార్ చేపిన్న వచ్చి పోటోలు తీసి పోతున్నారు తప్ప చేసిది ఏమి లేదు అన్నారు. ఉన్న బావి పాడైందని వెంటనే పాలన అధికారి గారికి మాట్లాడి %వాణఖీ% నిధుల ద్వారా మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరాము చేయాలన్నారు.గ్రామంలో తాగునీటి కోసం రూ.లక్షలు వెచ్చించి నీటి ట్యాంకులు నిర్మించినా.. అవి ఏ మాత్రం ఉపయోగపడడం లేదు. అధికారులు మిషన్ భగీరథ నీరు అందిస్తామని చెప్పినా ఇంటింటికీ రావడం లేదు. ఒకవేళ వచ్చిన అది కూడా ఐదు లేదా ఆరు బిందెలు మాత్రమేనని భోర్స గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కళ్ళు తెరిచి వెంటనే నీటి సమస్య పరిష్కరించక పోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని గ్రామస్థులు తెలిపారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**- ఎంపిడిఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం సంబంధించి కార్యాలయాలలో ఆఫ్ లైన్ ద్వారా స్వీకరించి రసీదును ఇవ్వాలి**

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07:- సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను అందజేయాలన్నారు. నూతన పథకాలు అమలు, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఎంపీడీవో కార్యాలయాలలో ఆఫ్ లైన్ విధానంలోనూ దరఖాస్తులను స్వీకరించాలని, దరఖాస్తుదారులకు రసీదును ఇవ్వాలన్నారు. స్వయం ఉపాధికై రాజీవ్ యువ వికాసం పథకానికి అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన సన్నబియ్యం పంపిణీ పథకానికి సంబంధించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10:30 నుంచి 11:00 గంటల వరకు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కాగా సోమవారం టెలిఫోన్ ప్రజావాణి ద్వారా 10 మంది దరఖాస్తుదారులు తమ అర్జీలను సమర్పించారు. దరఖాస్తు



వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అదరహో జయతి జయ మామ భారతం...

తెలంగాణ పత్రిక బోథ్-ఆర్ సీ-ఏప్రిల్ 07:-బోథ్, ఇచ్చోడ మండల పరిధిలోని దుబర్ పేట్ గ్రామానికి చెందిన ప్రముఖ ఆదివాసి కళాకారుడు ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన జయతి జయ మామ భారతం అనే వీడియో డాక్యుమెంటరీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు...ఈ సందర్భంగా సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య పురేచ మాట్లాడుతూ..... దేశంలోనే మొదటిసారి మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ మరియు సంగీత్ నాటక అకాడమీ ఈ సంవత్సరం ఘనతంత్ర వేడుకలలో నిర్వహించిన జయతి జయ మన భారతం అనే కార్యక్రమాన్ని 5 వేల పైబడి కళాకారులతో విజయవంతంగా పూర్తి చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డులు చోటు దక్కడం దేశ అదృష్టంగా భావిస్తున్నామని దీనికి ఎంతో కృషి చేసిన కళాకారులకి చక్కని గుర్తింపు వస్తుందని భవిష్యత్తులో అనేక కార్యక్రమాలలో చక్కని ప్రదర్శనలు చేస్తారని ఈ యొక్క పాటని దేశ చరిత్రలోనే మొదటిసారి చరిత్రను తిరగ రాసే పాటగా వీడియో డాక్యుమెంటరీ ఉంటుందని పేర్కొన్నారు...ప్రముఖ ఆదివాసి



కళాకారుడు డైరెక్టర్ కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ.... జయతి జయ మామ భారతం అనే కార్యక్రమనికి మాకు అవకాశం లభించడమే మా అదృష్టం అంటే ప్రపంచ గిన్నిస్ రికార్డులు మాకు స్థానం లభించడం విశేషంగా నిలిచిందని ఇది మా జీవితంలోనే మరువలేని మధురానుభూతిగా నిలుస్తుందని ఈరోజు దేశం గర్వించదగ్గ పాటను వీడియో డాక్యుమెంటరీ ద్వారా చిత్రీకరిస్తున్న మినిస్ట్రీ ఆఫ్ కల్చర్



సంగీత్ నాటక అకాడమీ చైర్ పర్సన్ సంధ్య కి మరియు జానపద గిరిజన నృత్యాలు ఆఫీసర్ మనిషి కి మాకు ఇంత చక్కని అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు... కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం కార్యదర్శి కాత్లే ఆనంద్ కళాకారులు గంగోత్రి రీతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలను అందించాలి...

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07:- సోమవారం స్థానిక ప్రభుత్వ మాత, శిశు సంరక్షణ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎస్ఎన్ సియు, పోస్ట్ ఆపరేషన్, ఇంజక్షన్ వార్డులను పరిశీలించి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన వైద్య చికిత్సలు, సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను సంఖ్యను పెంచాలని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవుట్ పోస్ట్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి వైద్యులు డా. సరోజ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.30,500 ఆర్థిక సాయం



తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్ సీ -ఏప్రిల్ 07:-బోథ్,ఇచ్చోడ ఉపాధి హామీ కార్యాలయంలో అటెండర్ పనిచేస్తున్న నరేష్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. కాగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎంపీడీవో, ఈజీఎస్ కార్యాలయం సిబ్బంది తమ వంతుగా బాధ్యత కుటుంబానికి రూ.30,500 అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్, ఉపాధి హామీ ఏపీఓ నరేందర్ గౌడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నిజామాబాద్ కలెక్టరేట్లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రం




నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 7:తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నెలకొల్పిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం లాంచనంగా ప్రారంభించారు. చల్లని తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రజావాణికి మొత్తం 70 ఫిర్యాదులు- సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు




నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 7 ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీలను సన్మానించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 రాష్ట్ర బీజేపీ కార్యాలయం లో ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి సారి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి రావడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు చిన్నమలై అంజి రెడ్డి, మల్క కొమురయ్య ని సన్మానించాను. ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ ఈ విజయం బీజేపీ కార్యకర్తల కృషి ఫలితం. గెలిచిన ఎమ్మెల్సీలు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యతను గుర్తుంచుకొని, పార్టీ సిద్ధాంతాలకు నిబద్ధంగా సేవ చేయాలి. రాష్ట్రంలో బీజేపీని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలి. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా మనందరం ముందుకు సాగాలి అని పేర్కొన్నానుఈ కార్యక్రమంలో బీజేపీ ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ , ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ పాల్గొని ఎమ్మెల్సీలను అభినందించారు.

# బిజెపి ఎమ్మెల్సీలను సన్మానించిన - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 నిజామాబాద్ ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల శాసనమండలి సభ్యులుగా నేడు ప్రమాణస్వీకారం చేసిన టీచర్ ఎమ్మెల్సి మల్కా కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సి చిన్నమైల్ అంజిరెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ మోసపూరిత పాలన అంతనికి ఇది ఆరంభం అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు, హామీలు మరిచి మోసపురితంగా వ్యవహారిస్తున్న కాంగ్రెస్ కు మేధావులు, పట్టభద్రులు, టీచర్స్ అందరు ఏకం అయ్యి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా బిజెపి పార్టీ ముందుకు పోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి ప్రజలే బుద్ది చెప్తున్నారని అన్నారు, కాంగ్రెస్ అండ్ బిఆర్ఎస్ చీకటి ఒప్పందం తెలంగాణ ప్రజలందరు గమనిస్తున్నారని సమయం వచ్చినప్పుడు రెండు పార్టీలను బొంద పెట్టడం ఖాయం అన్నారు.

# టెలికాంలోకి మస్క్ ప్రవేశం ఉత్థానమా! పతనమా?

అమెరికన్ కుబేరుడు ఎలాన్ మస్క్ తాజాగా ఒక ప్రకటన చేస్తూ భారతదేశంలోని (రిలయన్స్) జియో, భారతి ఎయిర్‌టెల్ కంపెనీలతో తన స్పేస్-ఎక్స్, స్టార్ లింక్ కంపెనీ వాణిజ్య భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకొనున్నదని ప్రకటించాడు. ఈ ప్రకటన అనేక సందేహాలు రేకెత్తిస్తున్నది. ఇందులో రెండు ప్రధానమైన ప్రశ్నలు ఇమిడి ఉన్నాయి. 1. టెలికాం రంగంలో మరింత గుత్తాధిపత్యానికి దారి తీయనున్నదా? 2. అంతరిక్ష స్పెక్ట్రమ్‌ను వేలం వెయ్యకుండా స్టార్‌లింక్ కంపెనీకి కట్టబెట్టడం నిబంధనలను అతిక్రమించడం కాదా? అన్నిటికీ మించి కీలకమైన ఈ వనరును ఈ రకంగా వాణిజ్య కార్యకలాపాలకు కట్టబెట్టడం దేశ భద్రతకు, జాతీయ ప్రయోజనాలకు భంగం కాదా? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

# ఆకట్టుకున్న ఆర్మీ పారా గ్లైడింగ్ విన్యాసాలు





## - పారామోటర్ ఎక్స్ పెడిషన్ యాత్రకు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఆర్మీ అధికారుల నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 250వ ఏఓసీ కార్ప్స్ డే ను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ ఆధ్వర్యంలో పారా మోటార్ ఎక్స్ పెడిషన్ -2025 పేరుతో యాత్రను చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి ప్రారంభం అయిన ఈ యాత్ర ఆగ్రా, కాన్పూర్, ఝాన్సీ, సాగర్, జబల్పూర్, పుల్గాం ల మీదుగా సాగుతూ, సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.జీ కళాశాల మైదానంలో సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ లెఫ్టినెంట్ కల్నల్ అమృత్ నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు అలరింపజేశాయి. ఎన్.సీ.సీ క్యాడెట్లకు, యువతీ యువకులకు పారా గ్లైడింగ్ పట్ల ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తూ, ఆసక్తిని పెంపొందింపజేశారు. ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎన్.సీ.సీ అధికారులు ఉన్నారు.

# నుడా డైరెక్టర్ల కోసం తప్పని నిరీక్షణ. -ఐదు నెలలుగా భర్తీకి నోచుకొని పదవులు ఇప్పటికీ జారీ కానీ ప్రభుత్వ మార్గదర్శకాలు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7 నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ( నుడా) డైరెక్టర్ పదవుల కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఐదు మాసాల క్రితం నుడా చైర్మన్ పదవిని భర్తీ చేసిన ప్రభుత్వం డైరెక్టర్ల నియమకానికి ఇప్పటికీ మార్గదర్శకాలు జారీ చేయకపోవడం ఆశావాహులను తీవ్ర నిరాశకు గురిచేస్తుంది. ఇప్పటికే డైరెక్టర్ల పదవి కోసం జిల్లావ్యాప్తంగా 300 మంది వరకు పోటీ పడుతున్నారు. నుడా పరిధి జిల్లా వ్యాప్తంగా విస్తరించడంతో గతంలో ఉన్న 14 డైరెక్టర్ పదవులను 30 కి పెంచి భర్తీ చేయాల్సి ఉంది. దీంతో డైరెక్టర్ పదవులను భర్తీ చేయాల్సిన ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ఆశావాహులను తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేస్తుంది. ఇదే తరహాలో ఆలయ కమిటీ చైర్మన్ పదవులను సైతం భర్తీ చేయకుండా కాలయాపన చేస్తుంది. ఇప్పటికే ఆలయ కమిటీల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో పెండింగ్ లో ఉన్నాయి. జిల్లా పార్టీ అధ్యక్ష పదవి,, నగర కమిటీ అధ్యక్షునితో పాటు పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేయకుండా తాత్సరం చేస్తుండడంతో పార్టీలో అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. జిల్లాకు మంత్రి పదవి వస్తుందన్న ధీమా సైతం వాయిదాలతో నీరుగారిపోయింది. ఈనెల మూడున భర్తీ కావాల్సిన మంత్రి పదవి అధిష్టానం సూచనలతో ఉత్కంఠతకు దారితీసింది. వాయిదా పడడంఉత్కంఠతకు దారితీసింది.నిజామాబాద్ అభివృద్ధికి కీలకంగా మారిన నుడా డైరెక్టర్ పదవులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ పదవులను జిల్లాలో ఉన్న అగ్ర నాయకులతో భర్తీ చేసి, ద్వితీయ శ్రేణి నాయకులతో భర్తీ చేయాల్సిన జిల్లాస్థాయి పదవులను పట్టించుకోకపోవడం పట్ల కార్యకర్తలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పదవులను భర్తీ చేయాలని పార్టీ నాయకులు కోరుతున్నారు.

# హెల్తీ గా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవంహెల్తీ గాఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలని మెడికవర్ వైద్య బృందం తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారు. హెల్తీ గా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటుసమస్యలను కూడా పెంచుకుంటున్నాం. ఆహారపుఅలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం,వేళా పాళా అనేది లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తినేస్తున్నాం. గాడి తప్పిన మన జీవినశైలి, అదుపు తప్పిన ఆహారపు అలవాట్ల మరియు వత్తిడి కారణంగా దయాబెటీస్,హై బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం వంటి అనేక జబ్బుల బారిన పడుతున్నాం.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారు. హెల్తీ గా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచుకుంటున్నాం. ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర వీటన్నింటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నాం. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా మన జీవన శైలిలో మార్పులు? వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. తెల్లవారుజామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం. అంతే కాకుండా సహజసిద్ధంగా పండే కూరగాయలు,పండ్లు, తృణధాన్యాలను తినడం. ఆరుబయటమరియు ఏసి, సెల్ ఫోన్లు,ల్యాప్టాప్లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానికగాడ్జెట్ల వాడకం ఒక్క క్లిక్తో సుఖంగాఉండటానికి దారితీస్తుంది. కానీ నిశ్చల జీవితం,వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట,ఒత్తిడి మరియు ఆందోళన రూపంలో మనఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. ఈ కార్యక్రమంలోడాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అజయ్ పాటిల్, డాక్టర్దత్తు రాజు, డాక్టర్ యజ్ఞా అసిస్టెంట్ మెడికల్సూపర్ ఇండెంట్, సెంటర్ హెడ్ స్వామి మార్కెటింగ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# యువత ఉసురు తీస్తున్న బెట్టింగ్...

ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు%"%ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం.ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది%"%ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు.ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.

# రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం

**- పేదవారి కడుపునింపేలా కాంగ్రెస్ పాలన.**
**- ప్రణవ్ రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన ఇందిరానగర్ వాసులు.**
**- సన్నాలకు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ.**
**- హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.**





హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇందిరానగర్ లోని రేషన్ కార్డు లబ్ధిదారుడు పోతుల శ్రీవాణి-శ్రీనివాస్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి ప్రణవ్ వెళ్ళారు.ప్రణవ్ రాకతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇన్నేళ్లుగా తమ ఇంటికి ఎ రాజకీయ నాయకుడు రాలేదని స్వయంగా ప్రణవ్ మా ఇంటికి రావడం ద్వారా నిజమైన పండుగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు.రేషన్ కార్డులో వచ్చిన సన్న బియ్యాన్ని లబ్దిదారులు వంట చేసి ప్రణవ్ కు వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని,ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని,ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని,పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95% మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని,దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం,గృహ జ్యోతి,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,500 కే సిలెండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్దిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు.ఇలాంటి మంచి పథకాలు కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు.మేము తినే అన్నమే సారు తిన్నారు-లబ్ధిదారులు శ్రీవాణి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యాన్ని పేదలకు పంచడం ఆనందంగా ఉందని లబ్దిదారురాలు శ్రీవాణి అన్నారు.ఆహ్వానం మేరకు ప్రణవ్ మా ఇంటికి రావడం సంతోషాన్ని కలిగించిందని,మేము తినే అన్నమే ప్రణవ్ కు స్వయంగా వడ్డించామని అన్నారు.గతంలో రేషన్ షాపులో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉందని ఇప్పుడు రేవంత్ సర్కార్ లో సన్నబియ్యంతో కడుపు నింపుతున్నారని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7:ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు




**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7:ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 881 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 421 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇరువురికి హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 07.చొప్పదండి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న పరుశురాములు,రవీందర్ లు హెడ్ కానిస్టేబుల్ లుగా పదోన్నతి పొందారు. చొప్పదండి సిఐ ప్రకాష్‌గౌడ్,ఎస్ఐ సురేందర్ చేతుల మీదుగా పదోన్నతి తీసుకోని పరశురాములు మెదక్ జిల్లాకి, రవీందర్ కామారెడ్డి జిల్లాకి బదిలి అయ్యారు. పదోన్నతి పొంది బదిలిపై వెళ్తున్న ఇరువురికి సిఐ, ఎస్ఐ,సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామాలలో రాజ్యాంగం పరిరక్షణ పాదయాత్ర






గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగాధ కోలామద్ది దేశాయిపేట నర్మాల గ్రామాలలో ఏఐసీసీ పీసీసీ పిలుపుమేరకు జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీ శ్రీమతి ఇందిరాగాంధీ డాక్టర్ అంబేద్కర్ సాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్రను కొనసాగించారు, ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరిశెట్టి తిరుపతి బిసి సంక్షేమ అధికార ప్రతినిధి పర్స హన్మండ్లు ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ పాతూర్ అంజిరెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలొ తెల్లదొరల నుండి అహింస పద్ధతిలో పోరాడి స్వాతంత్ర్యం అందించిన మహాత్మా గాంధీజీ మనందరికీ స్ఫూర్తి ప్రదాతగా అభివర్ణించారు,భారతదేశ ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి మనకు అందించారని అన్నారు కానీ ఈరోజు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా అధికార బీజేపీ పార్టీ వ్యవహరిస్తుంది అంటూ ఆగ్రహించారు పవిత్ర గ్రంథం లాంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత భారతదేశపు ప్రతి పౌరునిపై ఉంటుందని అన్నారు, ఆనాడు సాధించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని సూచించారు అందుకే దేశ వ్యాప్తంగా మహాత్మా గాంధీజీ ఆశయాలను నెరవేసే దిశగా జై బాపు రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని స్మరించుకుంటూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆన్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని విజ్ఞప్తి చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందని అన్నారు, వీటిని ప్రజలకు వివరించాలని సూచించారు,కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రక్షించబడడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు,రాజ్యాంగం లేకపోతే ప్రజాస్వామ్యం లేకపోతే ఇబ్బందులు అవుతాయి,అలాంటి పరిస్థితి రాకుండా ఉండడానికి దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు, బిఆర్ఎస్ బిజెపి పార్టీలు మన రాజ్యాంగాన్ని అభాసుపాలు చేయడానికి కుట్రలు వేస్తున్నారు అలాంటి పవిత్రమైన రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం భవిష్యత్ తరాలకు ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ప్రజాస్వామ్యంలో యువత ముందుండాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు గంగి స్వామి ఎస్సీ సెల్ అధ్యక్షులు సురేష్ సోషల్ మీడియా వారియర్స్ గౌరీ శంకర్ ఏఎంసి డైరెక్టర్ ఆల్లె రాజం. బాల్ రెడ్డి బుక్య విటల్ ఎండి అజాం ఏడబోయిన ప్రభాకర్ గేరిగంటి రాజనర్స్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు వివిధ కోదాడలో ఉన్న కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# దళితబందు మంజూరులో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది






హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమనికి సుమారు 100మంది లబ్ధిదారులు రెండవ విడత దళితబందు నిధులు వెంటనే మంజూరు చేయాలనీ దరఖాస్తు ఇవ్వడం జరిగింది. దళితబందు మంజూరు చేయాలనీ గత 13నెలలుగా సాధన సమితి ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నాం. జనవరి 27వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ నుండి రెండవా విడత దళితబందు నిధులు మంజూరు చేయాలనీ ఆర్డర్ కాపీ వచ్చింది ఇప్పటికి రెండు నెలలు గడుస్తున్న దళితబందు ఊసే ఎత్తడం లేదు ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర కొత్తగా యూనిట్ వెరిఫికేషన్ అని చెప్పి ఎంపీడీఓ లు గ్రామాలకు వెళ్లి అడపాదడపగా ఎంక్వయిరీ చేస్తున్నారు అసలు ఇప్పుడు యూనిట్ వెరిఫికేషన్ ఎందుకు చేయాలి మాకు షాపులు ఉంటేనే కదా క్లస్టర్ ఆఫీసర్స్ అస్సైన్ చేసింది మళ్ళీ యూనిట్ వెరిఫికేషన్ అని కాలయాపన చేస్తున్నారు. మాకు ఏలాంటి షరతులు లేకుండ ఒకటి రెండు రోజుల్లో గ్రౌండింగ్ మొదలుపెట్టాలి లేని పక్షంలో వచ్చే ప్రజావాణి కార్యక్రమనికి నియోజకవర్గంలో ఉన్న 5000మంది బాధితులం అంత వచ్చి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడానికి అందరం సిద్ధంగా ఉన్నాం అని తెలియజేస్తూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి కావున ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు పూర్తిస్థాయిలో మంజూరు చేసే విదంగా ప్రభుత్వం చొరవ చూపాలి లేదంటే గతంలో చేసిన కార్యక్రమలు మళ్ళీ పునవృతం అవుతాయాని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి హుజురాబాద్ ఇంచార్జి కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, ఇనుగాల బిక్షపతి,రామంచ శ్రీకాంత్ కుమార్, కృపకర్, సౌజన్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట లో అభిశ్రీ ఫౌండేషన్ బ్రాంచ్ ప్రారంభం

**- ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలి.**
**- బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన అభిశ్రీ ఫౌండేషన్ చైర్మెన్ ఆవుల వేంకటేశ్వర్లు..**





హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)వికలాంగులకు, దివ్యాంగులకు, నిరుపేద విద్యార్థులకు, వితంతులకు ఆదుకోవడానికి, నిరుద్యోగులకు యువతకు అవకాశాల కల్పించడం కోసం వారికి అండగ ఉండడానికి గొప్ప లక్ష్యం తో అభిశ్రీ అభి శ్రీ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని ఫౌండర్ చైర్మెన్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ పంపు సమీపం లో బ్రాంచ్ కార్యాలయాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారుఈ సందర్భంగా అభి శ్రీ ఫౌండేషన్ చైర్మన్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పటి నుండి సుమారు 4 వేల మంది వికలాంగులకు, దివ్యాంగులకు సేకరించి ఉచిత భోజనం, వసతి కల్పించి విద్యతో పాటు కంప్యూటర్ శిక్షణ నేర్పించి ఎదరికో ఉద్యోగ అవకాశాల కల్పించి సమాజంలో గౌరవంగా తల ఎత్తుకొని తిరిగేలా తయారు చేశామన్నారు.అదే విధంగా అనేక సేవా కార్యక్రమాలు అభి శ్రీ ఫౌండేషన్ చేస్తుందన్నారు.ఈ ప్రాంతంలోని టీం లీడర్స్ మరింత సేవ చేయాలని గొప్ప సంకల్పం తో జమ్మికుంట లో తమ బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించడం అభినందనీయం అని అన్నారు.అభి శ్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులను అందరినీ అభినందించారు.అనంతరం అర్హులైన టీం లీడర్స్ నీ శాలువాలతో ఘనంగా సత్కరించి మేమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీమ్ లీడర్ పాషా, కో - ఆర్డినేటర్ బైరీ సత్యం, డీకొండ రాజేందర్, మిరియాల్కార్ బాలాజి, ప్రభు పాటు సుమారు 50 మంది టీమ్ లీడర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ




**- విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి.**
**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు.**

హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని మాచనపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో 6,7,8 తరగతులు తదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేల్ విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి నాగరాజు గారు మాట్లాడుతూ.. చదువుతోనే బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని అని అన్నారు. అదే విధంగా కరీంనగర్ జిల్లాలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, బండ రజిని రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ నీ కలిసిన గంభీరావుపేట బిజెపి నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోనీ భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం రోజున కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించడం జరిగింది సంజయ్ ని కలిసిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ శ్రావణ్ యాదవ్ సర్వోత్తమ్ ఏర్ర భాస్కర్ అన్వేష్ తదితరులు ఉన్నారు

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7:రామడుగు మండలం కేంద్రం లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కు సోమవారం నూతన హనుమాన్ సేవ కమిటీ ని ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులుగా చిలవరి కనకయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా కడారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల రమేష్, క్యాషియర్గా జవ్వాజి అజయ్, కమిటీ మెంబర్స్ బొజ్జ తిరుపతి, నీలం ప్రశాంత్, మాడిశెట్టి జయంత్, మండల లక్ష్మణ్, మూల వంశీ, పూరెల్ల రాహుల్, చిట్యాల కమలాకర్, చిట్యాల శివకుమార్, మాడిశెట్టి శ్రీసాయి, బసరవేణి కళ్యాణ్, కీర్తి కుమార్, బొమ్మరవెల్లి శ్రీనివాస్ ఈరెళ్ళ అంజయ్య, బసవేణి మధు, ఒంటెల ఆదిత్య రెడ్డి, మామిడి రాజకుమార్, లను ఎన్నుకున్నారు. దేవాలయం వచ్చే ఆంజనేయ స్వాములకు భక్తులు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటామని ఈ సందర్భంగా అధ్యక్షులు కనుకయ్య అన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో ప్రీస్కూల్ మేళ

హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జమ్మికుంట మండలంలోని ఆపాది జమ్మికుంట అంగన్వాడి సెంటర్ నందు ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ప్రీ స్కూల్ కార్యక్రమాలు, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి, ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇంగ్లీష్ మీడియం చెప్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన

# ఓరుగల్లు జనజాతర దుష్ట కాంగ్రెస్‌కు ఉప్పుపాతర



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-7బీఆర్ఎస్ రజతోత్సహంపాతికేళ్ల సమరోత్సహం
బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మగౌరవ గొంతుకతెలంగాణ సబ్బండ వర్గాల ఆకాంక్షల నుండి పుట్టిన పార్టీ14 ఏళ్ల పోరాటం, 10 ఏళ్ల పాలన మేళవింపు బీఆర్ఎస్వరంగల్ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ అంటేనే తెలంగాణ ద్రోహులపై ఫైటింగ్బీఆర్ఎస్ వినూత్న ఆలోచనలు, ఆందోళనల కర్మాగారం
సామాజిక, చరిత్రాత్మక అవసరాల కోసం బీఆర్ఎస్ ఆవిర్భావం కేసీఆర్ చావునోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు.
పదేండ్ల కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచి
కాంగ్రెస్ పాలనలో ప్రశ్నార్థకంగా మారిన తెలంగాణ భవిష్యత్తు సీఎం రేవంత్ తెలంగాణను అమ్మకానికి పెట్టారు.
420హామీల అమలులో సర్కారు ఘోర వైఫల్యం
రేవంత్ దుష్ట పాలనపై తెలంగాణ రగులుతోంది
సబ్బండ వర్గాలు రేవంత్ తుగ్లక్ పాలనపై తిరగబడాలి
కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే ఇక్కడి బీజేపీ నేతలు తెలంగాణ మట్టి వాసనే గిట్టని గుజరాత్ గులాంలుబీ ఆర్ ఎస్ వరంగల్ రజతోత్సవ సభ కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాందివరంగల్ సభకు గులాబీ సైన్యం కదం తొక్కాలిబీ ఆర్ ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో జీవన్ రెడ్డిభారత రాష్ట్ర సమితి రజతోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన తలపెట్టినవరంగల్ జనజాతర దుష్ట కాంగ్రెస్ అవినీతికర, అవకాశవాద, అభివృద్ధి నిరోధక దిక్కుమాలిన పాలనకు ఉప్పుపాతర వేస్తుందని బీ ఆర్ ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ బి పెర్కిట్ ఎం ఆర్ గార్డెన్స్ లో సోమవారం ఈ నెల 27 న వరంగల్ లో జరిగే బీ ఆర్ ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయ వంతం చేయడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆర్మూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజతోత్సహం,
పాతికేళ్ల సమరోత్సహంగా అభివర్ణించారు.
'బీఆర్ఎస్ తెలంగాణ ఆత్మగౌరవ గొంతుక.
తెలంగాణ సబ్బండ వర్గాల ఆకాంక్షల నుండి పుట్టిన పార్టీ.
14 ఏళ్ల పోరాటం, 10 ఏళ్ల పాలన మేళవింపు బీఆర్ఎస్ ప్రస్థానం. వరంగల్ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ మీటింగ్ అంటేనే తెలంగాణ ద్రోహులపై ఫైటింగ్.బీఆర్ఎస్ వినూత్న ఆలోచనలు, ఆందోళనలు, త్యాగాల కర్మాగారం. సామాజిక, చరిత్రాత్మక అవసరాల కోసం బీఆర్ఎస్ ఆవిర్భవించింది. కేసీఆర్ చావునోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారుఢిల్లీని కదిలించి రాష్ట్రాన్ని సాధించారు. పదేండ్ల కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచింది' అని ఆయన పేర్కొన్నారు కేసీఆర్ ప్రారంభించిన మిషన్ భగీరథ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.రైతుబంధు పథకం జాతీయ స్థాయిలో పీఎం కిసాన్ పథకానికి ప్రేరణనిచ్చిందని ఆయన గుర్తు చేశారు.దేశంలో అత్యంత ఎక్కువ వరి ధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దారన్నారు. రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి నాణ్యమైన 24 గంటల కరెంటు అందించిన చరిత్ర కేసీఆర్ దని జీవన్ రెడ్డి వివరించారు .
ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాదు ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని ఆయన చెప్పారు. హామీ ఇవ్వకపోయినా 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11,000 కోట్లు ఖర్చుపెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసీఆర్ దన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉచిత చేప పిల్లల పంపిణీ, ఉచిత గొర్రెల పంపిణీ, కేసీఆర్ కిట్టు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు, కంటి వెలుగు, అమ్మ ఒడి హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం ఇలా అనేక పథకాలు చెప్పకపోయినా అమలు చేశామని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి కొట్లాడిన పార్టీ బీ ఆర్ఎస్ అని ఆయన చెప్పారు.
కాంగ్రెస్ పాలనలో తెలంగాణ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని



జీవన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ తెలంగాణను అమ్మకానికి పెట్టారని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన 420హామీల అమలులో సర్కారు ఘోర వైఫల్యం చెందిందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఒక్క గ్యారెంటీని కూడా అమలు చేయలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ఒకటే కల్పించి మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న 2500 ఎగ్గొట్టారని ఆయన మండిపడ్డారు.రైతుబంధు, 2 లక్షల రుణమాఫీ అన్నారు, అమలు చేయలేదు. ఇచ్చిన హామీల అమలు చేయని చరిత్ర కాంగ్రెస్ ది. రేవంత్ దుష్ట పాలనపై తెలంగాణ రగులుతోంది.సబ్బండ వర్గాలు రేవంత్ తుగ్లక్ పాలనపై తిరగబడాలి.కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే ఇక్కడి బీజేపీ నేతలు తెలంగాణ మట్టి వాసనే గిట్టని గుజరాత్ గులాంలుగా మారారు. బీ ఆర్ ఎస్ వరంగల్ రజతోత్సవ సభ కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి నాంది. వరంగల్ సభకు గులాబీ సైన్యం కదం తొక్కాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సన్నాహక సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ఇంఛార్జ్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, నందిపేట్ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, కౌన్సిలర్లు చక్రు, లింబాద్రి గౌడ్, మధర్, మాజీ ఎంపీపీలు మస్త ప్రభాకర్, వాకిడి సంతోష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సుక్కి సుధాకర్, దేవేందర్, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్లు కార్తీక్ రెడ్డి, బంటు మహిపాల్, పార్టీ సీనియర్ నాయకులు నక్కల భూమేష్, వెల్మల్ రాజన్న, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ప్రజలంతా భాగస్వాములు కావాలి




**- గాంధీజీ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి.**
**- హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు..**





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 7.వీణవంక మండలం లో ఏఐసిసి ఆదేశాల మేరకు , గ్రామ గ్రామాన జై బాపు , జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమంలో భాగంగా, సోమవారం ఉదయం గన్ముకుల, మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి లో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర జరగగా,ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్ కల్వల రామచంద్రం హాజరయ్యారు. సాయంత్రం మల్లారెడ్డిపల్లి, దేశాయిపల్లి, నరసింహులపల్లి గ్రామాలలో జై బాపు , జై భీమ్, జై సంవిధాన్ యాత్రకు ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణబ్ బాబు హాజరై మాట్లాడుతూ... దేశానికి స్వతంత్రం తెచ్చిన గాంధీజీ కలల స్వరాజ్యాన్ని , బడుగు బలహీన వర్గాల కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను నిజం చేసేందుకు, కాంగ్రెస్ చేస్తున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్రను గ్రామ గ్రామాన ప్రజలను మేల్కొల్పుతోందని, రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని, పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని,రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ,మాట్లాడన్ని ఖండిస్తూ, దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణకై, కులమతాల అతీతంగా మన హక్కులను, భారతదేశానికి స్వాతంత్రం సాధించిన గాంధీజీని,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలను దేశ ప్రజలందరం కాపాడుకోవాలని అన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి, ఉగాది పండుగ పర్వదినాన సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిదన్నారు.గ్రామ గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి,సునీల్, సతీష్, రషీద్, ఇల్లంతకుంట దేవస్థాన కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి,మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి,మాజీ సర్పంచులు తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య యాదవ్ , మేకల ఎల్లారెడ్డి,యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, సతీష్ గౌడ్,సతీష్ యాదవ్, ప్రశాంత్ పటేల్, పల్లెర్ల కిరణ్,జగన్ రెడ్డి, అనిల్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, ఏలే మధుసూదన్, మండల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మండల గట్టయ్య, ఎండి హకీమ్, శశిధర్ రెడ్డి,సంపత్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి,ఓరేం శ్రీనివాస్,లక్ష్మణ్ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రధాన రహదారిని రెండు వరుసల రోడ్డుగా మార్చి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి..

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7:కరీంనగర్ నగరపాలక సంస్థ లోని 8వ డివిజన్ అల్గునూరు , శ్రీ వెంకటేశ్వర కాలనీ, అనేక ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉన్న ముఖ్యమైన ఏకైక ప్రధాన రహదారి నిర్లక్ష్యానికి గురవుతుందని, 40 సంవత్సరాలుగా ఏలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని , ఇట్టి రోడ్డును రెండు వరుసల రహదారిగా మార్చడానికి చర్యలు తీసుకుని , ఇక్కడి ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం రోజున జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొంతల కళ్యాణ్ చంద్ర లు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ తో పాటు, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ , వినాయక నగర్, చేపల కాలనీ , తమిళ కాలనీలు ఉన్నాయని తెలిపారు. తమ ప్రాంతంతోపాటు ఆయా ప్రాంతాలకు వెళ్లడానికి ఉన్న ప్రధాన రహదారి వెంటే ఎస్ ఆర్ ఎస్ పి (ఎల్ఎండి కాలనీ) కార్యాలయాలు, అలుగునూరు విద్యుత్ సబ్ స్టేషన్, పే అండ్ అకౌంట్ ఆఫీస్ , భూగర్భ జల శాఖ, మండల విద్యాధికారి కార్యాలయం, టీచర్ ట్రైనింగ్ సెంటర్ , మానసిక వికలాంగుల పాఠశాల , బీసీ రెసిడెన్షియల్ హాస్టల్ లాంటి ఎన్నో ముఖ్యమైన కార్యాలయాలు, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి , శ్రీ రామ సాయి దేవాలయం ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉండి , అన్ని ప్రాంతాలను కలిపే విధంగా కాలనీ ప్రధాన రహదారి ఉండడంతో అనునిత్యం ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగించే వారు అధికంగా ఉంటారని తెలిపారు. కానీ కాలనీ ప్రధాన రహదారి మాత్రం నేడు కేవలం 10 ఫీట్ల వెడల్పుతో ఉండి, కంకర తేలిపోయి , రహదారి చుట్టూ దట్టమైన చెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు కమ్ముకపోయి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. దీంతో వాహనదారులు ప్రజలు రాకపోకలు కొనసాగించడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనికి తోడు రాత్రివేళ ఇక్కడి ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని చెప్పారు . ముఖ్యమైన ఇట్టి రహదారిని అభివృద్ధి చేయాలని గత ఐదు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. కార్పొరేషన్ లో తమ కాలనీని విలీనం చేసి నేటికీ ఐదు సంవత్సరాలు గడిచిపోయాయని, కనీసం రోడ్డుకు అడ్డంగా



అస్తవ్యస్తంగా ఉన్న పిచ్చి మొక్కలు, చెట్లను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోలేదన్నారు. ఇట్టి రహదారి అభివృద్ధి పై దృష్టి సారించి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇక్కడి రోడ్డును రెండు వరుసలతో , సెంట్రల్ లైటింగ్ వ్యవస్థతో ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం తక్షణ చర్యల కింద రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు , చెట్లను తొలగించి , మట్టి తో నైనా రహదారిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కోరారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జెండా ఊపి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు మహిళా సిబ్బందికి ఆరోగ్య మహిళ క్లినిక్ నిర్వహించి వైద్య పరీక్షలు జరిపారు. తదనంతరము జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఒక్కొక్క థీమ్ తోని 1948 సంవత్సరం నుంచి జరుపుకుంటూ వస్తున్నాం. ఈ సంవత్సరము ఆరోగ్యకర ఆరంభాలు -ఆశాజనక భవితవ్యాలు అనే థీమ్ తోని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం, తల్లి బిడ్డల ఆరోగ్యం పై ప్రభుత్వము, ప్రజలు అందరూ వారి బాధ్యతగా స్వీకరించడం సుస్థిర, సంపన్న, భవిష్యత్తు నిర్మాణానికి మానవజాతి మనుగడకు చాలా అత్యవసరం. స్త్రీ సురక్షిత గర్భధారణ, నాణ్యమైన ప్రసూతి పొందడం ప్రతి స్త్రీ యొక్క ప్రాథమిక మానవ హక్కు.ఆరోగ్యంగా ఉన్న స్త్రీ ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనిస్తుంది. తల్లి బిడ్డల ఆరోగ్యం బిడ్డ పుట్టిన తర్వాత, జీవితంలో చాలాకాలం వరకు ప్రభావితం చూపుతుంది. కనుక అత్యున్నత ఆరోగ్య వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచినట్లైన ఇప్పుడున్న భారతదేశం యొక్క మాతృ మరణాల రేటు 97, తెలంగాణలో 43 గాను, శిశు మరణాల రేటు భారతదేశంలో 35, తెలంగాణలో 21 గాను ఉన్నది వీటిని ఇంకా గణనయంగా తగ్గించవచ్చు అన్నారు.ఈ ప్రపంచానికి ఆరోగ్య దినోత్సవ సమావేశంలో అడిషనల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధా, డాక్టర్ ఉమాశ్రీ,డాక్టర్ సాజిదా, డాక్టర్ శైలేంద్ర కుమార్, డాక్టర్ సన జవేరియా, డెమో రాజగోపాల్, డిపిహెచ్ఎన్ఓ విమల, స్వామి, డాక్టర్ ప్రణీత , డాక్టర్ సాయికుమార్ మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొన్నారు

# మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ విశేష కృషి

## - మండల శాఖ మహిళ అధ్యక్షురాలు నియామక పత్రాల అందజేత సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 7(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ముస్తాబాద్ మండల మహిళా శాఖ ల అధ్యక్షురాలుగా నియామకమైన వారికి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత నళినీకాంత్ సోమవారం ఆర్డర్ కాపీలు అందజేశారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా జ్యోతి, బోయినపల్లి మండల శాఖ అధ్యక్షురాలిగా రాజ్యలక్ష్మి, తంగళ్ళపల్లి మండల అధ్యక్షురాలిగా హారిక రెడ్డి, ముస్తాబాద్ మండల శాఖ అధ్యక్షురాలుగా వనిత, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలుగా సామల రోజా, జిల్లా సెక్రెటరీగా సరితా రెడ్డి లకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఇచ్చిన ఆదేశాల మేరకు నియామక పత్రాలు అందజేసినట్లు వెల్లడించారు. సభ్యత్వ నమోదు చేసిన వారికి ఈ పదవులు ఇవ్వడం జరిగిందని కాముని వనిత తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కామిని వనిత మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో లక్షకు పైచిలుకు సభ్యత్వాలు చేసి తెలంగాణ రాష్ట్రం ముందంజ లో ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ముందుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మహిళా సాధికారత కోసం, మహిళలను కోటి మంది ని కోటీశ్వరులు చేసే క్రమంలో సమైక్య సంఘాల నుండి బస్సులు కొనుగోలు చేయడంలో మహిళలకు పెద్ద పీట వేసారని వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం పంపిణీ తదితర కార్యక్రమాల గురించి ప్రజలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వెలుముల స్వరూప, జిల్లా మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, సుధా, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, బోయిన్పల్లి మండల అధ్యక్షుడు రమణారెడ్డి, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోని) సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు పాల్గొన్నారు.



# అంగన్వాడి సెంటర్ లో ప్రీస్కూల్ మేళ

హుజురాబాద్ ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని జమ్మికుంట మండలంలోని ఆపాది జమ్మికుంట అంగన్వాడి సెంటర్ నందు ఏప్రిల్ మాసం సందర్భంగా సంవత్సరంలో మొత్తం అంగన్వాడి సెంటర్ నందు జరిగే ఫ్రీ స్కూల్ కార్యక్రమాలు, ఫ్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల మానసిక, శారీరక నైపుణ్యాలను ప్రదర్శింపజేసి, ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఇంగ్లీష్ మీడియం చెప్తూ వారి అభివృద్ధికి తోడ్పడుతామని అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో పిల్లల అభివృద్ధి నివేదిక కార్డులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు సూపర్వైజర్ శిరీష అంగన్వాడీ టీచర్లు ఎన్ రాజేశ్వరి, ఎం కవిత ఆశా వర్కర్లు బి రమాదేవి డి పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రాచర్ల ప్రకాష్

కోడిమ్యాల ఏప్రిల్ 07.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలో ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న రాచర్ల ప్రకాష్ తేదీ 07-04-2025 రోజున ఉదయం సుమారు 8 గంటలకు కొడిమ్యాల గ్రామానికి చెందిన రాచర్ల ప్రకాశ్ తండ్రి భూమయ్య 54 సంవత్సరాలు,పద్మశాలి కులం,గత కొన్ని సంవత్సరాల నుండి ఆర్థిక ఇబ్బందుల వలన, ఇతని దగ్గర అప్పులు తీసుకున్న వారు తిరిగి ఇవ్వకపోవడమే కాక ఇతడినీ నానా ఇబ్బందులు గురిచేయడం వలన మరియు కిరాయికి ఉన్న ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయాలని తరచుగా గొడవ పెట్టడం వలన ,నిన్న (06-04-2025 ) రాత్రి కూడా ఇంటి ఓనర్ తో గొడవ అనంతరం కొడిమ్యాల గ్రామంలో తను అద్దెకు ఉంటున్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి చీర తో ఉరి వేసి ఉండటాన్ని తన యొక్క భార్య రాధ ఈరోజు ఉదయం 7:00 గం. చూసి మరణించినట్లు నిర్ణయించుకుని ఫిర్యాదు ఇవ్వగా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు



# ఐఐటిల్లో ఉపాధి అవకాశాలు ఎందుకు తగ్గుతున్నాయి?

దేశంలోని 23 ఐఐటిల్లో క్యాంపస్ సెలక్షన్లు తగ్గడంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తాజా నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటిల్లోనూ ప్లేస్‌మెంట్లు గణనీయంగా తగ్గాయని ఈ నివేదిక తెలిపింది. 2021-22లో 98.54 శాతం ఉన్న ప్లేస్‌మెంట్లు 2023-24 నాటికి 79.88 శాతానికి తగ్గాయి. ఇందులో దేశ రాజధాని ఢిల్లీ ఐఐటి లో 15 శాతం, ఆర్థిక రాజధాని ముంబయిలో 12.72, మద్రాసులో 12.42, కాన్పూర్‌లో 11.15 శాతం మేర తగ్గిపోవడం తీవ్ర ఆందోళనకరమని నివేదిక అభిప్రాయపడింది. ఈ పరిస్థితి కొత్తగా స్థాపించిన ఐఐటిలకే పరిమితం కాలేదని, 2015కు ముందు నుండి వున్న వాటిల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నదని ప్రకటించింది. పరిస్థితిని వివరించిన స్టాండింగ్ కమిటీ ఇది సాధారణమేనంటూ, ఈ క్షీణతను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టాలంటూ సూచనలతో సరిపుచ్చింది. దేశంలో అత్యున్నత సాంకేతిక విద్యాలయాలుగా వున్న ఐఐటి, ఎన్ఐటి లలో చదువుకున్న వారికే ఉద్యోగాలు రాకపోతే ఇతర ఇంజనీరింగ్ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఈ పరిస్థితులకు కారణాలు ఏమిటి? యువతకు ఉపాధి చూపే పరిష్కారాలు ఏమిటని కేంద్ర పాలకులు ఆలోచించడంలేదు. మరోవైపు ఐటి రంగంలో కొత్త కంపెనీలు రావడంలేదని, వున్నవే మూత పడుతున్నాయని సేవా రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజా నివేదిక ప్రకటించింది. ప్లేస్‌మెంట్లు ఎందుకు లేవు? అంటే ఐటి రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గడం. అవి ఎందుకు తగ్గాయంటే యూరప్, అమెరికాతోపాటు మన దేశ ఆర్థిక వ్యవస్థల సంక్షోభం కారణం. సంక్షోభం ఎందుకు వచ్చిందంటే ప్రజల కొనుగోలు శక్తి తగ్గడం, దీనికి మూలం అత్యధికమంది ఆధారపడిన వ్యవసాయం దివాళా తీయడం. లక్షల మందికి ఉపాధినిచ్చిన ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించడం, కొత్త పరిశ్రమలను స్థాపించకపోవడం, దేశీయ చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించకుండా అదానీ, అంబానీలను పెంచి పోషించడం. వీటి ఫలితంగా కోట్లాది యువత నిరుద్యోగంలో కూరుకుపోతుంటే, అతి కొద్దిమంది అత్యంత సంపన్న బిలియనీర్లుగా ఎదుగుతున్నారు. ఈ వాస్తవాలను ప్రజలు గుర్తించకుండా వుండేందుకు మొన్నటి వరకు మహా కుంభమేళా, తాజాగా అమెరికా అధ్యక్షుడు మోడీని పొగిడిన వార్తలతో మీడియా హోరెత్తిస్తున్నది.1991 తర్వాత అనుసరించిన ప్రపంచీకరణ విధానాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యకు కొత్త క్రేజ్ వచ్చింది. ఇంజనీరింగ్ పూర్తయితే చాలు, ఐటి రంగంలో ఉద్యోగం, లక్షల వేతనం గ్యారంటీ అనే ప్రచారం పెద్ద ఎత్తున సాగింది. దీంతో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల్లో అత్యధికమంది కొన్నేళ్ళుగా కంప్యూటర్స్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి విభాగాల్లో చదవడం పెరిగింది. రెండేళ్ళుగా కంప్యూటర్ సైన్స్‌లో 85 శాతం పైగా సీట్లు భర్తీ అవుతుంటే, మెకానికల్‌లో 40-45 శాతం, సివిల్‌లో 25-30 శాతం సీట్లు కూడా భర్తీ కావడంలేదు. సాంకేతిక రంగంలో పరిశోధనలు గణనీయంగా తగ్గాయి. మన రాష్ట్రంలో 2021-22 విద్యా సంవత్సరంలో 87 వేల మంది ఇంజనీరింగ్‌లో చేరితే అందులో 58 శాతం మంది కంప్యూటర్ కోర్సులు చదివారు. దానికి కారణం ఐటి రంగంలో ఉపాధి అవకాశాలతో పాటు, అధిక వేతనాలకు అవకాశాలు వుండడమే. గత రెండు దశాబ్దాలుగా మన దక్షిణాది రాష్ట్రాల్లో ఇంజనీరింగ్ విద్య అనేది ఒక దర్జాగా మారింది. 2022 నాటికి దేశవ్యాప్తంగా 12,47,667 బీటెక్ సీట్లు వుంటే దక్షిణాది రాష్ట్రాల్లోనే 6,74,697 సీట్లు ఉన్నాయి. ఎంసీఏలో 70,065 సీట్లు వుంటే 30,812, ఎంబిఏ, పిజిడిఎం లాంటి మేనేజ్‌మెంట్ కోర్సులకు సంబంధించిన కోర్సుల్లో కూడా ఎక్కువ భాగం దక్షిణాది రాష్ట్రాల్లోనే వున్నాయి. అందులో కూడా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యధిక భాగం వున్నాయి. గత ఐదేళ్ళుగా సంవత్సరానికి సగటున 4 లక్షల మంది విదేశీ విద్యకు వెలుతుంటే అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 2.8 లక్షల మంది ఉన్నారని ఎఐసిటిఇ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి) అధ్యయనంలో తేలింది.ఐటి లో తమ పిల్లల భవిష్యత్ బాగుటుందనే ఆశతో లక్షల రూపాయలు ఖర్చు చేసి తల్లిదండ్రులు, తీవ్ర ఒత్తిళ్ళతో పిల్లలు కష్టపడుతున్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆభరణంగా పిలవబడిన ఐటి రంగం మన దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా మారింది. 2004లో ఆరు లక్షల మంది సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు పొందుతుంటే నేడు సుమారు పది లక్షలకు పైగా పెరిగింది. ఈ రంగం నుండి దేశ ఆర్థిక వ్యవస్థకు 1990లో 197 మిలియన్ల ఆదాయం రాగా, 2020 నాటికి 8,000 మిలియన్లకు పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపిలో సేవా రంగం వాటా 55 శాతం వుంటుందని పాలకులు అంచనా వేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుండి ఈ రంగం తీవ్ర సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ప్రపంచ ఐటి అవుట్ సోర్సింగ్‌లో మన దేశం కీలక స్థానంలో వుందని ఇన్నాళ్ళూ గొప్పగా చెప్పుకున్నాం. మొదట్లో ఐటి రంగం కాల్ సెంటర్లకే పరిమితం అయ్యింది. క్రమంగా ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసులు, ఫైనాన్స్, వినోదం ఇలా అనేక రంగాలకు ఈ సేవలు విస్తరించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 6-8 శాతం మాత్రమే ఐటి రంగం వృద్ధి అయ్యే అవకాశం వుందని సేవ రంగాల రేటింగ్ సంస్థ క్రిసిల్ తాజాగా అంచనా వేసింది. గత ఐదు సంవత్సరాల్లో కొత్తగా స్థాపించబడిన ఐటి కంపెనీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా పార్లమెంట్‌లో ప్రకటించింది.

# గ్రీన్ ఛాలెంజ్, హరిత సేన కార్యక్రమానికి నియోజక వర్గ నూతన కమిటీ ఏర్పాటు...

గంగాధర ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) : మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ తలపెట్టిన గ్రీన్ ఛాలెంజ్ మరియు హరిత సేన కార్యక్రమానికి చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జిగా మామిడిపెల్లి అఖిల్, మండల కమిటీ గంగాధర్, మండలం అధ్యక్షులు జెలెందర్ రెడ్డి, రామడుగు మండల అధ్యక్షులు బైండ్ల మధు, బోయినిపల్లి మండల అధ్యక్షులు కన్నం సాగర్, మల్యాల మండల అధ్యక్షులు అరుణ్, కొడిమ్యాల్ ఇంతియాజ్, చొప్పదండి మండలం భక్తు విజయ్ కుమార్, లను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో హరిత సేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్ లు నూతన నియోజకవర్గ, మండల కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.నూతన కమిటీకి డాక్టర్ ఇనుగుర్తి శ్రీనివాస్, గర్రెపల్లి సతీష్,నూతికడి బోజనరాయణ, కమల్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ లు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ,హరిత సేన కార్యక్రమం గురుంచి వివరించారు పర్యావరణ పరిరక్షణ కోసం రానున్న రోజుల్లో బావి తరాలకు మన వంతుగా ముందస్తుగా మనం బాధ్యత తీసుకోవాలని దానికి అనుగుణంగా మనతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా ప్రతి ఒక్కరం కృషి చేయాలని మొక్కలు నటుతేనే మానవ మనుగడకు భవిష్యత్తు బాగుంటుందని మన ఇంట్లో మన పిల్లలకు కూడా ఇది అలవాటు చేయాలని నిరంతరం పక్రియగా అప్పుడే కాలుష్య నియంత్రణ చేయగలమని మానవ మనుగడ ఎంత ముఖ్యమో పచ్చని చెట్లు కూడా అంతే ముఖ్యమని కనుక ప్రతి ఒక్కరం మొక్కలు నాటడం పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేసి కమిటి సభ్యులతో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో హరితసేన సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.





# గ్రీన్‌లాండ్ ప్రతిపత్తిని ప్రజలకే వదిలేయాలి

అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇటీవల గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లి 56 వేల మంది జనాభా కలిగి వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ఆర్కిటిక్ దీవిని ఎలాగైనా తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న ట్రంప్ పన్నాగాన్ని గురించి గట్టిగా మరోసారి నొక్కిచెప్పడం అమెరికా కండకావరాన్ని తెలియచేస్తోంది. అందుకే ఆయన పర్యటనకు గ్రీన్‌లాండ్ స్థానిక నేతలు, డెన్మార్క్ ప్రభుత్వం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గ్రీన్‌లాండ్‌పై డెన్మార్క్ ప్రభుత్వానికే సార్వభౌమాధికారం వుంది. గత కొద్ది వారాలుగా ఉద్రిక్తంగా వున్న అమెరికా-గ్రీన్‌లాండ్ సంబంధాలు దీంతో మరింతగా దిగజారాయి. పిటూఫిక్ స్పేస్ బేస్ (గతంలో తులే ఎయిర్ బేస్)ను వాన్స్ తనిఖీ చేస్తుండగా, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా ఎంతకైనా తెగిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఆ దీవిని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదు. 1867లో, రష్యా నుండి అలాస్కాను కొనుగోలు చేసిన తర్వాత అమెరికా, గ్రీన్‌లాండ్‌ను కొనేందుకు డెన్మార్క్‌తో చర్చలు జరిపింది. కానీ అవి ఫలించలేదు. రెండో ప్రపంచ యుద్ధంలో, నాజీ జర్మనీ డెన్మార్క్‌ను ఆక్రమించిన తర్వాత, గ్రీన్‌లాండ్‌లో మిలిటరీ, రేడియో స్టేషన్లను అమెరికా నెలకొల్పింది. 1946లో, గ్రీన్‌లాండ్ కోసం వంద మిలియన్ల డాలర్లు ఇస్తామంటూ అమెరికా ముందుకొచ్చింది. కానీ దాన్ని డెన్మార్క్ తిరస్కరించింది. ఇటీవలే, ట్రంప్ మొదటి హయాంలో కూడా ఇదే రకమైన ఆఫర్ చేశారు. దాన్ని కూడా డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌లు మళ్లీ తిరస్కరించాయి. అట్లాంటిక్ సముద్రానికి రెండు వైపులా దేశాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ దానితో నిమిత్తం లేకుండా ఇప్పుడు రెండో పదవీకాలంలో ట్రంప్ తన ఆలోచనను మళ్లీ దూకుడుగా ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు అయితే 19వ శతాబ్దంలో లేదా 20వ శతాబ్దం మధ్యలో వున్న గ్రీన్‌లాండ్‌కు ఈనాటి గ్రీన్‌లాండ్‌కు చాలా తేడా వుంది. ఒకప్పుడు డానిష్ కాలనీగా వుండే గ్రీన్‌లాండ్ 1953లో డెన్మార్క్ రాజ్యంలోకి లాంఛనంగా చేరింది. 1979 రెఫరెండం తర్వాత, గ్రీన్‌లాండ్‌కు స్వయంప్రతిపత్తి వచ్చింది. కానీ విదేశాంగ వ్యవహారాలు, రక్షణ విభాగాలు మాత్రం డెన్మార్క్ ప్రభుత్వ అధీనంలో వుంటాయి. అప్పటి నుండి, గ్రీన్‌లాండ్‌లో జాతీయవాద భావజాలం బాగా పెరిగింది. 80 శాతం మందికి పైగా గ్రీన్‌లాండ్ జాతీయులు పూర్తి స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటున్నారు. 85 శాతం మంది జనాభా అమెరికాలో భాగం కావడాన్ని వ్యతిరేకిస్తున్నారని మరో సర్వేలో వెల్లడైంది. గ్రీన్‌లాండ్ కోసం అమెరికా ఇంత గట్టిగా పట్టుబట్టడానికి భౌగోళిక, రాజకీయ కారణాలు అనేకం వున్నాయి. వాతావరణ మార్పుల వల్ల ఆర్కిటిక్ మంచు కరగడం పెరిగితే, ఆ ప్రాంతం నౌకల రాకపోకలకు, వనరుల తవ్వకాలకు మరింత వెసులుబాటుగా మారుతుంది. కేవలం ఐదు దేశాలకు మాత్రమే ఆర్కిటిక్ సముద్రంతో నేరుగా సంబంధాలు వున్నాయి. అవి కెనడా, రష్యా, నార్వే, డెన్మార్క్ (వయా గ్రీన్‌లాండ్), అమెరికా (వయా అలాస్కా). ఈ ప్రాంతంలో రష్యాకు ఇప్పటికే బలమైన మిలటరీ స్థావరం వుంది. గ్రీన్‌లాండ్‌పై పట్టు గనక వుంటే ఆర్కిటిక్‌పై తన పట్టును విస్తరించుకోవడానికి, ఇప్పటివరకు ఎవరికీ అందుబాటులోకి రాని ప్రకృతి వనరులు అందుబాటులోకి తెచ్చుకోవడానికి సులభంగా వుంటుందని అమెరికా భావిస్తోంది. కానీ వ్యూహాత్మకంగా లేదా ఆర్థికంగా ప్రయోజనాలు పొందడం కోసం ఆ భూభాగాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయడం గత సామ్రాజ్యాల ప్రవర్తనను ప్రతిధ్వనిస్తోంది. ట్రంప్ విస్తరణవాద ఆశయాలు రెండో ప్రపంచ యుద్ధానంతరం అసలే అంతంత మాత్రంగా వున్న అంతర్జాతీయ శాంతి భద్రతల వ్యవస్థను మరింత దెబ్బ తీసే ప్రమాదం వుంది. ప్రాదేశిక సమగ్రత, జాతీయ సార్వభౌమాధికారం సూత్రాలపైనే

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని

జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మేడిపల్లి ప్రాథమిక వైద్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రమాదేవి కి జీర్డ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తి చాలా విలువైనదని వైద్యులు భగవంతునితో సమానమని అన్నారు ఈ కార్యక్రమంలో జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ అంగడి ఆనంద్ కుమార్ తో పాటు స్థానిక పిఎంపి,ఆర్ఎంపి వైద్యులు దాసరి కృష్ణ,బక్కురి నరేష్, చిరంజీవి, రాజేష్ , ప్రశాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి...- పాలమాకుల గ్రామంలో నెలకొన్న విషాదం



నంగునూరు, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే పంగ మల్లయ్య సోమవారం గుండెపోటుతో మరణించారు.

పాలమాకుల గ్రామానికి చెందిన పంగ మ ల్లయ్య వీఆర్ఏగా పని చేస్తూ ఇటీవల జూనియర్ సహాయకుడిగా పదోన్నతి పొందాడు. సోమవారం ఉదయం నంగునూరు మండలం పాలమాకులలోని తన ఇంటి నుంచి కలెక్టరేట్ కు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఆకస్మాత్తుగా చాతి నొప్పి వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా ఆసుపత్రికి చేరక ముందే చనిపోయారు. పంగ మల్లయ్య మరణంతో పాలమాకుల గ్రామంలో విషాదం నెలకొంది. మల్లయ్య ఆకస్మిక మరణంతో అతని భార్య గీత, ఇద్దరు కుమారులు నిఖిలేష్ (9), విద్యాదీప్(8) రోదనలు పలువురి కంటి తడి పెట్టించాయి. మల్లయ్య అంత్యక్రియల నిమిత్తం కలెక్టరేట్ కు చెందిన అధికారులు రూ.20 వేలు అందించారు.

## కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానం,నూతన ఫాలక వర్గం, ప్రమాణ స్వీకరోత్సవంలలో అధ్యక్షులకు సభ్యులకు శుభాకాంక్షలు మార్కెట్ కమిటీ చైర్మన్





తెలంగాణ పత్రిక ఏప్రిల్ 07 రాయికోడ్ మునిపల్లిమార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మెన్,మంతూర్ సుధాకర్ రెడ్డి మండల అధ్యక్షులు సతీష్ కుమార్.రాయికోడ్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు,డైరెక్టర్ మహేష్ కురుమ.సినీయర్ నాయకులు నగేష్,విట్టల్ రెడ్డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికే 'ప్రజావాణి':జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):ప్రజా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జీలు మొత్తం 54 వచ్చాయి. అర్జీదారులకు న్యాయం చేసి తిరిగి అర్జీ పెట్టుకోకుండా పని చెయ్యాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తాల్ పూర్ లో నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ

వెల్దుర్తి, ఏప్రిల్ 07, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం హస్తాల్ పూర్ గ్రామంలోని రేషన్ షాప్ లో సోమవారం జిల్లా గ్రంథాలయ బోర్డ్ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు వచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారని, నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, కురుమ లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ దుర్గాగౌడ్, కలాల్ శేఖర్ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం...

### - టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):ప్రజాస్వామ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ముండ్రాయి, రాజగోపాల్ పేట గ్రామాలలో సోమవారం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర కార్యక్రమం ఇంచార్జులు బొమ్మల యాదగిరి, పయ్యావుల ఎల్లం యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ పాదయాత్రలో దేవులపల్లి యాదగిరి పాల్గొని మాట్లాడుతూరాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడవే పాదయాత్ర లక్ష్యమని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడవే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ ఉల్లంఘించాలని చూస్తోందన్నారు. పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అంబెడ్కర్ ను అవమానించే విధంగా మాట్లాడారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పెట శంకర్, గాండ్ల రమేశ్, ముస్త్యాల యాదగిరి, అజాజోద్దీన్, బాగు శ్రీకాంత్ యాదవ్, దేవులపల్లి రాజు, బొల్లు సంజీవ్ యాదవ్, చేర్యాల బాలయ్య, పంగ శేఖర్ రెడ్డి, దావుద్, ఘనపూర్ రమేశ్, రాజేశం, చిలుక శేఖర్ రెడ్డి, మ్యాక రజినీకాంత్, అనుముల జైపాల్ రెడ్డి, ఐలయ్య, రాములు, నాగరాజు, కనకయ్య, రమేశ్, రాజేందర్, కృష్ణ, వినోద్, విద్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదు

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆశ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,

సత్తుపల్లి ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక) ప్రజలకు ఆరోగ్యానికి మించిన ఆస్తి మరొకటి లేదని ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని కొనే శక్తి డబ్బుకు లేదని ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆశ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ స్పష్టం చేశారు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆయన తెలంగాణ పత్రిక సత్తుపల్లి నియోజకవర్గ ప్రతినిధి చెవుల నరేష్ తో ప్రత్యేకంగా మాట్లాడారు ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం థీమ్ ఆరోగ్యకర ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు ప్రపంచ మానవాళి ఆరోగ్యం పట్ల నిబద్ధతగా పనిచేస్తూ మానవ ఆరోగ్య హక్కులను కాపాడుకోవడానికి 1948, ఏప్రిల్ 7వ తేదీన, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పాటు చేయబడిందని. అందుకే ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గా జరుపుకుంటామని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం ఫెర్టిలిటీ రేటు ఆందోళన కలిగించే స్థాయిలో తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో మాత శిశు సంరక్షణ అత్యంత ముఖ్యమైన అంశమని కనుక ఈ సంవత్సరము ఆరోగ్యకర ఆరంభాలు ఆశాజనక భవితవ్యాలు అనే నినాదంతో ముందుకు వచ్చిందని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. ప్రజా ఆరోగ్యానికి మూల స్తంభము తల్లి బిడ్డ ఆరోగ్యం నిజానికి వీరిద్దరిని వేరు వేరుగా కాకుండా ఒక యూనిట్ గా భావించవలసి ఉంటుందని తల్లి బిడ్డల ఆరోగ్యం పై అందరూ శ్రద్ధ వహించాలని ప్రపంచంలో తల్లి బిడ్డల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యం ఉంటే అన్నీ ఉన్నట్లే ఎన్ని కోట్ల రూపాయలు ఉన్న ఆరోగ్యాన్ని కొనలేమని అందుకే ప్రజలందరూ మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండి ప్రశాంతమైన వాతావరణం సంతోషకరమైన జీవితాలను అందరూ గడపాలని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కోసం మంచి ఆహార నియమాలు పాటిస్తూ పోషకాహారాన్ని భుజిస్తూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు కనీసం ఒక గంట పాటు వ్యాయామం చేస్తే వారు ఆరోగ్యంగా జీవించగలుగుతారని ఉరుకులు పరుగులు పెడుతున్న కాలంలో టెక్నాలజీ తో ముడిపడి ఉన్నామని. ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించుకోవాలని. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని రాష్ట్ర ప్రజలకు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సూచించారు



## కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం ఘన నివాళి



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 07( తెలంగాణ పత్రిక) సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు, పోరాటయోధుడు కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ భౌతికకాయాన్ని సందర్శించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య, ఎంబి నరసారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, సిఐటియు నాయకులు వెంకటరాజు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు.. సందర్భంగా జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ పోరాటయోధుడని, మంచి నాయకున్ని ఖమ్మం జిల్లా ఉద్యమం కోల్పోయిందని కొనియాడారు. నివాళులర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోరాటాలు ఉధృతంగా జరిగే నేటి సమయంలో పోరాడే నాయకులు కనుమరుగు కావడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు. కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ పోరాటాలకు ఉద్యమాలకు నాయకత్వం వహించి ఉద్యమాలను ముందుకు నడిపించే ప్రతిమగల నాయకుడని అన్నారు. అటువంటి నాయకుడు మరణించడం ప్రజాతంత్ర ఉద్యమాలకు నష్టమని అన్నారు. కామ్రేడ్ ఎర్ర శ్రీకాంత్ మరణం నేటి తరానికి ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు.

## సంక్షేమ బోర్డులో ప్రమాద బీమాను పది లక్షలకు పెంచాలి

### - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు




మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 7, (తెలంగాణ పత్రిక) మునగాల మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆరవ మహాసభ మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే రు 10 లక్షల ఇవ్వాలని సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరోస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని గాని రెన్యువల్ చేసుకోవాలన్న గాని నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు పెళ్లి కానుక 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డెలివరీ కేసుని 50 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభకు జక్కుల వీరశేఖర్ అధ్యక్షత వహించగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ లతీఫ్ ఏఐటియుసి జిల్లా కోశాధికారి సారెడ్డి రాఘవరెడ్డి, మహేష్, కరుణాకర్ , నాగరాజు, సతీష్, ఉపేందర్ రెడ్డి, డి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సుజలనిధి కళావేదికల ప్రారంభం...

### - ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన హరీశ్ రావు

నంగునూరు, ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట చింతల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన సుజలనిధి, కళావేదికలను మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు ఆదివారం రాత్రి ప్రారంభిం చారు. ఏకశిలా ఫ్యాబ్రికేటర్స్ రాళ్ళబండి వెంకట రమణ చారి స్వంత ఖర్చులతో వీటిని నిర్మించారు. ఈ సందర్భంగా దేవాలయంలో హరీశ్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట రమణ చారి ఎమ్మెల్యే హరీష్ రావును శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజే శారు. అంతకుముందు రాళ్ళబండి వెంకట రమణ చారి ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నులారా తిలకించారు. కళ్యాణం అనంతరం ఆలయ సన్నిధిలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం నర్మెట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, కూతురు రాజిరెడ్డి, నారాయణ, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




వెల్దుర్తి, ఏప్రిల్ 07, (తెలంగాణ పత్రిక): వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ బోర్డు చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తుందని, విద్యార్థులకు నాణ్యమైన భోజన అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రిన్సిపాల్ సాంబయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు కొత్త ముక్తాబాయ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణగౌడ్, మాజీ సర్పంచ్ దుర్గాగౌడ్, సొసైటీ డైరెక్టర్ కిష్టాగౌడ్, జగ్గ శంకరయ్యగౌడ్, పెంటారెడ్డి, నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల శాంతి ర్యాలీ




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక): పాస్టర్ ప్రవీణ్ ఇటీవల మరణించిన సంఘటనకు సిద్దిపేట జిల్లా కేంద్రంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యానందం మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. క్రైస్తవులపై వివక్షతో వ్యవహరించ వద్దని... ప్రతీకారాలు వద్దు... మానవత్వమే ముద్దు అని పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ మానవత విలువలను పెంచి పోషించే దిశగా వ్యవహరించాలని... అలాంటి గొప్ప మనిషిని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. సమాజంలో కులమతాలకతీతంగా ప్రేమ, అనురాగాలు, ఆప్యాయతలు కలిగి జీవించడం వల్ల సమాజంలో మంచిని పెంపొందించవచ్చన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లాలోని క్రైస్తవులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి...

నంగునూరు ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశవ్యాప్తంగా ఎల్పీజీ సిలిండర్పై రూ.50లు, ఉజ్వల పథకం సిలిండర్లపైన రూ.50లు పెరిగిందని చెప్పారు. పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఉచిత వైద్య శిబిరంలో 230 మందికి కంటి పరీక్షలు...



నంగునూరు, ఏప్రిల్ 07(తెలంగాణ పత్రిక):ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మిట్టపల్లిలోని సురభి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, సురభి వైద్య కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాజగోపాల పేట గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి ఆసుపత్రి పీఆర్వో పరశురాములు మాట్లాడుతూ సురభి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ ఆసుపత్రిలో గల వైద్య సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గురించి వివరించారు. ఈ కంటి శిబిరంలో 230 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరం అయిన వారిని హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి సంబంధిత వైద్య నిపుణులు, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం



కల్లూరు, ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక):బీ ఫార్మసీ మదర్ థెరిసా సత్తుపల్లి కళాశాల యందు చదువుకుంటున్నఇందూరి దేవేందర్ తండ్రి నాగ చారీ ఇటీవల కాలంలో సాగర్ కాల్వలో పడి మృతిచెందారు. కుటుంబ పెద్ద మరణంతో ఒక్కసారిగా ఆర్థికంగా ఇబ్బందుల్లో పడటంతో దేవేందర్ కళాశాలలో ఫీజులు కట్టలేని పరిస్థితి నెలకొనగా ఇలాంటి పరిస్థితి లో తల్లి తో కలిసి దేవేందర్ స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావుని కలిసి ఆర్థిక పరిస్థితిని వివరించారు. జరిగిన విషయాన్ని గురించి రామారావు ఫౌండేషన్ దాతలకు వివరిం చగా, వెంటనే వారు స్పందించి దేవేందర్ చదువుకు అయ్యే ఫీజులు సోమవారం రూ. 69,000/ – చెక్ ద్వారా అందించారు. ఇంతటి సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు విద్యార్థి కుటుంబికులు, బంధువులు, శ్రేయోభిలాషులు కల్లూరు ఫౌండేషన్ ఆఫీస్ నందు కృతజ్ఞతలు తెలిపారు.

## పాడుబడిన బావిని మళ్లీ వాడుకంలోకి తీసుకురావడానికి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ మురళి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 7): ఖమ్మం : 24వ డివిజన్ బోనకల్ క్రాస్ రోడ్ లో గత 20 సంవత్సరాలు నుండి వాడకుండా ఉన్న పాడుబడిన బావిని పూడిక తీపిచ్చి దానికి అనుసంధానంగా ఒక ట్యాంకును కట్టి సబ్మెర్సిబుల్ మోటార్ పెట్టించి దాన్ని మళ్ళీ వాడుకులోకి తీసుకురావడానికి మరియు మిగతా ప్యాచ్ వర్క్ 4,80,000 తో వర్కుని ప్రారంభించిన స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ , తెలంగాణ రాష్ట్ర ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపుమురళి . ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు , డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్



పెనుబల్లి ఏప్రిల్ 07 (తెలంగాణ పత్రిక)మండల పరిధిలోని కరాలపాడు గ్రామం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, వడ్లకు బోనస్, గృహలక్ష్మి పథకం 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, గ్యాస్ సబ్సిడీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, వంటి వివిధ పథకాలు అద్భుతమని, కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, ఏవో, ఏఈఓ, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎర్ర శ్రీకాంత్ మరణం సిపిఎం పార్టీకి తీరం లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా

సుజాతనగర్ మండలం ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్ర శ్రీకాంత్ గారి సంతాపం సభ కాట్రాల తిరుపతిరావు అధ్యక్షతన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ గారు ఎర్ర శ్రీకాంత్ గారి చిత్రపటానికి పూవ్వుల దండ వేసి ఘనమైన నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్ర శ్రీకాంత్ చిన్న వయసు నుండి వామపక్ష భావాల పట్ల ఆకర్షితులే విద్యార్థి సంఘం నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా ఖమ్మం పట్టణ కార్యదర్శిగా పార్టీకి అనేక సేవలు అందించినాడని వారి కుటుంబం మొత్తం పార్టీ చివరి వరకు సేవ చేసిన వారి కుటుంబంలో కౌన్సిలర్గా పనిచేసినటువంటి అనుభవం ఉందని ఆల్ ఇండియా మహాసభలకు వెళ్లి చివరి రోజు శ్రీకాంత్ అన్న మరణించడం బాధాకరమైన అయినప్పటికీ శ్రీకాంత్ ఆశయాలను లక్ష్యాలను సాధించడమే మన ముందున్న కర్తవ్యం అని ఆయన అన్నారు సంతాప సభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు గండమాల భాస్కర్ బచ్చలకూర శ్రీనివాస్ కొండె కృష్ణ కొమర రెడ్డి భూక్యా శంకర్ నల్లగొపు పుల్లయ్య చింతలపూడి సాయి కొలహలం శ్రీధర్ రాజు చేతుల సుందరరావు వీర్ల ముత్తయ్య రాసాల హనుమంతురావు సిరిగిరి మురళి కొంపెల్లి అయిలయ్య సిరిగిరి భాస్కర్ గొలుసుల సురేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆపరేషన్ కాగారును నిలుపుదల చేయాలి

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 7( తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు వీరమళ్ళ ఉమ అధ్యక్షత ఊహించగా ఏప్రిల్ 25,2025 భద్రాద్రి కొత్తగూడెం కేంద్రం లో జిల్లా సదస్సును విజయవంతం చేయాలని, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై జరుగుతున్న హత్యాకాండ ను తక్షణమే నిలిపివేయాలని వాల్ పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న నేతలు కగార్ పేరుతో జరుగుతున్న హత్యాకాండ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి. "అఖిలభారత రైతు కూలీ సంఘం"( ఏఐకేఎంఎస్ ), ఆల్ ఇండియా కేత్ మజ్దూర్ కిసాన్ సభ( ఏఐకేఎంఎస్ ) ల ఆధ్వర్యంలో ఈనెల ఏప్రిల్ 25వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఉక్లా, కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా మధ్యభారతంలో ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం దాడులు హత్యాకాండను జరుపుతూ, నిత్యం నరమేధం సృష్టిస్తూ, రక్తాన్ని ఏరులై పారుస్తున్నది. అడవుల్లో ఉన్నటువంటి సహజ అటవీ, ఖనిజ సంపదను బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దోచిపెట్టడం కోసం ప్రతిఘటిస్తున్న ఆదివాసులను హతమారుస్తున్నారు. నాడుబ్రిటిష్ సామ్రాజ్య వాదులు అటవీ సహజ సంపదను బంగారం వజ్రాలు వగైరా సంపదను కొల్లగొట్టుకొని పోతే ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం వారి అభిమానులైన అంబానీ,ఆదాని అయిన బడా కార్పొరేట్లకు ఈ సంపదను దోచిపెడుతున్నది. ఎదురుతిరిగిన అమాయక ఆదివాసి గిరిజనులను నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో చంపి వేస్తూ, వారిని నక్సలైట్లుగా ముద్ర వేస్తూ, ప్రశ్నించిన వారిని కూడా జైల్లో నింపుతూ బేస్ క్యాంపులలో కూడా బందీలుగా నిర్బంధిస్తూ, ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసి జాతిహననానికి బిజెపికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడుతున్నాయి. క్రూరమైన హత్యాకాండ కు తెగబడుతు న్నాయి. ఆదివాసీలు జెల్, జంగల్, జమీన్ కోసం ఉద్యమిస్తున్నారు. వారు ఈ దేశ సంపదను అటవీ సహజ వనరులను కాపాడుతున్నారు. పరిశ్రమలు పర్యాటక కేంద్రాల పేరుతో అడవులను కొల్లగొడుతున్నారు. ఈ పాలకులు. కార్పొరేట్లతో మల్టీనేషన్ కంపెనీలతో కుమ్మక్కై ఆదానీ,అంబానీలతో చేతులు కలిపి దేశ మూలవాసులైన ఆదివాసీ,గిరిజనులను నిత్యం చంపుతున్నది. మణిపూర్, అస్సాం, పంజాబ్, కాశ్మీర్ తదితర రాష్ట్రాలలో మత ఘర్షణలు

## - సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ- ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 వ, తారీఖున జరిగే జిల్లా సదస్సు ను జయప్రదం చేయండి!-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సిపిఐ ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్.



రెచ్చగొట్టి అంతులేని క్రూరహింసాకాండ కొనసాగిస్తున్నదన్నారు. ఆదివాసీల పోరాటాల ఫలితంగా 1/70 చట్టం,అటవీ హక్కుల చట్టం, పెసాచట్టం, 2006 అటవీ హక్కుల చట్టం ఆదివాసుల గూడాలలో ఆదివాసులదే అధికారం అమలుకై రెండు వందల సంవత్సరాలుగా ఆదివాసులు ఉ ద్యమిస్తున్నారు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల తదిత రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చారు. కార్మికుల ఐక్యతను చీల్చి వారి శ్రమను దోచుకునేందుకు 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా దేశ ప్రజలు,యువకులు, కార్మికులు,విద్యార్థులు, ఉద్యోగులు,మేధావులు పోరాడుతుంటే ఉక్కు పాదంతో అణచివేసి, ప్రశ్నించే వారిని కూడా జైల్లో బట్టి నిర్బంధిస్తున్నారని అన్నారు . జల్ జంగల్ జమీన్ ఆదివాసులకు అడవులపై పూర్తి హక్కుల ఆదివాసులకు దక్కాలని అడవుల సహజ సంపదను బలా కార్పొరేట్లకు దోచిపెట్టడాన్ని వెనక్కి తీసుకోవాలని ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండ దమన కాండపై సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి.పెసా చట్టం 2006 ను అమలు చేయాలి. ఆదివాసీల భూమి హక్కును ,జీవించే హక్కును, కాపాడాలని అన్నారు.

ఈనెల 25వ తేదీన, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సు కామ్రేడ్స్ సనప పొమ్మయ్య,బొర్ర ఆనంద్ ఏఐకేఎంఎస్.తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుల అధ్యక్షతన వక్తలు జస్టిస్ చంద్రకుమార్ విశ్రాంత,హైకోర్టు న్యాయమూర్తి,కా,,పి టాన్యా అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్షురాలు, కా,,ఎస్. ఝాన్సీ ఎఐకెఎంకెఎస్ కో-కన్వీనర్, కా,,ప్రసాదన్న ఎఐకెఎంకెఎస్ నాయకులు,కా,,బి.భాస్కర్ ఎఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కా,,కెమిడి ఉప్పలయ్య తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి,కా,,ఎం.ప్రతాప్ రెడ్డి ఎఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు,కా,,ఈర్ల పైడి తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,కా,,అరెళ్ళి క్రిష్ణ ఐఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు,కా,,బానాత్ ఊక్ల ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు పాల్గొంటారు. ఈ సదస్సులో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కార్యక్రమాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు.జిల్లా నాయకులు భూక్య కిష న్, వెంకటేశ్వర్లు, పి వై ఎల్. జిల్లా నాయకులు బానోత్ రాజేష్, పి ఓ డబ్ల్యు. జిల్లా నాయకురాలు నక్క లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ఫిర్యాదు

## కార్యాలయం ముందు ధర్నా చేసిన బేగంపేట రైతులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07 ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజపేట మండలం కార్యదర్శి చిగుర్ల లింగం ఆధ్వర్యంలో సోమవారం రాజపేట మండలంలోని బేగంపేట గ్రామ రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ కి మెమోరాండం అందజేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ కింద కాలువల కోసం బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 80ఎకరాల భూమి ఇరిగేషన్ ఖాతాలో వెళ్లిపోగా ఆరు సంవత్సరాల క్రితం ఇట్టి భూమి రైతు ఖాతా నుండి భూమి ఇరిగేషన్ ఖాతాలకు వెళ్ళిందని రైతులకు ఇలాంటి పరిహారం రాలేదన్నారు. అప్పటి నుండి వివిధ రూపానా పోరాటం చేస్తూనే ఉన్నామని అయినప్పటికీ రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి పరిహారం అందలేదన్నారు.

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బేగంపేట రైతులు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ని కలిసి తమ బాధలు తెలుపుకోగా ఆయన సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులకు విషయం తెలియజేస్తాం నన్నారు. సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ రైతులకు డబ్బులు వద్దని భూమి కావాలన్నారు.బేగంపేట రైతుల భూమి వచ్చేంతవరకు పోరాటం చేస్తూనే ఉండాలని ఉంటామని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు



చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా వెంకటేశం,మూల పోచయ్య,మూల మల్లేశం,ఓగ్గు కరుణాకర్,రైతులు పగడాల శివశంకర్, బిచ్చాల ప్రభాకర్,ఓరుగంటి లచ్చులు,ఓరుగంటి యాదగిరి,నీల ఉప్పలయ్య,రాగుల బిక్షపతి,మూర సత్తిరెడ్డి,నగరం కలమ్మ, ఓరుగంటి సత్తమ్మ, ఆకుల పద్మ, మూల రాములు, పోతరమైన సత్తయ్య,బోగ శ్రీను,బోడ పట్ల యాదగిరి సుమారు 25 మంది రైతులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ ఆలయ స్లాబ్ పనులు ప్రారంభం

# 50 లక్షల వ్యాయంతో నిర్మించనున్న దేవాలయం

### మాజీ దేవాలయ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్-లక్ష్మి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 7: వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం గ్రామ పురోహితుడు శ్రీ నారాయణం సూర్యానారాయణ శర్మచే పూజా కార్యక్రమాలు నిర్వహించి స్లాబ్ నిర్మాణ పనులు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ ఎల్లపల్లి వెంకటేష్-లక్ష్మి దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల యూత్ అధ్యక్షులు పెరుమాళ్ళ నగేష్ మాట్లాడుతూ ఎల్లపల్లి వెంకటేష్-లక్ష్మి దంపతులు గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తూ ఆమనగల్లు మాజీ దేవాలయ చైర్మన్గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా శుభకార్యాలు, అశుభ కార్యాలకు, నిరుపేదలకు ఆపద



వచ్చిందంటే గ్రామ ప్రజల నుండి చరవాణితో సమాచారం తెలిసిన వెంటనే స్పందించి ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా అన్నా అంటే నేనున్నానని ముందుకు వస్తూ నేడు తిరుపతమ్మ దేవాలయం కావాలని తిరుపతమ్మ స్వాములు కోరిన వెంటనే ఫిబ్రవరి 23వ తారీఖున తిరుపతమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చైర్మన్ సొంత ఖర్చులతో శంకుస్థాపన నుండి నేటి వరకు సుమారు 13 లక్షలు రూపాయలతో స్లాబ్ వరకు శరవేగంగా గుడి నిర్మాణ పనులు గ్రామ పెద్దల సమక్షంలో సాగుతున్నాయి.సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో దేవాలయాన్ని నిర్మించబోతున్న వెంకటేష్-లక్ష్మి దంపతులకు శ్రీ తిరుపతమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేసే విధంగా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పిల్లల సందీప్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మేక లలిత, మాజీ దేవాలయ చైర్మన్ బచ్చు వెంకన్న, పత్తిపాటి వినయ్, వల్లంపట్ల పోషయ్య,బిక్షం, పిట్టల సైదులు, వీరస్వామి,రామకోటి, బంటు ఎల్లయ్య, నరేష్,పేర్ల శంకర్, గ్రామ ప్రజలు పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఐ.కె.పి వరిదాన్యము కొనుగోలు కేంద్రమును

# ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామ్యుల్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07 మోత్కూరు మండలము పాటిమట్ల గ్రామము నందు ఐ.కె.పి వరిదాన్యము కొనుగోలు కేంద్రమును సోమవారం రోజు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామ్యుల్ ప్రారంభించినారు.ఇట్టి కార్యక్రమమునకు సహకార సంఘం చైర్మన్ పి.వెంకటేశ్వర్లు,డి.బాలాజీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, యం. ఉపేందర్ డిప్యూటీ తహసిల్దారు,కీర్తన అగ్రికల్చర్ ఆఫీసర్,పి. వెంకటేశ్వర్లు,ఎ.పి.యం, ఐ.కె.పి. సిసిలు,కమిటీ మెంబర్లు మరియు రైతులు పాల్గొన్నారు.ఎ.పి.యం. పి. వెంకటేశ్వర్లు ఐ.కె.పి సెంటర్ ప్రారంభోత్సవము కార్యక్రమమునకు సరియైన రీతిలో ప్రభుత్వము నిర్దేశించిన విదముగా ఏర్పాట్లు చేయనందున ఎ.పి.యం.కి కలెక్టర్ షోకాజు నోటీసు జారీ చేసినారు.



## పాల్వంచలో సోమవారం పలు శుభకార్యాల్లో పాల్గొన్న. రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ రాజీవనగర్ నివాసి, ఎన్ ఎం డి సి.కార్మికులు బుసాని వెంకటేశ్వర్లు మనుమడు, బుసాని తేజలి కుమారుని అన్నప్రాసన వేడుకల్లో.కొత్వాల.పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. పాత పాల్వంచ నివాసి కుసుమరాజుల సత్యనారాయణ. మనుమరాలు అన్నప్రాసన వేడుకల్లో,కొత్వాల, పాల్గొని, చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, గంధం నర్సింగరావు,తదితరులు పాల్గొన్నారు.

## హేమచంద్రపురం రామాలయం గుడిలో ఘనంగా రాములవారి పెల్లి కార్యక్రమంలో పాల్గొన్న. మాలోత్ గంసి.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 7 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని హేమ చంద్రపురం గ్రామపంచాయతీ నందు, సీతారాముల కళ్యాణం. నిర్వహించిన. మాలోతి జెన్ని ఆధ్వర్యంలో కోలాటం భారీ సందడి కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలందరూ. ఆనంద వచనంలో ఊగితేలారు. అందరూ సంతోషపరమయ్యారు. ఎన్నడ జరిగినంతగా. కనివిని ఎరుగును రీతిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో. గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో కోలాటం ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఫీల్డ్అసిస్టెంట్లకు జీతాలు ఇవ్వాలని వినతి

మునగాల - ప్రతినిధి , ఏప్రిల్ 7, (తెలంగాణ పత్రిక)గత మూడు నెలలుగా జీతాలు రావడంలేదని మునగాల మండల గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ కు సోమవారం వినతిప్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ ఈ జీతం పైనే ఆధారపడే కుటుంబాలు వారే ఎక్కువ ఉన్నారని, మూడునెలలు జీతాలు అందక అప్పులు చేసి కుటుంబాన్ని గడుపుతున్నమని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, లింగయ్య, బుచ్చమ్మ, ముత్తయ్య, స్వరూప, వసంత, కల్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ పట్టా పొందిన రాజపేట వాసి డాక్టర్ చిన్నం సాధన




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07రాజపేట మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు చిన్నం శ్రీశైలం మనుమరాలు చిన్నం సాధన డాక్టరేట్ పట్టా పొందారు.అనంతరం సోమవారం రాజపేట విలేకరులతో మాట్లాడారు. 2019 బ్యాచ్ కు చెందిన చిన్నం సాధన చిన్నం వెంకటరమణ పుష్పలతల రెండవ కూతురు.హైదరాబాద్ మల్లారెడ్డి కళాశాలలో బిడిఎస్ పూర్తిచేసుకుని సజ్జనార్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా పొందినట్లు చెప్పారు.మరో రెండు సంవత్సరాల కాలం పాటు పీజీని పూర్తి చేసి రాజపేట మండల ప్రజలకు పేదవారికి సేవనందించనున్నట్లు తన తండ్రి, తాతల ఆశయ సాధన కోసం తన డాక్టర్ వృత్తిని కొనసాగించినట్లు చెప్పారు.డాక్టరేట్ పట్టా పొందడం తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని పేదలకు,గ్రామీణ ప్రజలకు సేవచేసే భాగ్యం కలగనిందని డాక్టర్ సాధన చెప్పారు.డాక్టర్ సాధనను రాజపేట మండలంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రతినిధులు,ఉద్యోగులు, రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు అభినందించారు.

## మాజీ సర్పంచ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 7, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముస్కుల సైదిరెడ్డి ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి సోమవారం పరామర్శించారు. గత రెండురోజుల క్రితం గుర్తుతెలియని దుండుగులు హత్యాయత్నం చేసి విద్యుత్ వైరు తో హత్యగావించాలని వేసిన పథకంలో తృటిలో ప్రమాదం నుంచి స్వల్ప గాయాలతో సైదిరెడ్డి ప్రాణాలతో బయట పడ్డాడు. విషయం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ముకుందాపురం తన స్వగృహంలో కలిసి పరామర్శించి, దోషులను తక్షణమే పట్టుకునేల పోలీసులకు అదేశిస్తమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హత్యరాజకీయాలను ప్రోత్సహించదనికి, దోషులు ఎంతటి వారైనా శిక్ష పడాలని, మన ప్రభుత్వంలో శాంతి భద్రతలకు ప్రముఖ్యతనిస్తమన్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు సైది రెడ్డి ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ బొల్లా వెంకట రెడ్డి, పందిరి శ్రీనివాస్ రెడ్డి, పనస నాగేశ్వరరావు, మునగాల మండల యూత్ ఉపాధ్యక్షులు అదాం, నర్రా శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు సామల వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 07భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఇటీవల మరణించిన ఇటుకల ఎల్లమ్మ కూతురులైన అండాలు,సంతోష ,కవిత ను సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు సామల వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మచ్చ కృష్ణ ,మధిర వినోదు,గుమ్ముల గణేష్, మధిర యాదగిరి, జట్ట నరసింహ,చిందం పాపులు,గుమ్ముల సత్తయ్య మరియు ఇతర గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధం

తెలంగాణ పత్రిక,వేములపల్లి ఏప్రిల్ 7:ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని గడ్డివాము దగ్ధమైంది.వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన బయ్య సైదులు అనే రైతు పశువుల మేత కోసం సుమారు లక్ష రూపాయలు విలువ చేసే గడ్డివాము నిల్వ చేశాడు. సోమవారం మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో గడ్డికి మంటలు చల్లరేయడంతో..కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంక్ సహాయంతో మంటలను అదుపు చేశారు.90 శాతం గడ్డి అగ్నికి కాలి బూడిద అయిపోయింది.ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని రైతు కోరారు.



## ప్రభుత్వ పథకాల అమలులో

# జాప్యం లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 7:రాష్ట్ర ప్రభుత్వ ప్రధామ్య పథకాల అమలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ తర్వాత జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన కార్యక్రమాల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు .తాగునీటికి ఎక్కడ సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఆర్డబ్ల్యూఎస్,మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వయోవృద్ధులు,దివ్యాంగులకు నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి ఇదివరకే నిర్దేశించినట్లుగా సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.దేవరకొండ డివిజన్లో పౌష్టికాహార ప్రాముఖ్యత పై మరోసారి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, స్థానిక శాసనసభ్యులను ఇందులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఈనెల 8 నుండి 10 రోజులపాటు పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమంలో భాగంగానే మహిళలు, గర్భిణీలు,పిల్లలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ఆరోగ్య జాగ్రత్తలపై గిరిజన ప్రాంతాల్లోని మహిళలకు తెలియజేసే విధంగా మరోసారి అవగాహన నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. అంతేకాక టీఎస్ ఐ-పాస్ కింద వచ్చిన దరఖాస్తులను ఆమోదించారు.అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఇంచార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## రక్తదానం చేయండి...ప్రాణదాతలు కండి..!!

### - మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు
### -ఘనంగా డాక్టర్,,మునీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 7: జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డి.ఎస్.పి రక్తదాతలకు అభినందనలు తెలిపి, మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు మేము సైతం కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలు ఉన్నాయని, వీటితో పాటు అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్త కొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు ఈ రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతు లైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశా పత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు,ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐఎస్సై లక్ష్మయ్య ,, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, జనయేత్రి ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ , డాక్టర్ బాలాజీ నల్గొండ జిల్లా , ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు , జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్లైయిమ్ చేయని వాహనాలకు సరైన డాక్యుమెంట్ చూపించండి- వాహనాలు తీసుకెళ్లండి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 7: జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిదిలో క్లైయిమ్ చేయని/ వదిలివేయబడిన వాహనాలు క్రింద కేసులు నమోదయిన వాహనాల యజమానులు సరైన పత్రాలు చూపించి తీసుకెళ్ళగలరు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.జిల్లాలోనీ వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో క్లైయిమ్ చేయని/ వదిలివేయబడిన వాహనాలు కింద పలు సందర్భాలలో కేసులు నమోదు అయిన 14 ద్విచక్ర వాహనాలు జిల్లా పోలీస్ కార్యాలయానికి తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వాహనాలు సంబంధిత వాహన యజమానులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో వాహన డాక్యుమెంట్లు చూపించుకుని తమ యొక్క వాహనాలను తీసుకొని వెళ్లగలరని అన్నారు. లేని యెడల 6 నెలల కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి బహిరంగ వేలం వేయబడును అని తెలిపారు. ఈ యొక్క వాహనాల యొక్క పూర్తి వివరాలను జిల్లా అధికారిక ఫేస్ బుక్,ట్విట్టర్ లో పొందుపర్చినట్లు తెలిపారు.పూర్తి వివరాలు కొరకు సంప్రదించాల్సిన సంబంధిత అధికారులు మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు 8712670170 వివరాలకు ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక07చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్ షాపులలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు.లక్ష్మీపల్లి,అమ్మాయిపల్లి గ్రామాలలో కొప్పునూర్ సింగిల్విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి,తహసీల్దార్ ఎం.డి ఇక్బాల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్,చిన్నంబావి మాజీ సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తేజారెడ్డి తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.అదే విధంగా వెలటూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ లతో కలిసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు సన్నబియ్యం గురించి హామీ ఇవ్వకపోయినా కూడా రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని,మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలియచేశారు.ఈ పథకం వల్ల రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందని పేద ప్రజల కళ్ళలో ఆనందం నిండుతుందని రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం సన్న బియ్యాన్ని తింటారని హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు,నాయకులు ప్రభు గౌడ్,మోహన్ రెడ్డి,ఇటిక్యాల శేఖర్,కృష్ణయ్య, శ్రీశైలం,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరని పేదల సొంతింటి కల?



పాలకుర్తి, లక్ష్యం బాగున్నా.. క్షేత్రస్థాయిలో వాటి నిర్మాణం, ఎంపిక మాత్రం ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు సాగుతోంది. జిల్లాలో 4,372 రెండు పడక గదుల ఇళ్లను ప్రభుత్వం గతంలో మంజూరు చేసింది. పాలకుర్తిలో 2,034, జనగామలో 1,193, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 1,145 మంజూరయ్యాయి. మూడు నియోజకవర్గాల్లో ఇప్పటివరకు కేవలం 670 మందికి మాత్రమే కేటాయించారు. ఒక మండలంలో రెండు, మూడు గ్రామాలు మినహా, మిగతా ఏ పల్లెల్లో ఇప్పటి వరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరగలేదు. పూర్తయిన చోట లబ్ధిదారులను గుర్తించినా, కేటాయించలేదు. నిర్మాణ ప్రదేశాలు పిచ్చిమొక్కలు, నీటి మడుగులతో అధ్వానంగా తయారయ్యాయి. ఉన్నత, దిగువ స్థాయి అధికారులు పలుమార్లు సమీక్షించినా పనుల్లో మాత్రం ఎలాంటి పురోగతి కనిపించడం లేదు. పనులు చేపట్టిన గుత్తేదారులకు బిల్లులు నిలిచిపోయాయి. పాలకుర్తి మండలం గూడూరులో తొలి దశలో పూర్తయిన నిర్మాణాలు గత ఆరేళ్లుగా పంపిణీకి నోచుకోవడం లేదు.

## అక్రమ ఇసుక రవాణా లారీ సీజ్ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 7:నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై రూరల్ పోలీస్ సిబ్బంది ఉదయం 10 గంటలకు సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కిష్టాపురం గ్రామ సమీపంలోని ధాభాల వద్ద ఒక లారీ టీఎస్05 యుడి 1225 నెంబరు గల లారీ ఇసుక లోడుతో పెట్రోలింగ్ సిబ్బందిని చూసి అతివేగంగా వెళుతుండగా అట్టి లారీని ఆపి లారీ డ్రైవర్ తో అతని వివరాలు ఇసుకకు సంబంధించిన పత్రాలను అడగగా అతని పేరు బత్తుల రాజు బొగ్గుల ధోనా గ్రామం డిండి మండలం.లారీ యజమాని పేరు రాచకొండ నగేష్ గౌడ్ నివాసం నల్గొండ టౌన్.ఇసుకలోడుకు సంబంధించిన ఎటువంటి పేపర్లు లేవు అని తెలుపగా అట్టి ఇసుకలోడు లారీని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య వివరాలు తెలిపారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న బి.ఎల్.ఆర్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 7:శాసనమండలిలో నూతనంగా ఎమ్మెల్యే కోటాలో ఎన్నికైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు కుందూరు జానా రెడ్డి,మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందచేత



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక07చిన్నంబావి మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్రా రెడ్డి,మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్,చిన్నంబావి మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,సింగిల్విండో చైర్మన్ బగ్గారి నరసింహ రెడ్డి,తహశీల్దార్ ఇక్బాల్,ఇతర అధికారులు వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులు అందచేశారు.కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు తేజారెడ్డి,యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు,వడ్డేమాన్ బిచ్చన్న,జుర్రు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన జూపల్లి అరుణ్



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక07చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ కుమార్ ప్రారంభించారు.నిరుపేదలు కూడా సన్నబియ్యం తినాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ చంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్,మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లు సురేందర్ సింగ్,పసుపుల రంజిత్,మాజీ ఎంపిటిసి పుష్పవతి,యూత్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు,నాయకులు బొల్లు నరసింహ,బొల్లు కురుమయ్య,జుర్రు పరశురాముడు,తదితరులు పాల్గొన్నారు.

## అమలుకాని నిషేధం.. ఆగని ప్లాస్టిక్ వినియోగం

భైంసా:పాలిథిన్ ప్రభావంతో ప్రజలు, ఇతర జీవాల ఆరోగ్యానికి నష్టదాయకమని గుర్తించిన ప్రభుత్వం వాటి వినియోగాన్ని నిషేధించింది. వాటితో తయారయ్యే వస్తువుల వ్యర్థాలతోనూ పర్యావరణం దెబ్బతిని ప్రకృతి వైపరిత్యాలకు దారితీస్తోంది. పాలిథ్విన్ వాడకంతో ఎ దురయ్యే అనర్థాలపై అవగాహన కల్పించినా జనంలో మార్పు రావ డం లేదని పర్యావరణ హితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఉండడంతో అవగాహన లేక వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం యోగక్షేమం కాదని తెలిసినా పట్టణ వాసులు, విద్యావంతులు, ఉద్యోగులు అదే బాటలో వెళ్తున్నారు. మార్కెట్‌నుంచి వస్తువులు, సరకులను దుకాణ దారులు ఇచ్చే ప్లాస్టిక్ సంచుల్లో తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. మరోవైపు హొటళ్లు, కర్రీ పాయింట్‌ల నుంచి వేడి ఆహార పదార్థాలు, కూరలు, సాంబారు, ఛాయ్, కాఫీలను పాలిథ్విన్ పొట్లాల్లో తెచ్చుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.